



ఉత్తరాలు

ముఖచిత్రం

ఉత్తరాలు శీర్షికలో ధర్మవరం పాఠకుడు ఎల్. పి. చంద్ర నటుడు శోభన్‌బాబు ముఖ చిత్రాన్ని 'వెన్నెల్లో విరిసిన సిరిమల్లెపూవు'లా ఉంది అని రాశారు. నిజంగా ఆ లేఖ చదివి నాకు ఎంతో నవ్వువచ్చింది. కారణం—పుష్పం స్త్రీకి సంబంధించినది. కావున పూవుని నటితో పోల్చిన చాలా బాగుటుంది. కాని పాఠకుడు నటుడుతో పోల్చి వ్రాయడం ఏమాత్రం సమంజసంగా లేదు.

కుమార్ గంటా ఉమాశంకర్‌రెడ్డి
[చిత్రపురం—ఒరిస్సా]

ప్రశ్నావళి

మా అభిమాన ఆంధ్రసచిత్ర వారపత్రిక ఈ వారం 20—2—1981 సంచిక మమ్మల్ని ఆనంద డోలికలలో వూగిస లాడించింది. మా సూచనను గమనించి శోభన్ ముఖ చిత్రాన్ని ప్రచురించారన్న ఆనందం మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేసింది.

ఈ సంచికలో ప్రశ్నావళి శీర్షికలో 'కులం' గురించి ఒక పాఠకుడి ప్రశ్నకు శ్రీమతి కె. రామలక్ష్మిగారు యిచ్చిన జవాబు ఎంతైనా ప్రశంసనీయం. శ్రీమతి రామలక్ష్మి అభిప్రాయంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. అసలు మా అభిప్రాయంకూడా అదే! ఈ విషయంలో మన ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి పూర్తిగా లోపభూయిష్టమైనదని చెప్పకతప్పదు. మన ప్రభుత్వం వెనుకబడినవారిని ఆర్థికపరంగా కాక కుల పరంగా నిర్ణయించి, ప్రాముఖ్యత నీయడం అత్యంత శోచనీయం. అందరూ గర్హించదగ్గ విషయం. ఈవిధంగా కుల మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి బదులు మన ప్రభుత్వం ప్రత్యక్షంగా కుల మతభేదాలను సృష్టిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన వారు ఒక్క ఎస్.సి., ఎస్.టి. లలోనే కాకుండా అన్ని కులాలలోను ఉన్నారు. కాని మన ప్రభుత్వం ఒక్క ఎస్.సి., ఎస్.టి.లకే ప్రాధాన్యత నీయడం బాధాకరమైన విషయం. అందుకే తమను బి.సి లుగా పరిగణించాలని బ్రాహ్మణులు కోరుతున్నారు. వీరి కోరిక అసమంజసమని ఎవరూ అనలేరు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రానంత వరకు ప్రస్తుత పరిస్థితిలో మార్పు రాదు.

టి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు
(దావణగిరి, కర్నాటక)

థాంక్స్

మా అభిమాన క్రికెట్ [illegible] గవాస్కర్‌ని అభినందించినందుకు థాంక్స్!

టి. వేణుగోపాల్ [తిరుమల]

(57 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు :

[1938 1972]

శుక్రవారం : 3-4-'81

రవుద్రినామ సం. ఫాల్గుణ బ. చతుర్దశి

సంపుటము 74 సంచిక 29

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 54-60

ఆరు మాసాల చందా రు. 27-30

విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :

నటి సుమతి

(ఫొటో : టి. జె. నవనీతన్)

లోకంపోకడ * టోమెన్





కలకత్తా నగరం. చిత్తరంజన్ ఎవెన్యూలో పదంతస్తులఆకాశ హర్మ్యం. ఎనిమిదో అంతస్థులో తూర్పు దిక్కు నున్న ఎ. సి. కాన్ఫరెన్స్ హాల్ బయట "డోంట్ డిస్టర్బ్ - ఇంపార్టెంట్ కౌన్సిలింగ్ ఇన్ !" అక్షరాల వెనుక ఎర్రలైటు వెలుగుతోంది గంట క్రిందటి నుండి.

ఆ హాలు బయట కుర్చీలో కూర్చున్న ఆఫీస్ ఎటెండెంట్ ట్రిగ్గర్ నొక్కితే దూసుకపోబోయే బులెట్‌లా స్టిఫ్‌గాఉన్నాడు.

కాన్ఫరెన్స్ హాల్ ప్రక్క నుండి ఆ చివరున్న లిఫ్ట్ చేరుకోవడానికి అంతవరకూ హడావుడిగా దూసికొస్తున్న గుమాస్తాపతులు ఎర్రలైటుని చూస్తూనే మాటలు మర్చిపోయిన వాళ్లలా, ఫ్రంట్‌లో ఏ చిన్న అలికిడి తోనూ శత్రు పక్షాలకు తమ జాడ తెలీనీయ కూడదన్న పట్టుదలతో చడీ చప్పుడు లేక అడుగులో అడుగు వేసికొంటూ నడిచిపోయే సిపాయిల్లా చల్లగా జారుకుంటున్నారు.

హాల్ లోపల—

ఎయిర్ కండిషన్డ్ హాలే అయినా చెమటలు కారుతూ మాటిమాటికీ కర్చీఫ్‌లతో మొహాలు తుడుచుకుంటూ చీఫ్ ఎడ్మినిస్ట్రేటర్ మాటల్ని ఒక్క అక్షరం తమ చెవిని దాటి పోయినా ప్రాణం పోతుందేమోనన్నంత ఎలర్ట్‌గా కూర్చున్నారు అశుతోష్‌వర్మ, దవేన్ పటేల్, బిశ్వంబర భాటియా, ప్రతాప్‌రెడ్డి, హర్‌బక్‌సింగ్ బర్డీ.

సి. ఏ. ప్రదీప్త అగర్వాల్ అంతవరకూ చెప్తున్నదాన్ని మధ్యలోనే త్రుంచేసి జోనల్ ఎడ్మినిస్ట్రేటర్ల కేసి ప్రశ్నార్థకంగా చూసేడు.

గాలివాన వెల్సినట్టయింది.

"వాడ్యూ యూ సే ??"

వర్మ, రెడ్డి మొహా మొహాలు చూసుకున్నారు.

పటేల్ డైరీ తెర్చి ఏదో తేదీ వెతుక్కుంటున్నాడు.

భాటియా గడ్డం క్రింద చెయ్యి పెట్టి సమాధానం ఆలోచిసున్నాడు.

బర్డీ గడ్డం దువ్వుకుని మెల్లగా గొంతు విప్పేడు—

"సి. ఏ. గారి మాటలు సత్యదూరమైనవి కాకపోయినా నాది ఒక్కమాటగా చెప్పాలనుకుంటున్నాను. ఇప్పటివరకూ మన కంపెనీ ఎక్కడా ఏ ఎస్సైన్‌మెంట్ లోనూ ఫెయిల్ కాలేదు. కాకపోతే, కంపెనీ ప్రారంభించినతొలిదశనాటి ప్రోగ్రెస్ ఈ మధ్య కాలంలో లోపించిందన్న మాట వాస్తవం. కానీ, దీనిని ఎడ్మినిస్ట్రేటివ్ ఫెయిల్యూర్‌గా పేర్కొనడం విచారించదగ్గ విషయం..."

భాటియా అందుకున్నాడు వెనువెంటనే—

"వర్కింగ్‌క్లాస్ తెలివి మీరి పోతున్నారు. దళారీలు విపరీతంగా పెరిగిపోతున్నారు. ట్రేడ్‌యూనియన్లు కుక్క గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పూర్వంలా యాజమాన్యం చెప్పినట్టల్లా తలూపే తెలివి తక్కువతనం లేదిప్పుడు. కదిపితే చాలు — ప్రతిఒక్కరూ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ ఏక్ట్, లేబర్‌ఏక్ట్, యునైటెడ్ ఫేక్టరీస్ ఏక్ట్ వర్క్‌మెన్ ప్రివిలైజెస్ ఏక్ట్ అంటూ దండెత్తి వస్తున్నారు."

పటేల్ డైరీ తెర్చి ఒక పేజీలో ఇండికేటర్ పెట్టి సి. ఏ. ముందు పడేసాడు. దాన్ని చూస్తూనే సి. ఏ. మొహంలో రంగులు మారేయి.

"మిష్టర్ వర్మా— మీ అభిప్రాయమేమిటి ?"

వర్మ గొంతు సవరించుకున్నాడు—

"క్షమించండి సార్; ఇది పోటీ యుగం ! పూర్వం మన కంపెనీ స్థాపించినప్పుడు ఆ కోవకి చెందిన దదొక్కటే. ఈ ఇరవై ఏళ్లలోనూ మనకి పోటీగా మరో పాతిక కంపెనీలు పుట్టుకొచ్చేయి. వర్క్‌మెన్ అసంతృప్తి చెందకుండా వాళ్లెన్నెన్నో ఇన్సెంటివ్‌లు ప్రవేశపెడుతున్నారు.

మనం మాత్రం ఎప్పుడో వ్రాసికున్న మన కాన్‌స్టిట్యూషన్ ప్రకారమే నడుచుకపోతున్నాం. అందుచేతనే మన ఉద్యోగస్థుల్లో అసంతృప్తి పేరుకపోతోంది."

"అయితే మీరంటున్నదేమిటి ?"

"మనం మన పద్ధతుల్ని రివ్యూచేసికుంటే

బాగుంటుందనే నా ఉద్దేశం !"

భాటియా కల్పించుకున్నాడు—

"ఈ విషయాన్ని చైర్మన్ వరకూ తీసికెళ్ళి, అక్కడ్నుండి అప్రూవల్ సంపాదించి రివ్యూ కమిషన్ ఏర్పాటు చేయడం, వాళ్ళెప్పుడో రిపోర్ట్ ఈయడం – ఇవన్నీ టైమ్ కిల్లింగ్ మెథడ్స్. ఇప్పుడు ఈ ఉపద్రవాన్ని తట్టుకోవడానికి మనం తక్షణ చర్య తీసికోవాలి మన ఉద్యోగస్థుల్లో రోజు రోజుకీ పెరుగుతున్న నిరాశని, అసంతృప్తిని దూరం చేసే తోవ ఇంకా మిగిలే ఉంది."

"పేరివిజన్??"

"కాదు, బోనస్ !!"

"బోనస్ !? ఇంపాసిబుల్ బోనస్ ఈయడమంటూ ఒక్కసారి మొదలు పెడితే అంటురోగంలా అది అన్ని శాఖలకూ పాకుతుంది. ఇవేళ టెక్నికల్ సర్వీసెస్, రేపు పర్చేజ్ సెక్షన్, ఎల్లుండి స్టోర్స్, ఆ తర్వాత ఎకౌంట్స్ వాళ్ళు– తామర తంపరలా అల్లుకు పోతుంది బాధ్యం. ఒక్కసారి బోనస్ ఇవ్వడం జరిగితే అదో హక్కులా భావించి ప్రతి సంవత్సరమూ మన పీకలమీద కూచుంటారు."

"క్షమించండి సార్. భాటియా చాలా దూరమాలోచించి ఈ విషయాన్ని తమ దృష్టికి తీసికొచ్చేడు. పూర్తిగా కాకపోయినా కొంతవరకూ నేనూ ఆయనతో ఏకీభవిస్తున్నాను.

మీరన్నట్టు బోనస్ అన్ని జోన్లకూ ఇవ్వాలన్న ప్రసక్తి లేదిక్కడ. మనం ప్రకటించబోయేది ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్. ఏ జోన్ ఎక్కువ ప్రాఫిట్ చూపుతుందో అక్కడి ఉద్యోగస్థులకే బోనస్ లభిస్తుంది. ఇందువల్ల మనని ఎవరూ తప్పు పట్టలేరు కూడా !!"

బర్డ్ కళ్ళు ఎరుపెక్కేయి. అసహనంగా కుర్చీలో కదిలేడు.

"పటేల్‌గారి మాటల్లో డిస్పెరిటీ స్పష్టమౌతోంది. ఇంతవరకూ మనది ఏక కుటుంబంగా ఉంటోంది. ఈ సూచనవలన అది ఛిద్రమయ్యే ప్రమాదం ఉంది. అదీకాక పటేల్ తెలివిగా మాట్లాడుతున్నారు. మన కంపెనీ కొచ్చే ఇంజనీరింగ్ వర్క్సులో అధికభాగం వెస్ట్ జోన్ లోనివే. అక్కడి రాష్ట్రాలు ఇండస్ట్రియల్ ఓరియెంటెడ్. అంచేత అతని జోన్ వాళ్ళకే బోనస్ లభిస్తుంది..."

పెద్ద కథ ప్రారంభం!

భాటియా చికాగ్గా చూసేడు పటేల్‌ని. వర్మ సన్నగా నవ్వుకున్నాడు.

"మిస్టర్ రెడ్డీ– ఈ విషయంలో మీ ఉద్దేశమేమిటి ?"

రెడ్డి సాలోచనగా తల పంకించేడు.

"బోనస్– అది ఏరకమైన బోనస్ కానీయండి, ఒక జోన్ ఉద్యోగస్థులకే పరిమితం కావడమన్నది మిగిలిన వారిపట్ల అశనిపాతంలా తగుల్తుంది. –మన లీగల్ ఎడ్వయిజరీ బోర్డు ఇందుకు ఒప్పుకోదు కూడా!

ప్రస్తుతం మనం బోనస్ విషయం మర్చిపోయి ఇతర పద్ధతుల ద్వారా మన కంపెనీ సామర్థ్యం పెంచగలమేమో ఆలోచించాలి."

ప్రదీప్త అగర్వాల్ రెడ్డి మాటల్ని ఎప్రీషియేట్ చేసినట్టు చూసేడు.

అయిదు నిమిషాలపాటు ప్రళయప్రశాంతత.

అక్కడ కూచున్న ఆరుగురిలోనూ అంతరంగ మథనం సాగుతోంది.

వాళ్ళు తీసికోబోయే నిర్ణయం పట్ల కంపెనీలో పనిచేస్తున్న లక్షలాది కార్మిక జీవితాలు ఆధారపడి ఉన్నాయి.

పాము చావకూడదు–కర్ర విరక్కూడదు!!

తమ నిర్ణయంలో కించిత్తు లోపం కనిపించినా కార్మికుల్లో అశాంతి చెలరేగుతుంది దావానలంలా.

వెనువెంటనే ధర్నాలు, సమ్మెలు–

ట్రిబునల్స్, పొలిటీషియన్స్–

పోలీసులు, లాఠీ చార్జీలు !!

కంపెనీ స్థాపించి ఇరవై సంవత్సరాలైనా ఇటువంటి సమస్య ఎదురు కాలేదెప్పుడూ.

యజమానులకు, కార్మికులకు మధ్య సామరస్యభావంతో ఎంతటి కష్టతరమైన ప్రాజెక్టయినా నిర్దుష్టకాలంలో అత్యున్నత ప్రమాణంలో పూర్తి కాబడింది.

ఇప్పుడిప్పుడే, మెరుగుపడని తమ జీవితాల పట్ల కార్మికుల్లో అసంతృప్తి చోటు చేసికుంది. దీనికితోడు మిగిలిన కంపెనీలు చూపే ఆకర్షణల ప్రలోభం.

చాలమంది ఇతర కంపెనీల్లో చేరిపోయే ఉద్దేశం కనపరుస్తున్నారు. ఇప్పటికే ఎన్నో అప్లికేషన్లు చేరుకున్నాయి. దళలవారీగా తమ కంపెనీ నుండి విడిపోయే ఘట్టం ప్రారంభమయింది

అందుకే ఈ తక్షణ సమావేశం ఏర్పాటు చేయబడింది.


గడియారం తొమ్మిది గంటలు కొట్టేసరికి సి. ఏ. ప్రదీప్త అగర్వాల్ ఉలిక్కిపడ్డాడు.

"లెటజ్ ఎడ్జర్న్ ద మీటింగ్. రేపు మార్నింగ్ సెషన్లో మీ అభిప్రాయాలు వ్రాయాలి. ఆమోద యోగ్యమైన దాన్ని చైర్మన్‌కి కన్వే చేస్తాము. విష్ యూ ఆల్ గుడ్‌నైట్..."

"గుడ్‌నైట్ సర్..."

* * *

కంపెనీ వర్క్‌షాప్‌కి ఇరవై మీటర్ల



చెక్ మేట్

దూరంలో విస్తరించుకున్న గంగరావి చెట్టు మొదట్లో కలకలలాడుతూ తంబి టీ దుకాణం.

షిఫ్ట్ ముగిసిన వర్కరు బిలబిలమంటూ చేరుకున్నారక్కడికి.

తిరుముగం పిళ్లై కోపంతో ఉడికి పోతున్నాడు.

పిడికిలి బిగుసుకుంది.

కళ్లు నిప్పుకణికల్లా భగ భగ మండుతున్నాయి

విక్టర్, పిళ్లై ప్రక్కన చేరేడు.

"అసలింతకీ జరిగినదేమిటి భాయ్ ?"

పిళ్లై కాండ్రించి ఉమ్మేడు.

"రోజూ జరుగుతున్న భాగోతమే. ఫోర్‌మెన్ కెందుకో మొదట్నుంచి నేనంటే పడడంలేదు. గానుగెద్దులా ఎంత చాకిరీ చేస్తున్నా నా పనిలో ఏదో లోపం వెతకడమే అతని పని!"

విక్టర్ తలూపుతున్నాడు జనాంతికంగా.

"ఈ దొంగనాయాళ్లకి అధికారంలో ఉన్నంతసేపూ కళ్లు నెత్తిమీద నుంటాయి. వీడి క్రింద ఈ కంపెనీలో పని చేయడం నావల్ల కావడంలేదు విక్టర్ భాయ్! ఒక్కోసారి వాడ్ని మర్డర్ చేద్దామన్నంత ఆవేశం పుట్టుకొస్తుంటుంది. కానీ ఏమీ చేయలేని అశక్తత..."

"ఈసమస్యకి పరిష్కారం లేదంటావా?"

"ఉంది. ఈ యూనిట్ నుండి వాడైనా బదిలీ కావాలి, నేనైనా బదిలీ కాబడాలి..."

"ఈ విషయాన్ని యూనియన్‌కి తీసికెళ్తామంటావా ?"

"ఒద్దు. యూనియన్ ఇలాటి చిన్న సమస్యలని పట్టించుకోదు. నేనే నిర్ణయించుకున్నాను. రేపు ప్రాజెక్ట్ ఇంజనీర్‌తో కల్సి జరుగుతున్నదంతా తెలియచెప్తాను. నన్ను వేరే యూనిట్‌కి బదిలీ చెయ్యమని..."

విక్టర్ మరేం మాట్లాడలేదు.

సైరన్ కూత పెట్టింది చెవులు పగిలిపోయేలా.

"తొమ్మిది గంటలయింది భాయ్. రేపు మళ్లీ సెకండ్ షిఫ్ట్ నాకు..." పిళ్లై లేచి వెళ్లిపోయాడు

* * *

దయానిధి వ్రాసిన ఉత్తరాన్ని మరోసారి చదువుకున్నాడు కాంతారావ్. ఆ ఉత్తరం చూస్తున్నకొద్దీ గుండెలోంచి ఆవేశం ఎగదన్నుకొస్తోంది.

మనసంతా వెలితిగా అయింది.

ఇప్పటి తన బ్రతుక్కి అర్థం తెలియకుండా పోయింది

టేబిల్‌మీద ఫేన్ గాలికి రెపరెపలాడుతున్న కాగితాలు తనలో కోటి ఆశల్ని రేకెత్తిస్తున్నాయ్.

రేపటి జీవితాన్ని వర్ణచిత్రంలా ప్రదర్శిస్తున్నాయి.

ఆశల వెనుక లీలగా కదులాడుతూ ఆందోళన.

ఏ నిర్ణయమూ తీసికోలేని అశక్తతతో కాంతారావ్ మనసు కకావికలమయింది.

అదే సమయంలో—

శ్యామల భర్త వద్దకు నడిచింది.

"ఎక్కడ్నుంచి వచ్చిందండీ ఉత్తరం ?"

కాంతారావ్ తలెత్తి చూసేడు.

మెదడులో తళుక్కున మెర్సిందో ఊహ.

"శ్యామూ—ఇవిగో ఇవి నా రెండువేళ్లు !! కళ్లు మూసికుని ఇందులో ఏదో ఒకదాన్ని ముట్టుకో. నీ స్పర్శమీద నా నిర్ణయం ఆధారపడి ఉంది."

కాంతారావ్‌వైపు చిత్రంగా చూసిందామె.

"ఏమిటో— మిమ్మల్ని అంతగా కలవరపెట్టే విషమ సమస్య ?"

"ముందు వేళ్లు ముట్టుకో, తర్వాత తీరిగ్గా చెప్తాగానీ..."

శ్యామల కళ్లుమూసికుని ఒకవేలు ముట్టుకుంది.

కళ్లు విప్పేసరికి భర్త వెనుకటి ఉత్సాహాన్ని కోల్పోయి మొదలంటూ వాడిపోతున్న గులాబీ మొక్కలా కనిపించేసరికి తత్తరబడింది.

"చంపేసేవ్ శ్యామూ! అనుకున్నదంతా

పై వారమే!

ఇంద్రసింహాసనం

ఆనందారామం

సీరియల్

ఆస్పైట్, ఈ బ్రతుక్కి మోక్షం లేదు."
భర్త ప్రక్కన మరో కుర్చీలో కూలబడిం దామె.

"గంట క్రిందటి నుండి కనిపెడుతున్నాను. ఆ ఉత్తరాన్ని ఇప్పటికి వందసార్లయినా చదివి ఉంటారు. ఎక్కడ్నుండి వచ్చిందంటే జవాబివ్వరు, మీ మనసులో ఏం దాగి ఉందో నేనెలా తెల్సుకోగలను ?"

టేబిల్ మీద పడేసిన కాగితాలు ఆమె చేతి కిచ్చేడు కాంతారావ్.

"దయానిధి ఉత్తరం వ్రాసేడు బరిమెల నుండి. ఈ కంపెనీ విడిచి వెళ్ళాక అతని జీవితం మెరుగులు దిద్దుకుందట. నన్నూ ఆ కంపెనీలో చేరమంటూ దరఖాస్తు కాగితాలు పంపించేడు. కానీ, ఆదిలోనే హంస పాదులా నా కలలన్నీ ధ్వంసం చేసేవ్ నువ్వు..."

భర్త మనస్సు అవగత మయింది.

తిరునాళ్ళలో త్రోవ తప్పిన కుర్రాడిలా కన్పించేడతను ఆమె కళ్ళకు.

"ఏం, ఇప్పుడు మీరు చేస్తున్న ఉద్యోగానికి ఏం తక్కువయిందని? మీకు ఉద్యోగస్థునిగా జన్మనిచ్చింది ఈ కంపెనీ. మీ భవిష్యత్తు నందనవనంలా రూపు దిద్దుకున్నది ఈ కంపెనీ చల్లని నీడలోనే!

ఈ క్షణాన మరే కంపెనీయో ఇంతకన్నా ఎక్కువ జీతం ఇవ్వనున్నట్లు ప్రకటించవచ్చు. ఇంతకన్నా ఎన్నో ఆకర్షణలతో మిమ్మల్ని ప్రలోభ పెట్టవచ్చు. అంత మాత్రాన మీ వ్యక్తిత్వాన్ని కించపరచుకునేలా మరోకంపెనీకి తరలిపోదామన్న దురూహ మీలో ఎలా మొలకెత్తింది?"

కాంతారావు చప్పట్లు కొట్టేడు.

"అమ్మ మా ప్రొజెక్ట్ ఇంజనీర్ లా మాట్లాడేవు శ్యామూ! తన ఉన్నతి కోసం మనిషి కొన్ని కట్టుబాట్లని త్రుంచుకోవడమన్నది ఈ ప్రపంచానికి క్రొత్త విషయమేమీ కాదు. ఈ కంపెనీలోకన్నా మరేకంపెనీలోనైనా మన జీవితం కొత్త పుంతలు త్రొక్కుతుందన్న తియ్యని నిజం నన్ని పనికి ప్రోత్స

నీ లో నే

నడిచే పాదం
నర్తన నియమం
మూసిన కన్ను
ముక్తికి మార్గం
పీల్చే ఊపిరి
ప్రాణ సమానం
దేహం సాగుకు
రక్తం కావాలి
పవిత్రాత్మ కొరకు
దేహం ఒక గుడి
మలినాలెప్పుడూ
త్రోలును బయటుకు
రోదసి చీకటి
తిరిగే మిణుగురులు
పరమాత్మ కొరకై
తిరిగే ఆత్మలు.

— పోతుకూచి సాంబశివరావ్

హించింది— తప్పంటావా ?"

"ముమ్మాటికీ తప్పేనంటాను."

"ఎలా ?"

"జీవితపు చివరి క్షణాల వరకూ నిలకడ కోసమే అన్వేషించుక పోవడం అర్థంలేని దంటాను. ఉన్న జీవితంతో తృప్తిపడగలిగితే, లేని దానిని గురించిన ఆరాటం మనిషిని దరి చేరబోదంటాను."

"కానీ ఈ కంపెనీ నా సేవకి ప్రతిఫలంగా నా కిస్తున్న దేమిటి ? నా కళ్ల ముందే నా కన్నా అనర్హులు అందల మెక్కుతుంటే వాళ్ల ఔన్నత్యానికి చప్పట్లు కొట్టే తెలివి తక్కువతనం గానీ, సహనంగానీ నాలో లేవు..."

"అర్హత, అనర్హత నిర్ణయించేది పై అధికారులు. ఎందుకో ఈ కంపెనీలోనే మన జీవితం పుష్పించబోతుందన్న భద్రతాభావం నాలో ఏర్పడింది.

ఈరోజు ఏవో కొత్త మోజులతో మరో గూటికి ఎగిరిపోదామంటే మీ మాట కాదనే ధైర్యం లేదు నాకు. కానీ, మనిషి జీవితంలో పశ్చాత్తాపపడే దుస్థితికి దిగజారకూడదు. సెల్ఫ్‌పిటీ అస్థిత్వాన్ని మ్రింగేస్తుంది— తరువాత మీ ఇష్టం !"

శ్యామల బెడ్‌రూమ్ వైపు వెళ్లిపోయిన అరగంటవరకూ కాంతారావ్ మనసు గాలి పడగలా కొట్టుమిట్టాడుతోంది.

"సెల్ఫ్‌పిటీ అస్థిత్వాన్ని మ్రింగేస్తుంది.."

శ్యామల మాటలు తరంగాల్లా చెదురుతున్నాయి గుండెల్లో.

మరోవైపు దయానిధి చూపుతున్న ఆకర్షణ.

కాంతారావ్ ఆలోచనలు తెగేయి చివర్న.

టేబిల్‌మీద కాగితాన్ని పర్రున చించే సౌడు మధ్యగా.

కిటికీలోంచి విసిరి వెయ్యబడ్డ కాగితం ముక్కలు తేలిపోయిన సమస్యల్లా గాలిలో ఈదుతున్నాయి

సైరన్ కూసింది కర్ణకఠోరంగా.

కాంతారావ్ వాచీ చూసికున్నాడు.

అప్పుడు సరిగ్గా తొమ్మిది గంటలయింది.

*　　*　　*

ప్రతాపరెడ్డి వ్రాసికొచ్చిన పరిష్కారాన్ని ఆమూలాగ్రం చదివి హర్షం వ్యక్తపరిచేరు అగర్వాల్.

వెను వెంటనే మిగిలినవాళ్లు దాన్ని చదివి తృప్తిగా తల పంకించేరు.

"గాడ్ సెంట్ థాట్ మిష్టర్ రెడ్డి ! ఇంత కుటిలమైన సమస్యకి ఇంత తేలిగ్గా పరిష్కారం చూపి మన కంపెనీ పరువు నిలబెట్టేరు. మరోగంటలో ఈ విషయాన్ని చైర్మన్‌కి నచ్చచెప్పి మీకు కమెండేషన్ వచ్చేలా చేస్తాను."

"థాంక్యూ సర్..."

"బై దిబై. ఈ పరిష్కారం అందరికీ ఆమోదయోగ్యమైనదిగా తలచి ఈరోజే ఆర్డర్స్ ఇష్యూచేయిస్తాను. మీలో ఎవరికైనా ఏ అభ్యంతరమున్నా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను."

ఎవరూ అడ్డు చెప్పలేదు.

"ఎదురయ్యే ప్రతి సమస్యకీ పరిష్కారం ఎప్పుడో నిర్దేశింపబడే ఉంటుంది సర్. ఎటొచ్చీ మనిషి తన మేధస్సు నుపయోగించి దాన్ని వెతుక్కోవాలి" అన్నాడు పటేల్.

వర్మ సంభాషణ పొడిగించేడు.

"అయితే ఇటువంటి సమస్య, దీని పరిష్కారమూ ఇంతకుముందే చరిత్రపుటల్లో నిక్షిప్తమయ్యే యంటారా ?"

"అది రెడ్డిగారే చెప్పాలి..." అన్నాడు బర్ద్.

వాతావరణం తేలిక పడింది.

రెడ్డి మెల్లగా చెప్తున్నాడు.

"నిజమే. ఈ సమస్య ఈనాటిది కాదు దీని పరిష్కారమూ ఈ శతాబ్దానికి క్రొత్తదేమీ కాదు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నాజీ దౌష్ట్యానికి, దురాగతానికి ఆహుతయిన ఎన్నో దేశాల్లో సోవియట్ రష్యా మొదటిది. దశాబ్దాల తరబడి వాళ్లు నిర్మించుకున్న ఫేక్టరీలు, నాగరిక చిహ్నాలు మట్టిలో కలిసిపోయిన దప్పుడే. వాళ్లు నిరాశలో కృంగిపోలేదు. నూతనోత్సాహంతో, ఇనుమడించిన పట్టుదలతో నేలమట్టమయిన తమ పురాతన వైభవాన్ని కొద్ది కాలంలోనే పునరుద్ధరించుకున్నారు.

ఆ సమయంలోనే కామ్రేడ్ బ్రెజ్నెవ్ తదితరులు ఇదే పద్ధతిని అవలంబించి తమ దేశ ప్రగతికి బాటలు వేసికోగలిగేరు.

మనిషి మనసు అతి సున్నిత మయినది, అతి చిత్రమయినది.

వేయి బహుమతులు ఈయలేని తృప్తిని ఒక్క మంచి మాట ఈయగలదు. ఆత్మన్యూనతతో నలిగిపోయే వ్యక్తికి ఒక చల్లని మాట ఉద్దీపన కాగలదు.


ఇప్పుడు నేను సూచించిన పరిష్కారం ఆ సూత్రం మీదనే ఆధారపడి వుంది..."

(ముగింపు పైవారం)

టేప్ లెక్చర్‌లు !

పశ్చిమ జర్మనీలోని కోలోన్ విశ్వ విద్యాలయంలో మెడికల్ కాలేజి విద్యార్థులకు, కేసెట్ లెక్చర్లను వినిపిస్తున్నారు. 1976 లో ప్రవేశ పెట్టిన యీ పద్ధతి విద్యార్థులకు ఎంతో వుపయోగకరంగా వుంది. విద్యార్థులు వారి ప్రతిభ ననుసరించి కావలసినంత వేగంతో వీటిని వినవచ్చు. ఒక లెక్చర్ కోర్సులో 16 కేసెట్లను వినవలసి వుంటుంది. ఒక్కొక్కటి నాలుగు గంటలసేపు వుంటుంది. వీటిలో సందేహాలేమైనా వస్తే, ట్యూటర్‌ను సంప్రదించవచ్చు. వీరి అభివృద్ధిని పరీక్షించేందుకు కంప్యూటర్లువున్నాయి. అంతేగాక ఆపరేషన్లను కూడా తెరపై చూపించే ఏర్పాటు చేశారు.

ఫాలాక్షుని డైరీ



వింత ప్రచారం!

ఆస్ట్రేలియాకు మనభారత దేశ క్రికెట్ ఆటగాళ్లు వెళ్లిన శుభసందర్భంలో మన భారత దేశం అక్కడ ఓ వింతరకం పబ్లిసిటీ యిచ్చారట. నగరంలో ఉన్న ప్రతి చెత్తకుండీ మీదా వాల్‌పోస్టర్లు అంటించారట. వాటిమీద భారత దేశపు ఆటగాడు గవాస్కర్ కొట్టిన బంతి ఎగిరివచ్చి యీ చెత్తకుండీలో పడినా పడవచ్చు అని రాశారట. ఆస్ట్రేలియా వాసులకు ఒళ్ళు మండి ఆ పోస్టరు క్రింద "ఏడిసింది" అనీ "ఎవడు చెప్పాడు" అనీ వాళ్లు రాశారట. దాయిరామరి!

పువ్వుల బాబా!

బీహారుకు చెందిన ముజాఫర్‌పూరులో రామన్ బాబా అనే ఆయన కొన్నిరకాల పువ్వులసహాయంతో కాన్సరు వంటి రోగాలకు చికిత్స చేస్తున్నారట. గుండెజబ్బు, మెదడు జబ్బు వంటి జబ్బులను కూడా ఆయన కేవలం పూవుల ద్వార నయం చేస్తున్నారట. ఈయన్ని చూడడానికి, తమ తమ జబ్బులను నయం చేయించుకోడానికి, పరామర్శించడానికి ప్రజలు, సినిమా జనులు, రాజకీయ జనులు తండోపతండాలుగా వస్తున్నారట. భారత దేశపు ప్రజలకు ప్రత్యేకమయిన పనులేముంటాయి యిలాంటివి సందర్శించడం తప్ప—అదో కాలక్షేపం కదా! కాదా?

జీవ సమాధిలో 72 గంటలు!

హైదరాబాదుకు చెందిన శంకర్ ఆనంద్ అనే 72 ఏళ్ల యోగి 99వ సారి జీవ సమాధిలో 72 గంటలు కాలం వుంటానని చెప్పి ప్రజల ఎదుట ఏడడుగుల గోతిలో కూర్చుని పైన సిమ్మెంటు పలకలతో మూయించుకుని, ఆపైన మన్ను పోయించేసుకున్నారట. ఆనక 72 గంటల తరువాత ఆయన్నుతీసి, సిమెంటు పలకలు తీసేసరికి ఆయన చిరునవ్వుతో బయటికివచ్చి తన కోసం వేచివున్న వేలాది ప్రేక్షకుల నుద్దేశించి మాట్లాడారట. ఆయన మొత్తం పేరు శంకరానంద్ కేశవానంద్ దదీచి అట — పేరెడ్తైతేనేమి!

500 రకాల ఎలుకలు!

ప్రపంచంలో సుమారు అయిదు వందల రకాల ఎలుకలున్నాయట. వీటిలో చాలా భాగం తోట్లలో, పొలాలలో పైరులలో పంట భూములలో నివసించేవట. చక్కని వాతావరణంలో వుండి, ఆరోగ్యంగా తిరుగాడే మూషిక దండేతుల జంట ఒక్కటే మూడేళ్లలో పదిహేనుకోట్ల ఎలుకలగుంపుగా అభివృద్ధి చెందగలదనీ, ఎలుకలు అంతగమ్మున బోలెడు పిల్లల్ని కనగలిగిన శక్తి కలవనీ శాస్త్రజ్ఞులు అంటూ ఉన్నారట.

చెంప పిన్నులు చెప్పే రహస్యం!

స్విట్జర్లాండు నిత్యాల్‌టన్ నగరంలోని మహిళలలో కొందరు మన్మథ బాణం రూపములో వుండే చెంప పిన్నీసులు వాడుతున్నారట. ఈ రకం చెంప పిన్నీసులు కేవలం పెళ్ళి కానివారే వాడుతున్నారట. ఈ చెంప పిన్నీసు తలకు పెట్టుకున్న అమ్మాయి పెళ్ళి కానిదని మగవారికిట్టే అర్థం అయి పోతోందటక్కడ— దీని భావమేమి!

ప్రాణం తీసిన ప్రేమ!

సినిమానటి రాధ గత కొన్నాళ్లుగా వివాహితుణ్ణి సుబ్రహ్మణ్యం అనే అతనితో సంబంధం పెట్టుకున్నదట. రానురాను ఆ సంబంధంఎక్కువై అతను లేక తానిహ జీవించలేని పరిస్థితి వచ్చిందట. మనిద్దరం పెళ్లి చేసుకోవాలంటే కష్టం. నా భార్యకు నేను విడాకులు యివ్వడం తేలికగాదు. ఇలానే ఉందాం అన్నాడట ఆ సుబ్రహ్మణ్యం. వారిరువురూ ఫిబ్రవరి నెల ఆఖరి వారంలో సేలం వచ్చి మేయనూరురోడ్డులో ఉన్న ఓ పెద్ద హోటలులో రూము తీసుకున్నారట. వివాహ విషయంగా యిద్దరూ మాట్లాడుకున్నారట. సుబ్రహ్మణ్యం మళ్లిపాడిన పాట పాడారట. దాంతో జీవితం మీద విరక్తి చెందిన రాధ హోటలు రూములో పురిపోసుకు చనిపోయిందట.

మాయ మల్లయ్య!


కరీంనగర్ జిల్లా వాడకు చెందిన విలాసాగర్ అనే వూరిలో బాలమ్మ అనే ఆమెకు మల్లయ్య అనే అతనికి పదేళ్ల క్రితం పెళ్ళయి బాలమ్మ గర్భవతిగా నున్నప్పుడు ఏడేళ్ల క్రితం మల్లయ్య పారిపోయాడుట. ఇటీవల నాసిక్ వెళ్ళి తిరిగి వచ్చిన ఆ వూరి దేవయ్య అనే అతను నాసిక్‌లో మల్లయ్యను చూసినట్లు చెప్పాడుట. దాంతో అతని తలిదండ్రులు వెళ్ళి ఆ మల్లయ్యను పిల్చుకొచ్చారట. ఆనందంతో బాలమ్మ ఆతనికి తన సర్వస్వాన్ని ఐదు రోజులపాటు తనివి అందించిందట. ఆరో నాడా మల్లయ్య ఆమె నగలతో పారిపోయాడట. అదే రాత్రి అసలు మల్లయ్య వచ్చి వూరిలో దిగేసరికి అతన్ని వూరంతా అనుమానించిందట. అతను నూటొక్క నిదర్శనాలు చెప్పి వూరు వారిని నమ్మించి నిజ గృహానికి చేరేసరికి అతని భార్య బాలమ్మ ఘోరమందుట పోయిన నగలకన్నా ముందు, పోయిన శీలాన్ని తల్చుకుంటూ.

గుడ్లగూబ దృష్టి!

మనిషికన్నా యాభై రెట్లు చూపు శక్తి గుడ్లగూబకు అధికమట. గుడ్లగూబలో యీ చక్షు సంబంధ నిర్మాణం చాలా శక్తివంతమైనదిగా ఉన్నదనీ, మనిషి చూసే చూపుశక్తి కన్నా గుడ్లగూబ సుమారు యాభై రెట్లు ఎక్కువగా నునిశితంగా, తీక్షణంగా వెలుతురులో నిమిత్తం లేకుండానే చూడగలదని విజ్ఞాన శాస్త్రవేత్తలంటున్నారట.

మెయర్ నిరాహారదీక్ష!

సింగపూరు నగర మేయరు లండిక్ నగరంలో ఉన్న దేశనాయకుల శిలలను కార్పొరేషను అధికారులే శుభ్రం చేయవలెనని ఒక ఆర్డరు వేస్తే ఆ ఆర్డరుకు ఎవరూ సంతోషించి అమలు పరచడానికి ఉబలాట పడలేదట. దాంతో ఆ మేయరు గారికి తిక్కపుట్టి తన ఆజ్ఞ అమలు జరిపేవరకూ తాను నిరాహారదీక్ష పూనుతానని ప్రకటించి— నగరంలోని ఓ పెద్ద శిల ముందు కూర్చొని అంతపనీ ఆరంభించారట.


Nestle
NESCAFE
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ

★ వారఫలం ★

3-4-1981 శుక్రవారం మొదలు
9-4-1981 గురువారం వరకు

మేషం:— శుక్రవారం విశేష లాభం కలిగే సూచన గలదు. దాయాది వర్గంమూలాన ఇబ్బందులుండగలవు. ఉద్యోగం సాఫీగా నెరవేరటమేగాక లాభదాయకమైన వారమే. స్త్రీలకు: విద్యావైజ్ఞానిక రంగానుకూలత, ధనాదాయం, క్రీడారంగంలో అపూర్వ అవకాశాలు లభించ గలవు.

వృషభం:— మీ ఇంట శుభ కార్యప్రయత్నాలు జరుగనున్నవి. బృహస్పతి గోచారరీత్యా మీకు అనుకూల ఫల ప్రదాత కాగలడు. కృషి చేయండి. కొందరకు కళారంగంలో అవకాశాలు లభించుట, ఆదాయంలో అభివృద్ధి చెప్పదగిన వారం. స్త్రీలకు: విద్యావ్యాసంగం ఫలితానికిరావటం, కళా వ్యాసంగం ఫలవంతం గావటం గమనింపదగిన అంశాలు.

మిథునం : — వైద్య వృత్తిలో పెంపు కంట్రాక్టు వ్యవహారాల మూలాన ఆదాయం, పత్రికా ప్రకటన వ్యాసంగం ఉంటే లాభదాయకం, గ్రంథ రచనా విధానంలో ప్రగతి, ధనాదాయం చెప్పదగిన అంశాలు. స్త్రీలకు : అన్ని రంగాలలో సముచిత ఖ్యాతి లభించే అవకాశం, కృషి లోపం లేకుంటే ధనలబ్ధికి అవకాశం గలవారం.

కర్కాటకం:— బంధు వర్గీయుల రాక ఆదాయాన్ని మించిన వ్యయం, రచనా విధానం ఫలవంతం కావటం, కాని వారు తలలు వంచటం, ప్రోత్సాహకరమైన విషయాలుకనిపించటం గౌరవార్హమైన పదవి లభించటం వారఫలం. స్త్రీలకు: కుటుంబానందం, అధికంగా కుటుంబ ఖర్చులు పెరగటం, సభాగౌరవం ఇత్యాది అనుకూలఫలితములుండగలవు.

సింహం:— ఆదాయంలో లోపం, అభివృద్ధి నిరోధక కార్యకలాపం జరుపవలసి రావటం, వృథా ఖర్చులు పంటలు. బాగా ఫలితానికి రాకపోవటం, ఇంటిని మరమ్మతు చేయువలసి రావటం గమనింప గలరు. ఏ మాత్రం బాగుండని వారంగా గ్రహించాలి. స్త్రీలకు: అభివృద్ధి కనిపించకపోగా అనవసరంగా నిందల పాలు గావలసిరావచ్చు. జాగ్రత్త!

కన్య:— ఎన్ని విధాల చూచినా రాశియందు స్థితులైన గ్రహాలు అనుకూల ఫలదాతలు కావు. తీరిపోని ఇబ్బందులు, ఉద్యోగాన్ని గూర్చిన భయం పొడసూపుతుంది. అందులకు తోడు అనారోగ్యత కూడా కనిపిస్తుంది. స్త్రీలకు: ప్రత్యేకంగా శుభదాయక ఫలితాలుండవు. ఇబ్బందికి దారి తీసేవారమే!

తుల:— ఎంత తెలివి తేటలతో ప్రవర్తించినా ఏ విధంగా లాభించని వారం. వృథా వ్యయం చేయవలసి వస్తుంది. బంధు వర్గీయులకు సహాయం చేయువలసి రావచ్చు. మిత్రులు ఏదో కారణాన దూరం కావలసి వస్తుంది. అంటే అన్ని ఇబ్బందులు వ్యయ రాశిస్థితుడైన 'శని గ్రహం' మూలాన అని గ్రహించాలి. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు ఆటంకాలు రానున్నవి.

వృశ్చికం:— అనుకూలదాయకవారం. అభివృద్ధి గలదు. ధనాదాయమున్నది. వ్యాపారం ప్రారంభమో, విస్తరణ కార్యక్రమమో చేపట్టనున్నారు. జాయింటు వ్యాపారస్థులకు మరీ అవకాశాలు చిక్కే మార్గమున్నది. మీ శక్తి సామర్థ్యాలకు తగిన అవకాశాలు లభింప నున్నవి. స్త్రీలకు: ధనలబ్ధి ఉద్యోగంలో పెంపు, నూతనావకాశాలుంటాయి.

ధనుస్సు:— గత కొన్ని వారాలకన్నా ఇది ఉపయోగకరమైన వారమే. మిత్రుల మూలాన గాని, అధికార వర్గం ద్వారా గాని ఎలాంటి పరిస్థితులలోనైనా మీకు మేలు జరుగనున్నది. అంతేగాక పోయిన వస్తువులు దొరికే భోగట్టా కూడా తెలియగలదు. అది సంతోషదాయకమేగా! స్త్రీలకు: లలితకళా ప్రావీణ్యం రాణించటం, అందుకు తగిన అవకాశాలు లభించటం సూచించే వారం.

మకరం:— ఆరోగ్యలోపం ఉండదు. బాగా కృషి చేసి నాల్గు విధాలా గడించుటకు అవకాశమున్న వారం. పాడి పంటలతో ఇల్లు నిత్య కల్యాణంగా భాసింపనున్నది. ఏదో ఒకానొకఅవకాశం లభించి తద్వారా ధనలబ్ధి చేకూరుతుంది. ఉన్నత విద్యావిషయమై దూర దేశ ప్రయాణం, విలాస యాత్ర కొందర విషయంలో చెప్పదగిన వారం. స్త్రీలకు: ముందు వెనుకలు ఆలోచించి కృషి చేస్తే అన్ని విధాలా రాణింపు గలవారం.

కుంభం:— వారఫలం ఉత్తమం. భారీ వ్యాపారం అనుకూల దాయకం. జాయింటు వ్యాపారములో ఇబ్బందులు తప్పవు. క్రయ విక్రయాలలో జాగ్రత్త ఎంతైనా అవసరం. ప్రయాణమున్నది. రాజ్యాంగ విషయాలలో కొందరకు చొరవ లాభదాయకం. స్త్రీలకు: కుటుంబానందం, సుఖసంతోషాలు, ఉద్యోగానుకూలతచెప్పదగియున్నది.

మీనం:— అనుకున్నదొకటి అయ్యేదొకటి. అనవసరమైన విషయాలలో తల దూర్చవలసి వస్తుంది. అన్ని రోజులు మనవి గావుగా! ఆలోచించి మరీ కార్యరంగానికి దిగవలె. ఏదో విధంగా నష్టం రావటమే గాక ధన వ్యయం చెప్పదగియున్నది. స్త్రీలకు: విద్యా వైజ్ఞానిక రంగాలలో ప్రగతి, ఆదాయం, అభివృద్ధి, అనుకూలత చెప్పదగిన వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సీరియల్

రాగబంధితాలు

వేమకోటి సీతారామశాస్త్రి

సాయంకాలం కారు సతీష్‌కుమార్ డాబాముందు ఆగింది. ఇల్లు చాలా నీట్‌గా, కళాత్మకంగా వుంది. ఒక డ్రాయింగు రూమ్, డైనింగు రూమ్, బెడ్‌రూమ్, కిచెన్. కారు పెట్టుకుందికి మాత్రం ఆవరణలోనే చిన్న పాకలాంటిది వేయబడ్డది.

"మా ఆడవాళ్లం కూడా ఇంటిని ఇంత నీటుగా వుంచలేమేమో మరి" అంది పద్మ ఇంటినంతా కలయజూసి.

"యేదో బ్రహ్మచారిగాడ్ని. ఇంతకన్నా బాగా వుంచలేకపోతున్నాను" అన్నాడు నవ్వి.

"తొందరగా పెండ్లి చేసుకోండి. ఇల్లాలు వచ్చి ఇంతకన్నా శుభ్రంగా సరిదిద్దుతుంది" అంది నవ్వుతూ.

గోడ గడియారం ఆరుగంటలు కొట్టింది.

"మీరు త్వరగా టాయిలెట్ అవండి" అన్నాడు సతీష్.

వాష్ బేసిన్‌లో ముఖం కడుక్కొని తయారయి బయల్దేరేటప్పటికి సినిమా ప్రారంభించేసారు. హిందీ సినిమా. జనం హైక్లాసులో అక్కడక్కడా వున్నారు. పద్మకు హిందీ సమంగా అర్థంకాదు. సతీష్ తెలుగు వాడయినా బొంబాయిలో చదవటం వల్ల హిందీ బాగా తెలుసు. ఆ సినిమాలో సెక్సు సన్నివేశాలు వున్నాయి. సతీష్ పద్మల మోచేతులు తగిలేవున్నాయి. ఆమెకు అర్థంకాని సన్నివేశాలు, సంభాషణలు ఆమెకు దగ్గరగా వొదిగి, చెప్పి నవ్వించేవాడు. అలాంటప్పుడు ఆమె బుగ్గలకు, అతని వెచ్చని వూపిరి తగిలేది. ఒకటి రెండుసార్లు అతని పెదాలు ఆమె బుగ్గలకు తగిలాయి. వింత అనుభూతి కలిగింది, పద్మకు. ఆమె మనస్సు సినిమామీద లగ్నం కాలేదు. సినిమా యెప్పుడయిపోయిందో గూడా తెలియని తన్మయావస్థలో వుండిపోయింది. సతీష్ భుజంమీద తట్టి లేపితేగానీ ఈ లోకంలోకి రాలేదు. ఇంటికి వచ్చేసరికి రాత్రి తొమ్మిదిన్నర అయ్యింది. ఆకాశంలో చంద్రుడ్ని కారుమేఘాలు క్రమ్మేస్తున్నాయి. వంట కుర్రాడు వడ్డించగా ఇద్దరూ కలిసి భోజనం చేసారు. పద్మ అతని కళ్లలోకి ధైర్యంగా చూడలేకపోయింది. అతనే చాలా వుత్సాహంగా వ్యాపారాన్ని యెలా అభివృద్ధి చెయ్యదల్చుకున్నదీ, పెండ్లి చేసుకుని భార్యతో ప్రపంచమంతా బిజినెస్ టూర్ నెపంతో తిరిగి రావాలని యెన్నో చెప్పుకుపోతున్నాడు. పద్మకు ఆలోచనల వలయంలో బోయింగ్ విమానం. అందులో తనూ, సతీష్ ప్రయాణం చేస్తున్నట్లుగా, లండన్ ఎయిర్‌పోర్టులో దిగుతున్నట్లుగా పరిభ్రమిస్తున్నాయి.

"ఇప్పటికే పదయింది. పెద్దమ్మ యెదురు చూస్తూ వుంటుంది. మరి ఇంటికి వెళ్లిపోవాలి" అంది పద్మ తలవంచుకునే.

"అప్పుడేనా. నా లైబ్రరీ చూద్దువుగాని. గారుందిగా యెలాగైనా ఇంటిలో దిగబెట్టేస్తాను" అన్నాడు వక్కపొడి కొంచెం చేతిలో వేసుకొని నములుతూ లేచి. పద్మ అతనిని అనుసరించక తప్పింది కాదు.

"ఇది బెడ్‌రూమ్, కం రీడింగ్ రూమ్"

(గత సంచిక తరువాయి)

అన్నాడు సతీష్. లైబ్రరీలో మంచి మంచి పుస్తకాలే వున్నాయి. తన కిష్టమయిన హెమింగ్వే రచనలు, గైడిమోపాసా కథల సంపుటాలు, నెవిల్ షూట్ నవలలు, తెలుగులో బుచ్చిబాబు, చలం, గోపీచంద్ దగ్గర్నుండి యద్దనపూడి, రంగనాయకమ్మ, కౌసల్యాదేవి నవలలు వున్నాయి. తన ఫొటో ఆల్బమ్‌ను చూపించాడు సతీష్.

"చాలా మంచి లైబ్రరీయే సంపాదించారే" అంది ప్రశంసా పూర్వకంగా.

"మీకు పుస్తకాలంటే మంచి ఇంట్రస్ట్‌లా వుంది నాలా" అన్నాడు.

"నిజమే! పుస్తకాలు నా ప్రాణం. ఇంత మంచి లైబ్రరీ మీ దగ్గరుందని తెలిస్తే ..."

"తెలిస్తే..."

"యెంచక్కా చదువుకుందేదాన్ని" తల వంచుకొనే చెప్పింది.

"ఇప్పుడు మాత్రం యెవరొద్దన్నారు" అన్నాడు సతీష్ నవ్వుతూ.

టైము చూసుకుంది పద్మ. పదకొండు పైన కావస్తోంది. సతీష్ వేపు చూసింది. అతని పెదాలు అదురుతున్నాయి.

"పద్మా! ఈ రోజు నా జీవితంలో నిన్నొక కోరిక కోరుదామనుకుంటున్నాను. కోరుకోమంటారా?" పద్మ ఏం మాట్లాడలేకపోయింది.

జరిగిన కథ–3 : ఆ ఆఫీస్‌లో కొత్తగా స్టెనో కమ్ క్లర్క్‌గా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు. అక్కడే గుమాస్తాగిరి చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ. నీరజను ప్రేమిస్తున్నాననీ, ఆమె బాధ్యతలను తను స్వీకరిస్తాననీ, పెళ్లి చేసుకుందామనీ శివకుమార్ ఆమెను అడుగగా, నీరజ కొంత టైం కోరుతుంది. జీవితంలో చావుదెబ్బ తిన్న తన స్నేహితురాలు పద్మ గత చరిత్ర గురించి నీరజతో చెప్తుంటుంది లలిత. తన మేనేజర్ సతీష్ పుట్టినరోజునాడు అతను కోరిన కోర్కె — అతనితో సినిమా ప్రోగ్రాం, ఆ తరవాత అతని ఇంట్లో భోజనం చేయటానికి అంగీకరించుతుంది పద్మ.

సతీష్ చెప్పబోయింది యేమిటో గ్రహించగానే బుగ్గలు యెరుపెక్కాయి.

"నాకు జీవితంలో నా అన్నవారెవ్వరూ లేరు. నా ఆస్తిపాస్తుల వివరాలు మీకు తెలుసు. మీరు వుద్యోగంలో జాయినయిన తర్వాత, మా బిజినెస్ కేరీర్ గూడా అభివృద్ధి బాటన్ని అందుకుంది. మీరు నా జీవితంలోకి ప్రవేశిస్తే..." ఆగాడు సతీష్. పద్మ అతనివేపు అయోమయంగా చూసింది.

"నాకు ఆస్తిపాస్తుల పట్టింపులు లేవు. కులగోత్రాల పట్టింపులు అంతకన్నా లేవు. ముఖ్యంగా దాంపత్య జీవితానికి కావల్సింది సెంటిమెంటు ఆర్ద్రత. అది లోపించిననాడు సంసారం నరకప్రాయమవుతుంది. నా మాట కాదనకు పద్మా. కాస్త చల్లని ఆశ్రయం నాకు ప్రసాదించు" అన్నాడు ఆమెకు దగ్గరగా వస్తూ. పద్మ కన్న కలలు ఫలోన్ముఖానికి వస్తున్నాయి. సాధారణంగా ఇలాంటి సంఘటనలు ఏ కథల్లోగానీ, నవల్లోగానీ, సినిమాల్లోగానీ జరుగుతాయి.

"మీరు సరేనంటే రేపుదయమే మీ పెద్దమ్మగారితో మాట్లాడుతాను." ప్రాధేయపూర్వకంగా అన్నాడు సతీష్. ఆమెను సమీపించి చుబుకాన్ని పట్టి పైకెత్తాడు.

ఆమె పెదవులు వణికాయి. కలో నిజమో ఆమె తెలుసుకోలేకపోయింది. వివశత్వంతో అతని పాదాలమీద వొదిగిపోయింది. అతనిపట్ల హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. కన్నీటి తెరలు ఆమెను ఆ గదిలో యింకే వస్తువును ఆనందంతో చూడనివ్వలేదు. సతీష్ ఆమె రెండు భుజాలు పట్టి లేవనెత్తాడు.

"యిదేమిటి పద్మా. ఇలాంటి సమయంలో యిలా కన్నీళ్లు పెట్టుకుంటారా. నువ్వు నన్నను గ్రహించిన దేవతవు. నా పాలిట భాగ్యరాశివి" అంటూనే పద్మను మంచంవైపు నడిపించుకు వెళ్లాడు. సెంటువాసన వేస్తున్న జేబురుమాలుతో ఆమె కన్నీటిని తుడిచాడు.

"పద్మా! ఈ శుభ సమయాన్ని గుర్తుంచుకోవాలి" అంటూ ఆమె భుజంమీద చేయివేశాడు.

"కాదు ముందు పెండ్లి..." తర్వాత మాట్లాడలేకపోయింది.

"నిన్ను తప్పకుండా పెండ్లి చేసుకుంటాను పద్మా. పంచ భూతాల సాక్షిగా, ఆ తిరుపతి వెంకటరమణమూర్తి సాక్షిగా. పెండ్లి తిరుచానూర్‌లో, తర్వాత అలాగే మెడ్రాస్ ఎయిర్‌పోర్టులో జపాన్‌కు పోదాం. అక్కడనుండి, మన బిజినెస్ ట్రిప్ ప్రారంభమవుతుంది." బేలగా పద్మ సతీష్ వైపు చూసింది.

"ఇంకా నమ్మకం లేదా పద్మా! నామీద.

ఒట్టు. కాని పద్మా ఈరోజు నా పుట్టిన రోజు, నీవు బహుమతి ఇవ్వలేదు. నీనుండి నేను బహుమతి తీసుకోవాలి. కాదు నీవు నా జీవితంలో ప్రవేశించితే, అదే నాకు అమూల్యమైన బహుమతి. జీవితాంతం జ్ఞాపకం వుంచుకోదగిన మధురమైన అనుభవాన్ని బహుమతిగా ఇవ్వాలి. నా యీ కోరిక, నీ చిలిపి కళ్లతో కాదనకు... నన్ను నమ్ము... పద్మా..." పరవశత్వంతో అన్నాడు.

ఆమె అతని కౌగిల్లో కరిగిపోయింది. ఆమెలోని సౌందర్యపు వొంపులన్నీ అతని పరమయినాయి. వాళ్లిద్దరికీ కాలం గుర్తు రాలేదు.

పద్మ నిద్దుర లేచేసరికి వొళ్లంతా తేలిక. ఏదోలావుంది. తన శరీరం తనకే కొత్తగా వుంది. పద్మ వాచీ చూసింది. నాలుగ్గంటలయింది. "అమ్మో!" అనుకుంటూ గుండెమీద చేయి వేసుకుంది. ఇల్లూ, పెద్దమ్మ జ్ఞాపకం వచ్చారు. ఆత్రంగా సతీష్ వైపు చూసింది. నిరసంగా నిద్ర పోతున్నాడు. సతీష్ వుంగరాల జుత్తు ఆప్యాయంగా నిమిరింది. నిద్రమత్తులోనే పద్మను మళ్లా దగ్గరకు లాక్కున్నాడు.

"ఉష్! బాగుంది. టైమెంతయిందో చూసారా. నాలుగయింది లేవండి. నన్నింటిలో దిగబెట్టండి."

"అలాగే పద్మా!" పద్మను పొదివి పట్టుకునే అన్నాడు.

"బాగుంది. చెప్పేది మీకే" పద్మకు గూడా అతని కౌగిలినుండి విడివడాలని లేదు. గోముగా అతని ఛాతీని తడుముతోంది.

"తెల్లవారనీ పద్మా! నేను వచ్చి దిగబెట్టేస్తాను."

"ఊరికే దిగబెట్టటంకాదు."

"మరి చీరా సారె పెట్టాలా?"

"ఛీ పొండి" అంది.

"పొండి! అంటే రమ్మనమని అర్థం ఆడవాళ్ల భాషలో. అవునా?"

"ఏదో అమాయకులనుకున్నాను. ఆడవాళ్ల భాషలు గూడా తెలుసునా?" సతీష్ నవ్వేశాడు.

"అది గాదండి! మరి పెద్దమ్మకు చెప్పి..."

"మన పెండ్లికి ముహూర్తం పెట్టించేయ మంటావు. అవునా?"

"ఊఁ" అంటూ తలవూపింది. ఆమె జడలో వొంటి గులాబిరెక్కలు విడిపోయి అందమైన కురుల మధ్య చిక్కుకున్నాయి. ఆమె అతని బాహుద్వయంతో అలసిపోయి చిక్కుకుపోయింది.


ఆ రోజు పద్మకు చాలా అందంగా తెల్లవారింది. సూర్యుడు బంగారు కిరణాలు భూమిమీద ప్రసరింప జేస్తున్నాడు. సతీష్ ఇంకా నిద్రలేవలేదు. స్నానం చేయడానికి టవల్ తెద్దామని బీరువా తెరిచేటప్పటికి అందులో రెండు మూడు ఖరీదయిన చీరలు కన్పించాయి. పద్మ ఉలిక్కిపడింది. ఆ చీరలు అందులో యెందుకు వున్నాయో అర్థం కాలేదు. తన చీర బాగా నలిగిపోయివుంది. అందులో వొక చీర, టవల్ తీసుకుని బాత్‌రూమ్ వేపు నడిచింది. సతీష్ నిద్రలేచేటప్పటికి యెదురుగా పద్మ బెడ్ కాఫీతో ప్రత్యక్షం.

"గుడ్ మార్నింగ్ మేనేజర్‌సాబ్! కాఫీ రెడీ."

"వెరీ గుడ్ మార్నింగ్ పద్మా! భార్య అంటే ఇలా వుండాలి. నువ్వు ఏంజల్‌లా వున్నావు. కాఫీ కన్నా ముందు ఎడ్వాన్సుగా ..." ఆమె కొంగు పట్టుకొని దగ్గరకు లాక్కోవాలని ప్రయత్నించాడు పద్మ కొంచెం దూరంగా తప్పుకుంది.

"బుద్ధిగల అబ్బాయిలు ఇలా అల్లరి చేయ గూడదు. అసలే ఈ చీర ఎవుపుది. చీర గలవారు నలిగిపోతే చిరాకు పడతారు" అంది వ్యంగ్యంగా. సతీష్ నవ్వేశాడు.

"ఈ చీర గలవారు కట్టుకున్నవారే! నలిగిపోయినా ఫర్వాలేదు. నాకు కావల్సిన ఫ్రెండ్సు ఇద్దరు ముగ్గురు కుటుంబాలతో ఇక్కడికి వస్తూ వుంటారు. ఎవరికేనా అవసరం వుంటుందని రెండు మూడు చీరలు పడేసి వుంచుతాను. వాళ్ళు వచ్చేరా చూడు ఇక నా పని హోటల్ రూమే గతి" అన్నాడు, అభినయిస్తూ కళ్లుమూసుకుని. ఫక్కున నవ్వింది పద్మ, అతని చేతికి కాఫీ యిస్తూ.



ఇంతలో దిగబెడుతూ కార్లోనొక మాటన్నాడు సతీష్‌కుమార్—

''ఇప్పుడు పెద్దమ్మగారితో చెపితే ఆమె నిన్ను అనుమానిస్తుంది. ఆ కోపంలో నిన్నేమయినా అనవచ్చు. నామీదనున్న సదభిప్రాయం గూడా కొంచెం సడలిపోవచ్చు. ముహూర్తం నిర్ణయం చేసి, ఆ తర్వాత లాంచన ప్రాయంగా, పురోహితుడి ద్వారా కబురు పంపిస్తాను. సాంప్రదాయ సిద్ధంగా మనం పెండ్లి చేసుకుందాం. అంతవరకూ ఈ రహస్యం మనలోనే వుండిపోనీ. ఎందుకయినా మంచిది. కొద్దిరోజులే కదా? ఆలోచించు నీ యిష్టం. ఇప్పుడు చెప్పినందువల్ల ఆమె వీళ్లేదో తప్పుపని చేసారు అన్న భావం కలగవచ్చేమోనని పించింది. పెండ్లివార్త వొక్కసారి చెప్పి పెద్దమ్మను ఆశ్చర్యంలో ముంచవచ్చు'' మళ్లా పద్మను ఆలోచన తేనెటీగలు ముసురుకున్నాయి.

''మరి రాత్రి ...''

''ఆ సంగతి నేను చూసుకుంటాను.'' ఇంటి దగ్గిర కారాపాడు. పద్మవాళ్ల పెద్దమ్మ కళ్లలో వత్తులు వేసుకుని చూస్తూ కూర్చుంది.

''వచ్చావా తల్లీ! రాత్రంతా యెక్కడున్నావే. హడాలి చచ్చాననుకో'' అంది ప్రేమగా, పద్మను దగ్గరకు తీసుకుంటూ.

పద్మ సతీష్‌వైపు చూసింది.

''పద్మ తప్పేం లేదండి. తప్పంతా నాదే. మా నాన్నగారి స్నేహితుడు, భార్య వచ్చారు, వ్యాపారం పనిమీద. ఆమె వరసకు నాకు పిన్నమ్మ అవుతుంది లెండి. మీ అమ్మాయిని చూస్తుంటే అమెరికాలో వున్న వాళ్లమ్మాయిలాగే వుందట. అందువలన ''తల్లీ నేను రేపొద్దున్న బొంబాయి వెళ్లిపోతాను. అంతవరకూ నువ్వు నా దగ్గరవుంటే నా కూతురు దగ్గరే వున్నట్టుంటుంది'' మళ్లా యేం జరుగుతుందోనని భయం వేసి, మీ పద్మగారిని బ్రతిమాలానండి. పాపం! ఆమె మీరేమంటారోనని భయపడితే నేను వచ్చి చెబుతాను అన్నానండి. ఆమెను, నన్ను క్షమించండి'' అన్నాడు సతీష్.

పద్మ ఆశ్చర్యపోయింది అతని తెలివితేటలకు.

''ఫర్వాలేదు నాయనా. మనిషిని పోలిన మనుషులుంటారు. ఆపేక్షలు, అభిమానాలు అలాంటివి. ఒకసారి యేం జరిగిందంటే కాశీలో అప్పుడు నేనూ, మా వారూ తీర్థయాత్రలకు వెళ్లాం ...'' ఏదో చెప్పబోయి పద్మవేపు చూసి ''అమ్మాయీ! అబ్బాయిని అలా నుంచోబెట్టి మాట్లాడించటమేనా. కాస్త కాఫీపెట్టి ఇయ్యి. అవును యేం చెప్పాను నాయనా.''

''కాశీలో నండి'' అంటూ పద్మ వెళ్లినవేపే చూస్తూ వుండిపోయాడు.

రెండు రోజులు పోయాక సతీష్ చుక్క పాతాళంలో వుందని, బ్రాహ్మలు మూడ్నెల్లతరువాత గానీ ముహూర్తాలు లేవని చెప్పారని చెప్పాడు పద్మకు. పద్మ గుండెల్లో రాయి పడింది.

''పోనీ ఏ దేవాలయంలోనో పెండ్లి చేసు కుందాం'' అంది ఆత్రుతగా.

''అరుపే లేదంటే శిఖా కుంచంతో కొలవ మన్నాడట నీలాంటి దొకర్తె. అలా వుంది నీ వరస. చేసుకొనేది పెండ్లి కాబట్టి కాస్త ముహూర్తబలం, అవన్నీ చూసుకోవద్దా? నామీద నీకామాత్రం నమ్మకం లేదా.''

''నమ్మలేక కాదండి. మరి...''

ఇంక మాట్లాడలేకపోయింది. సతీష్ ప్రారంభించాడు.

''పిచ్చి పద్మా! నాకు కూడా జాతకరీత్యా చెడ్డరోజులు అంటే అంత చెడ్డరోజులు కావనుకో. రెండు మూడు నెలల్లోగానీ వాటి దోషం పోదట. ఈ చుక్క అనే పదార్థం పాతాళం నుండి లిఫ్ట్ కావటం ఇవన్నీ వొకటేసారి జరుగుతాయి. అందువలన వైశాఖ మాసంలో మనకు మహార్దశ పట్టబోతుంది'' అంటూ ఆమెను కౌగిల్లోకి తీసుకున్నాడు. 'పెండ్లికి కావల్సిన ముహూర్తబలం భార్యగా అతనికి అనుభవించడానికి అక్కర్లేదా?' అన్న భావం పద్మ మనస్సులో వొకసారి తొంగిచూసి అనుమానాస్పదంగా మాయమయిపోయింది.

సతీష్ పద్మ ఇద్దరూ భార్యాభర్తల్లాగ సంచరించారు. ఆఫీసులో గాలివార్తను గట్టి చేసేసారు. పిక్నిక్‌లు, సినిమాలు, పద్మ వొకటేమిటి అన్ని రకాల ఇంద్రభోగాలు అనుభవించింది. అనుకున్న వైశాఖమాసం దగ్గరకు వచ్చేస్తున్నది. పెద్దమ్మ ఇరుగు పొరుగులు యాత్రా స్పెషల్లో బదరీ నారాయణం మొదలైన పుణ్యతీర్థాలు, మూడు నెలలు సేవిద్దామని బయల్దేరుతూంటే ఆమెగూడా బయల్దేరడానికి సిద్ధంగా టిక్కెట్టుగూడా కొనుక్కునివుంది. పద్మ వొకటి రెండుసార్లు పెద్దమ్మతో చెబుదామనుకుంది. కానీ చెప్పడానికి ధైర్యం లేకపోయింది. పెద్దమ్మ ప్రయాణం సంగతి చెబితే సతీష్ వచ్చి కొంతడబ్బు యిచ్చాడు.

''మీరు జయప్రదంగా తీర్థయాత్రలు చేసి రండి. మీరు వచ్చేసరికి మీరూహించని శుభ వర్తమానం చెబుతాను'' అన్నాడు. పద్మను వొకరిద్దరు తెలిసిన ఇరుగు పొరుగు వాళ్లకు, సతీష్‌కు అప్పజెప్పింది.

''అదేంటి పెద్దమ్మా! నేనేం చిన్నపిల్లనా. ఇంతమందికి అప్పజెబుతున్నావ్?''

''నా కింకా చిన్నపిల్లవేనే! తల్లీ! నా భయం నాకుంది. పెళ్లికాని పిల్లవి'' అంటూ ట్రెయినెక్కే వరకూ వల్లిస్తూనేవుంది.

పెద్దమ్మ వెళ్లిన తరువాత జీవితం రెండు మూడురోజులు యాంత్రికంగా గడిచిపోయింది. పద్మ శరీరంలో మందకొండితనం ప్రవేశించిరది. అన్నం సమంగా సహించటంలేదు. శరీరంలో యేదో కొత్త మార్పు జరుగుతోంది. ఒకనాడు తల తిరిగి పడిపోయింది. వాంతులు గూడా చేసుకుంది. భయం గూడా వేసింది. ఆ మాటే సతీష్‌తో చెప్పింది.

''ఏనీ హనీ స్వీట్ న్యూస్'' అంటూ దగ్గరకు తీసుకుని చెవులో అడిగాడు. పద్మ సిగ్గుపడిపోయింది.

''పద మెడికల్ చెకప్ చేయిస్తాను, మన పెండ్లి ముహూర్తం గూడా దగ్గర పడబోతోంది'' అంటూ ప్రయివేట్ నర్సింగ్ హోమ్ లేడీడాక్టరు దగ్గరకు పద్మను తీసుకువెళ్లాడు.

'త్యాగయ్య'

రామాయణ మహాకావ్యాన్ని 2400 శ్లోకాల్లో రచించిన వాల్మీకి మహర్షి మళ్లీ త్యాగరాజుగా అవతరించి 2400 కృతుల్లో రాముణ్ని స్తుతించాడనే నమ్మకం ప్రచారంలో వుంది. తన రామభక్తి పారవశ్యంలో అనుక్షణం రాముణ్ని తన కళ్లముందు వూహించుకుంటూ, తన సర్వసంపదను, సంగీత జ్ఞానాన్ని, తన జీవిత సర్వస్వాన్ని రాముడికే అంకితం చేసి తరించిన వాగ్గేయకారుడు త్యాగరాజు జీవితాన్ని బాపు, రమణ సారధ్యంలో నవత సినీ ఆర్ట్సువారు రమ్యంగా తెరకెక్కించుతున్నారు. (జనరంజకమయిన కొన్ని త్యాగరాజ కృతులను మనసుకు హత్తుకునే విధంగా సన్నివేశ రూపకల్పనచేసి 'త్యాగయ్య' చిత్రాన్ని రూపొందిస్తున్నారు.) త్యాగరాజ కృతులు వినని తెలుగువారు వుండరు. కానీ, ఏయే కృతులు ఏయే సందర్భాల్లో సృజించి గానం చేయబడ్డాయో అందరికీ తెలియదు. కె. వి. మహదేవన్ సంగీత సారధ్యంలో బాలు గానం చేసిన త్యాగరాజ కృతులు ప్రత్యేక ఆకర్షణగా వుండగల ఈ చిత్రం శ్రీరామనవమికి విడుదల కాబోతోంది.



ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు. ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ వడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ల లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివ రంగా వ్రాయండే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల వాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్సుపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పద్మ ''ప్రతు''లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

రాగబంధితులు

లేడీడాక్టర్ పద్మ ప్రెగ్నెంట్ అని చెప్పేసరికి, పద్మ చాలా గాభరా పడిపోయింది. సతీష్ చిరునవ్వుతో డాక్టరు బిల్లు యిచ్చేసి ఇంటికి తీసుకు వచ్చాడు. పద్మ రెండు చేతుల్తోను ముఖం కప్పుకుని ఏడ్వసాగింది.

''ఎందుకు పద్మా ఏడుస్తావ్. ఇప్పుడేం కొంప మునిగిందని. ఎలాగూ మనం పెండ్లిచేసుకోబోతున్నాం కదా. డాక్టరు చెప్పిన మందులు వాడు. అలా ఏడిస్తే నాకు చికాకేస్తుంది. ఏదీ నవ్వు'' అంటూ సతీష్ పద్మను బలవంతంగా నవ్వించాడు. ఆఫీసులో పనిచేస్తున్నా, రోడ్డుమీద నడుస్తున్నా పద్మకు భయంగానే వుండేది. అందరూ తనను నఖశిఖ పర్యంతం పరీక్షిస్తున్నారేమోనన్న భయం కలిగేది. ఇంతలో సతీష్ బొంబాయి కంపెనీ పనిమీద కేంప్ వెళ్లాల్సి వచ్చింది. మందులు తీసుకోమని, డాక్టరు దగ్గరకు రోజూ వెళ్లమని హెచ్చరించి మరీ వెళ్లిపోయాడు సతీష్.

సతీష్ లేకపోవటంతో పద్మకు మరేమీ తోచలేదు. ఎప్పుడూ ఆసక్తికరంగా చదివే పుస్తకాలు గూడా సవ్యంగా చదవలేకపోతున్నది. సతీష్ రాగానే వెంటనే ఎలాగయినా పెండ్లికి ఏర్పాట్లుచేయించాలి. ముహూర్తం కొన్ని రోజులు వ్యవధి వుంటే కోసం పసుపు కొమ్ము మంగళసూత్రమైన అతని చేతితో మెడలో కట్టించుకోవాలి. ఇవే పుస్తకం తెరిస్తే పద్మ చుట్టూ ముసురుకునే ఆలోచనలు.

ఒకనాటి సాయంకాలం ఇంజక్షన్ను, మందులు తీసుకుని ఇంటికి వచ్చిన పద్మ శరీరం నిండా మంటలు రేగాయి. కడుపులో రంపం పెట్టి కోస్తున్నట్లుగా బాధ. బాధతో పద్మ ఉంగిలు చుట్టుకుపోతోంది. ఎంతో బాధతో ఇంటికి తాళం వేసి ప్రయివేటు నర్సింగ్ హోమ్ దగ్గరకు చేరింది. మంటలు యింకా అక్కడక్కడ వున్నాయి. కడుపులో చెప్పలేని బాధ కెలికేస్తోంది. అంతే! స్పృహతప్పి పడిపోయింది.

''సారీ మిస్ పద్మా! నీకు ఎబార్షన్ అయింది. కొన్ని గంటలు కష్టపడ్డి నీ లైఫ్‌ను రక్షించగలిగాం'' అంటూ ఇంజక్షనిచ్చి వెళ్లిపోయింది. మాట విన్న పద్మ స్తబ్ధురాలైపోయింది. సతీష్ ప్రతిరూపం చిన్నా భిన్నమైపోయింది. తన మాతృత్వం మంట గలసిపోయింది. సతీష్ ఏమనుకుంటాడో అన్న భయం వేసింది. ఆఫీసుకు ఫోన్‌చేస్తే ఇంకా రాలేదని చెప్పాడు ఆఫీస్ బోయ్. రెండురోజుల తర్వాత నర్సింగ్ హోమ్‌నుండి ఇంటికి వచ్చేసింది పద్మ. లేడీడాక్టరు పద్మ భుజం తట్టి ''దీని గురించి అంత సీరియస్‌గా తీసుకోకు. పెద్ద ప్రమాదమేమీ లేదు. పిల్లలకేముంది. మామూలుగానే పుడతారు, పోతారు. నువ్వు మళ్లా కన్యగానే వుండటానికి మందులు, టానిక్కులు ఇవన్నీ యిస్తున్నాను. తీసికెళ్లి వాడు'' అంటూ సాగనంపింది.

పట్నంలోనూ, పల్లెలోనూ గల సాంఘిక జీవనానికి తేడా వుంది. పల్లెటూళ్లో ప్రతీవారి కష్టసుఖాలు ప్రతీవాళ్లకి కావాలి. పట్నంలో ఏ ఒక్కరి కష్టసుఖాలు ఏ ఒక్కరికీ అక్కర్లేదు.

పట్నం. జీవన ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఏ వొక్కరూ వచ్చి పద్మను పరామర్శించలేదు. ఇదీ వొకందుకు మంచిదే అయింది పద్మకు. ఒక గుమస్తా మాత్రం ఆఫీసు నుండి ఇంటికి వచ్చాడు. అతని పేరు మూర్తి. గొడ్డులా ఆఫీసులో కష్టపడి పనిచేస్తాడు. యువకుడే. సతీష్ ఎప్పుడూ అతన్ని తిడుతూవుంటాడు. అతని కళ్ళ మాత్రం ఎప్పుడూ కష్టాల్లో మునిగి తేలుతున్నంత దీనంగా వున్నాయి. అతను రెండు యాపిల్స్, బత్తాయిలు తెచ్చి యిచ్చాడు.

"మీకు అనారోగ్యంగా వుందని తెలిసి చూద్దామని వచ్చాను" అన్నాడు. పద్మ నీరసంగా నవ్వింది.

"ఇంత నీరసంగా వున్నారే! మీకు భోజనం ఎలా ?"

"ఫర్వాలేదండీ. ఎలాగో తంటాలు పడుతున్నాను" అంది.

"ఇంత నీరసంలోనూ ఎలా వంట చేసు కుంటున్నారు. మీ కభ్యంతరం లేకపోతే మా ఇంటి నుండి కారేజీ తెస్తాను" అన్నాడు ఆప్యాయంగా. పద్మమనస్సు అతనిపట్ల కృతజ్ఞతతో నిండిపోయింది.

"చాలా థాంక్సండీ. ఇప్పుడిప్పుడే నేను బాగా కోలుకుంటున్నాను. మన మేనేజరుగారు వచ్చారా?"

"లేదండీ. ఇవాళ రావాలి మరి. ఎందువల్ల రాలేదో తెలియదు" అన్నాడు. కాస్సేపు లోకాభిరామాయణం మాట్లాడిన తరువాత, మందులూ గట్రా తీసుకోమని హెచ్చరించి మరీ వెళ్ళిపోయాడు మూర్తి. తర్వాత వచ్చాడు సతీష్.


"సారీ పద్మా! జరిగిందంతా విన్నాను. లేడీ డాక్టరు చెప్పింది. మందులు, అవీ జాగ్రత్తగా వాడు. ఒక నెలరోజులు లీవు శాంక్షను చేస్తాను. పెండ్లికి ముహూర్తం గూడా పెట్టించాను. నీవు క్విక్‌గా తయారవ్వాలి, పెళ్ళికూతుర్లా. ఆ సొగసు, ఆ సోయగం అవన్నీ ఆ రోజుకల్లా పుంజుకోవాలి" అంటూ పద్మను దగ్గరకు తీసుకున్నాడు. పద్మ కళ్ళలో మరి కన్నీళ్ళు లేవు. అతని గుండెలమీద యేదో చల్లని ఆశ్రయం దొరికినట్లుగా సేదదీరింది.

అయితే అది చల్లని ఆశ్రయం కాదనీ, అది అగ్నిగుండమని, అందులో తను పడి కాలి సర్వ నాశనమైపోయానని నాలుగురోజుల తర్వాతగానీ తెలిసిరాలేదు. రెండు మూడురోజుల వరకూ రాకపోతే సతీష్ ఆఫీస్ పనుల వత్తిడిలో వున్నాడేమో ననుకుంది. మరి రెండురోజుల తర్వాత ఆఫీసుకు ఫోన్ చేస్తే, సతీష్ ఇంటికి వెళ్ళాడని చెప్పాడు, ఆఫీస్‌బోయ్.

ఆ సాయంకాలం ఇంటికి వెళ్ళింది. అక్కడ చూసిన దృశ్యానికి ఆమె నిశ్చేష్టురాలైంది. సతీష్, ఇంకో ఆంగ్లో ఇండియన్ గర్ల్ తాగుతూ అర్థ నగ్నంగా, అసభ్యకరంగా వొంటిమీద తెలివిలేకుండా డాన్సు చేస్తున్నారు. పద్మకు వొంటినిండా గొంగళి పురుగులు ప్రాకినట్లయింది. కోపంగా వంట కుర్రాడి దగ్గరకెళ్ళింది. వాడు గుడ్లు చిదగ్గొట్టి ఆమ్లెట్లు వేస్తున్నాడు.

"ఏమిట్రా ఈ దౌర్జన్యం" అడిగింది కోపంగా. వాడు పద్మవేపు చూసి చిత్రంగా నవ్వాడు.

"అంతే అది" నవ్వాడు.



"అంటే" రెచ్చిపోయింది.

"కొత్తగా బొంబాయి నుండి కొట్టుకొచ్చారు బాస్" అన్నాడు వ్యంగ్యంగా. వాడి మాటల్లో వ్యంగ్యం భరించలేకపోయింది. బెడ్‌రూమ్‌లోకి దారి తీసింది.

"చూడండి అమ్మగారు! ఇప్పుడారి జోలికి వెళ్ళకండి. ఆ బాబు కలాంటి పనులు అలవాటే. బట్టలు మార్చినట్లు మనుషుల్ని మారుస్తాడు. ఇప్పుడెళితే అవమానపడిపోతారు" అన్నాడు, పద్మ పరిస్థితిని చూసి జాలిపడి. పద్మ వాడి మాటను

అడియాసల క్షోభ

భవిష్యత్తు తీపికలలతో
నవజీవన ప్రాంగణంలోకి
అడుగిడిన ఓ నవవధువుకు
ఆశలు అడియాశలై
నుదుటి కుంకుమ చెరిగిపోతె
పెనుతుఫాను తాకిడికి
అల్లల్లాడే నావలాగ
సతమతమైపోయే ఆ యువతి
హృదయంలో అణువణువునా
రగిలే బాధ ఎవరికి తెలుసు?
ఏ ముత్తయిదువను చూసినా
తన లేమిని వారి కలిమిలో పోల్చుకుంటూ
భావోద్వేగాలను ఉద్రేకాలను
గుప్పెడు గుండెల్లో ఇముడ్చుకోలేక
జీవచ్ఛవంలా బ్రతుకుతూ
సమాజపు కట్టుబాట్లనే
మంటల్లో ఇరుక్కుపోయి
ఆ ఆవిర్ల సెగలో ఆహుతైపోయే
ఆ యువతి క్షోభ
ఎందుకు తెలుసుకోదు
ఈ సమాజం ? ఎందుకు
తెలుసుకోదు ?!

— కె. వి. సూర్యకుమారి

పెడచెవిని పెట్టింది. ఆదిశక్తిలా కోపంతో బెడ్‌రూమ్‌లోకి వెళ్ళింది. సతీష్ ముఖంలో కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు.

"ఏయ్! ఎందుకొచ్చావ్ నువ్వు?" మైకంలోనె అడిగాడు, లుంగీని చుట్టుకుంటూ.

"నేను ఎందుకొచ్చానా ? సతీష్, నీ భార్యను నేను. ఇది నా యిల్లు. ముందు దాన్ని పంపించేయ్" అంటూ గర్జించింది. బిగ్గరగా నవ్వాడు సతీష్.

"వాట్ ! ఇది నీ ఇల్లా? నీవు నా భార్యవా. ." పెంకులెగిరి పోయేటట్లు నవ్వాడు.

"అలాంటి పిచ్చి పిచ్చి ఆశలు పెట్టుకోకు. ప్లీజ్ గెటవుట్" అన్నాడు, కోపంగా. అతని మైకం సగం దిగిపోయింది.

"వాటీజ్ దట్ డార్లింగ్."

"షి ఈజ్ మై సర్వెంట్ మెయిడ్" అన్నాడు సతీష్ కప్పు వుమ్ముకుని చిన్న చిరునవ్వు నవ్వుతూ.

"దట్సాల్ రైట్. వాట్ ఈజ్ షి స్పీకింగ్."

"నథింగ్" అన్నాడు మరొక పెగ్గు విస్కీ కప్పులో పోసుకుంటూ.

"హి ఈజ్ మై హజ్బెండ్. డోన్టాక్. ఫస్ట్ యు గెటవుట్" అంటూ కోపంగా అరచింది పద్మ. ఆ దొరసాని తెల్లబోయింది.

సతీష్‌వేపు ఎగాదిగా చూసింది. సతీష్ కొంచెం సర్దుకున్నాడు.

"నథింగ్ టు వర్రీ. షి ఈజ్ మేడ్ ఆఫ్ మీ. డోన్ట్ టేకిట్ సీరియస్" అంటూ పద్మను మెడబట్టి బయటకు గెంటాడు. పద్మ నిస్సహాయురాలైపోయింది. పెనుగులాడింది.

సతీష్ ఉగ్రుడయిపోయాడు.

"జాగ్రత్త! పిచ్చి పిచ్చి వేషాలేసావంటే పోలీసుల్ని పిలుస్తాను. జైల్లో పెట్టిస్తాను. నువ్వు నాకు భార్యవా ? ఎంతమందితో పోయావో! ఇంకెప్పుడు ఇటువేపు రాకు" అన్నాడు, ఆయాసంతో రొగర్చుకుంటూ. అసలే అనారోగ్యంతో బాధపడు తున్నదేమో ఆ పెనుగులాటలో మోచేతులు గోడకు




Cadbury's
Chocolate
Eclairs
Cadbury's
Chocolate
Eclairs
Cadbury's
Chocolate
Eclairs

రాసుకుపోయాయి. పల్చటి చర్మం చిట్లి రక్తం కారుతోంది. గాజులు రెండు మూడు చిట్లి చిలమండలకు గుచ్చుకున్నాయి.

అతని దారివేరని, ఇంతకాలం అతను పయోముఖ విషకుంభమని తెలుసుకోలేకపోయింది. నిజమే అతనన్నది. తన మెళ్లో తాళి కట్టాడా అతను? ఏమి సాక్ష్యం వుంది తన దగ్గర. ఇదంతా రట్టు చేసి రచ్చకెక్కించినంత మాత్రాన అతను తనని యేలుకుంటాడని నమ్మకం యేమిటి? తన బ్రతుకు నవ్వులపాలై నాశనమవుటకన్న యింకొకటి యేమీ కన్పించలేదు. తన భవిష్య జీవనంలో ఆ యింటిమీద పెట్టుకున్న ఖరీదయిన ఆశలు గాలిమేడలని, ఆ ఇంట్లోని వ్యక్తిలో తను నమ్మిన నిజాయితీకాక, స్త్రీని భోగవస్తువుగా చూసే మనస్తత్వం గల నీచత్వం వుందని తెలిసిన తరువాత, ఆ యింటికి దూరమై తన ఇంటివేపు తిరిగిపోయింది. లేడీడాక్టరన్న మాటల్నిబట్టి చూస్తే ఎబార్షన్ గూడా సతీష్ చేయించి వుంటాడన్న నమ్మకం కలిగింది. మొదలు నరికిన చెట్టులా కూలిపోయింది. మర్నాడుదయం పది గంటలయ్యేసరికి ఆఫీసు మెసెంజరు కవరు, డబ్బు తీసుకువచ్చాడు. ఆతృతగా కవరు విప్పి చూసింది. అది పద్మను వుద్యోగంనుండి తీసేసి నట్లుగా, అప్పటివరకూ శలవు జీతంతోసహా చెల్లిస్తున్నట్లు ఆర్డరు. క్రింద సతీష్ సంతకం వుంది. కళ్లు చీకట్లు కమ్మాయి. తీసుకున్న కాగితం కాలసర్పంలా ఆమెను కాటు వేస్తున్నట్లని పించింది. డబ్బు తీసుకున్నట్లుగా సంతకం పెట్టింది. భగవంతుడు ఇదిగూడా తన మంచికే చేసాడనుకుంది. లేకపోతే ఆ చీడపురుగు దగ్గర తను పని చేయగలదా?! వాడి సాన్నిధ్యం తను సహించ గలదా! కానీ ముందు భవిష్యత్తు ఎలా? జీవితంలో చిత్తుగా వోడిపోయింది. జీవనమార్గం కూడా తీసివేయబడ్డది. ఆ పూట అన్నం గూడా తినలేదు. సాయంకాలం ఏడు గంటలయినా లైటు వెయ్యాలని పించలేదు. మూర్తి వచ్చి లైటు వేసాడు. ఆ వెలుగుతో కానీ చైతన్యం రాలేదు పద్మకు.

"ఆదేమిటి అలా కూర్చున్నారు. మళ్లా వొంట్లోబాగాలేదా?" అన్నాడు కూర్చుంటూ. అతని చేతిలో బత్తాయిలు మూడు, ప్లేటు ప్రక్కన వుంచాడు.

"బాగానే వుందండి" అంది సర్దుకుని కూర్చుంటూ.

"మీ పరిస్థితి చూస్తే భోజనం చేసినట్లు గూడా కన్పించలేదు. కొన్ని సందర్భాలలో అలాగే అన్పిస్తుంది. ఇవాళ మిమ్మల్ని మేనేజరు వుద్యోగంలో నుండి తీయించేసాడు, అంటే చాలా బాధపడ్డాను. నేనే కాదు ఆఫీసులో చాలామంది బాధపడ్డాం. ఇలా యెంతమందో వీడి దారుణానికి బలైపోయారు..."

"తెలిసే మీరంతా నాకెందుకు చెప్పలేదండి మూర్తిగారూ?" అంది దీనంగా.

"ఏం చెప్పమంటారు పద్మగారు. యువ రక్తంలో ఆరాధనా భావం యెక్కువ. అనుభవంతో, జ్ఞానంతో దూరంగా ఆలోచించగలిగినపుడే కొంత ఆపదలనుండి తప్పించుకోగలుగుతారు. మీకు అతని చరిత్ర చెప్పేమనుకోండి. మీరు నమ్మకపోవచ్చు. మాధ్యమిక తరగతి కన్నెల కలలు, వాటిని యెలాగైనా నెరవేర్చుకోవాలన్న తపన నాకు తెలుసు. అతన్ని మోసగాడని చెప్పామనుకోండి మీరు నమ్మరు. పైగా ఈ విషయం మీరు ఆయనతో చెబితే మధ్య మేమంతా చెడ్డయిపోతాం. మా ఉద్యోగాలు తీయకపోయినా ఇంకోలా సాధించగలడు. ఏమో అతను మిమ్మల్ని చూసిన తర్వాత భార్యగా హృదయ పూర్వకంగా స్వీకరించ దలుచుకున్నాడేమో! యెలా వూహించగలం ఇవన్నీ" అన్నాడు.

"అవును లెండి. ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. నా జీవితంలో ఇలా రాసిపెట్టివుంది కాబోలు. అలాగే జరిగింది" అంది గాద్గదికంగా.

"అలాగనకండి పద్మగారూ! మనిషి, నిరాశ నిస్పృహ వంటి వలల్లో చిక్కుకుంటే అవి కబళించేస్తాయి. అందులో మనిషి పీల్చి పిప్పి చేయబడతాడు. కానీ జీవితంలో బ్రతకడం నేర్చుకోవాలి. తగిలినది ఎంత పెద్ద గాయమైన, ఎంత నష్టపోయినా మనం కొంత అవన్నీ మర్చి పోవడానికి ప్రయత్నించాలి. జీవి జీవించడానికే పుట్టింది, మరణించడానికి మాత్రం కాదు. మోడువారిన మ్రాను వొకనాటి కయినా చిగుళ్లు వేయక తప్పదు. ఆ కాలం కోసం ఆ నవ వసంతం జీవితంలో తొంగి చూసే శుభక్షణం కోసం నడిపించు కోవాలి" అన్నాడు మూర్తి బత్తాయి పండు వొలిచి తొనలు ఆమె చేతికిస్తూ.

పద్మ అందుకుని ప్లేటు మీద పెట్టేయబోయింది.

"కాదు. మీరు తినండి. మీ అన్నయ్యే ఇస్తే తినడం మానేస్తారా?"

అమృత తుల్యంలా వున్నాయి బత్తాయి తొనలు. అంతకన్నా తియ్యగా వున్నాయి మూర్తి మాటలు.

"నా కింతవరకూ జీవితంలో ఇంతమంచి సలహాలు ఇచ్చిన అమృతమూర్తి మీరొక్కరేనండి. ఎన్నో ఆలోచనలతో జీవితం ఆవలి వొడ్డుకు చేరిపోదామనుకున్న నా జీవన జ్యోతిలో అమృతం పోసి వెలిగించారు. ఆశకోసం, ఆ రోజు కోసం బ్రతుకుతాను" అంది పద్మ దృఢంగా. ఇంట్లోకి వెళ్లి స్టౌ వెలిగించి కాఫీసెట్టి యిచ్చింది. మూర్తి పద్మ ముందు రెండు పుస్తకాలు పడేసి "మీరుద్యోగం గురించి పెద్దగ శ్రమపడక్కర్లేదు. పాత అనుభవం వుంది కాబట్టి, అందులో మన కంపెనీకి మంచి పేరువుంది కాబట్టి తప్పకుండా వుద్యోగం దొరుకుతుంది. నిరుత్సాహ పడకుండా అప్లికేషన్లు మాత్రం పెట్టండి" అంటూ లేచాడు ఇంటికి వెళ్లబోతూ. మూర్తి కాళ్లకు నమస్కారం పెట్టాలనిపించింది పద్మకు. తర్వాత పెద్దమ్మ తీర్థయాత్రల నుండి వచ్చినా, జరిగింది ఏమీ చెప్పలేదు. అలా కొంతకాలానికి కన్నెకలలు ధ్వంసమయిన పద్మ.మరో వుద్యోగం సంపాదించుకొని గత జీవితాన్ని మర్చిపోవడానికి ప్రయత్నిస్తూ బ్రతుకుతోంది.

(ఇంకా వుంది)

"టెక్నికల్" భాష

పిక్చర్ పూర్తయినా ఒక నిర్మాత డబ్బు ఇవ్వకపోయేసరికి ఒక్కో సాంకేతిక నిపుణుడూ ఎలా మాట్లాడుకుంటున్నారంటే —

రచయిత : ఎప్పుడడిగినా ఏరియాల అమ్మకం కానివయ్యా — అంటూ ఒకటే పాట. ఛీ — ఛీ... ఇలాంటి 'ట్రీట్‌మెంట్' ఎక్కడా ఎరుగను. రేపే పైసా పైసా తేల్చేయమంటూ ఓ ఫూల్మైన డైలాగ్ పడేస్తాను.

ఛాయాగ్రాహకుడు : ప్రొడ్యూసర్ ఇంటికి ఫోన్‌చేసి, ఆయన ఉన్నారా అని ఎప్పుడడిగినా 'నెగిటివ్' రిప్లయి ఇస్తోంది ఓ 'బేబీ' — నేరులో ఆ 'బ్రూట్' కనిపిస్తే చాలు — ముఖం 70 ఎం. ఎం.లా వాచిపోయేలా చీవాట్లు పెట్టేస్తాను.

సంగీత దర్శకుడు : నా సంగతి తెలియదల్లే ఉంది. రేపు సాయంత్రంలోగా నా బాకీ పైసలతో సహా చెల్లించకపోతే — ఆయన బుర్రమీద డ్రమ్స్ వాయించేస్తానంతే.

ఎడిటర్ : నా డబ్బు సంగతి ఇటో అటో తేల్చేయమని కత్తిరించినట్లు అడిగేస్తాను మరి.

మేకప్‌మన్ : నలుగురి ముందు ముఖానికి నల్లరంగు పూస్తేగాని, పేమెంట్ ఇచ్చేలా లేదు.

స్టంట్ మాస్టర్ : డబ్బివ్వడానికి మళ్ళీ ఏవైనా డూప్ మాటలాడాడో — నేను ఊరుకునేది లేదు.

డాన్స్ మాస్టర్ : రేపు సాయంత్రం వరకు ఓపిక పడ్తాను. ఆ తర్వాత అతన్ని తధికిణతోం ఆడించేస్తాను.

కాస్ట్యూమర్ : అసలే నాకు కోపమెక్కువ. ఆయన చొక్కా, కండువా పట్టుకొని, వసూలు చేసేస్తానంతే.

డైరెక్టర్ : ముందు మర్యాదగా అడిగి చూస్తాను. ఇస్తేనా సరే — లేకపోతే, క్లయ్‌మాక్స్‌కు తీసుకెళ్లిపోతాను చూస్తూండండి.



'రాణీకాసుల రంగమ్మ'లో జయమాలిని & జయమాలిని

ప్రణయగీతంలో ప్రళయగాత్రం!

మనశ్శాంతి లేని డాక్టర్ వాణి (సుజాత) ప్రశాంతమైన ఓ పల్లెసీమకెళ్ళి శేషజీవితాన్ని గడపాలని బయలుదేరింది. ఎన్నో పల్లెలు చూశాక ఓ కుగ్రామం ఆమెను ఆకర్షించింది. పొలాలవద్ద లక్ష్మి (సత్యకళ) అనే కొంటెపిల్ల కనిపించింది.

"చెల్లెమ్మా!" మృదువుగా పిలిచింది వాణి.

"చె.. ల్లె ..మ్మా! అక్కయ్యలెవరూ నాకు లేరే!" విస్మయుంగా చూసింది లక్ష్మి.

"నిన్ను చూడ్డంతోనే అలా పిలవాలని పించింది."

"అలాగా? ఏ ఊరినుంచి ఊడిపడ్డావ్?"

"పట్నం నుంచి ఊళ్ళోకి వెళ్ళాలి. ఏ దారిన వెళ్ళమంటావ్?"

"వెళ్ళటానికి తొంభై దార్లున్నాయ్. ఏ దారినైనా వెళ్ళొచ్చు."

"ఏమిటమ్మా అలా అంటున్నావ్? పల్లెటూరి పడుచులు ఎంతో మర్యాదగా మాట్లాడతారని విన్నాను."

"లేదులే! నేను కొంచెం నోటి దురుసు మనిషిని... అవునూ – ఎవరింటికి? ఏ పనిమీద? ఎన్నాళ్ళుండాలి?"

"శాశ్వతంగా ఉండడానికి ఓ జాగా చూసుకోవాలని వస్తున్నాను"

"శాశ్వతంగా ఉండాలనా? ఇక్కడ్నుంచి ఎడం పక్కగా వెళ్ళు. అక్కడ నీ కోరిక తప్పకుండా నెరవేరుతుంది," అంటూ లక్ష్మి చెయ్యి చూపించింది.

"థాంక్యూ!"

"టెంకాయలా! అక్కడ దొరుకుతాయిలే వెళ్ళు!" నవ్వుకుంటూ వెళ్ళిపోయింది లక్ష్మి. ఆమె చూపినవైపుగా వెళ్తే వాణికి స్మశానం కనిపించి తెల్లబోయింది.

డైరెక్టర్ పి. సాంబశివరావు తదుపరి షాట్ గురించి చెప్తూ, "ఇంతలో 'ఎవరు నువ్వు? అంటూ ప్రళయ భయంకరమైన కంఠం హఠాత్తుగా వినిపిస్తుంది. ఓ సమాధి చాటునుండి ఒక ఆజానుబాహుడు లేచి, భీకరంగా ఆమె ముందు నిలబడ్తాడు. పల్లెసీమలో ప్రశాంతంగా జీవించాలని బయలుదేరివచ్చిన బస్తీ డాక్టరమ్మకు ఆ పల్లెలో చిత్ర విచిత్రమైన సంఘటనలు కలవరపరుస్తాయి,' అని వివరించారు.

డి. వి. ఎస్. రాజా నిర్మించే డి. వి. ఎస్ ప్రొడక్షన్స్ "ప్రణయగీతం"లో చంద్రమోహన్ నూతన్‌ప్రసాద్, గుమ్మడి, భీమరాజు, మురుగన్ బేబీ కాంచన ఇతర పాత్రధారులు

సినిమా

—జి. వి. జి.



'గడసరి అత్త సొగసరి కోడలు'లో ఒక దృశ్యం

సినిమా

ప్రణయగీతంలో అగ్నిగుండం

ఆలయం బయట క్రిక్కిరిసిన జనం. చినబాబు (చంద్రమోహన్) పసుపుపంచ కట్టుకొని, మెళ్ళో పూలదండ వేసుకుని, నిప్పులగుండం వద్ద ముక్కాలిపీటమీద కూర్చొని ఉన్నాడు. బాజా భజంత్రీలు మ్రోగుతున్నాయి ... "రండి, చినబాబుగారూ! దేవుణ్ణి తలచుకుంటూ, నిప్పుల గుండం తొక్కండి," అన్నాడు పూజారి.

చినబాబు కాళ్ళను ప్రెసిడెంట్ (గుమ్మడి) కడిగాక, కొబ్బరికాయ కొట్టాడు. చినబాబు లేచి నిప్పులగుండం దగ్గరికి వచ్చాడు. చేటలతో, విసనకర్రలతో జనం విసురుతూంటే, నిప్పుల గుండంలోని నిప్పులు కణకణమండుతున్నాయి. ఇంతలో డాక్టరమ్మ (సుజాత) పరుగున వచ్చింది. "ఆగండి! ఏమిటిదంతా? మీరంతా ఉండీ కూడా ఇంత ..." అంటూ ప్రెసిడెంట్ వంక చూసింది.

"మొక్కుకున్నాక తొక్కొద్దని అంటే ఎలా అమ్మా?"

"నా బిడ్డ గురించి చినబాబుగారు అంత సాహసం చేస్తుంటే, నా మనస్సు విలవిల్లాడిపోతూ ఉంది. నా బిడ్డ మూలంగా ఒక అమాయక జీవితం నిప్పులగుండానికి ఆహుతవడనికి వీల్లేదు. దయతో నా మాట వినండి. ఈ పని విరమింపజేయండి."

"అనుకున్న మొక్కులు చెల్లించకపోతే మళ్ళీ నీ బిడ్డకు — "

"నా బిడ్డ ప్రాణాలు పోయినా దిగమింగుకో గలను. దేవుని దయ అలా ఉందని సరిపెట్టుకో గలను. కాని, ఈ నింద మాత్రం భరించలేను."

"అమ్మా, భయపడకమ్మా! మా ఊరి దేవుడు చాలా మహాత్యం గల దేవుడు. ఇంతవరకూ ఎంతో మంది ఆ విధంగా మొక్కుకున్నారు. నిష్ఠతో నిప్పులగుండం తొక్కారు. ఎవ్వరికీ ఏమీ కాలేదు."

ఇంతలో పూజారి "రండి, బాబూ, ముహూర్తం మించిపోతోంది," అంటూ తొందర చేశాడు.

బాజాల కోలాహలం తీవ్రస్థాయిని అందుకుంది. జనం వీర నినాదాలు చేయసాగారు. ప్రెసిడెంటు, డాక్టరమ్మ ఆందోళనగా చూస్తుండగా చినబాబు చివాలున నిప్పులగుండంలో పాదం మోపాడు.

అతిత్వరలో విడుదలయ్యే డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ "ప్రణయగీతం" చిత్రాన్ని పి. సాంబశివరావు దర్శకత్వంలో డి. వి. ఎస్. రాజు నిర్మించారు.

యు. వి. బాబు దర్శకత్వంలో రెండు చిత్రాలు


"బందర పిచ్చోడు" అనే చిత్రాన్ని విజయశాలిని ఆర్ట్ ఫిలిమ్స్ పతాకంలో ఎల్. వి. కృష్ణారెడ్డి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 28న తొలి గీతం రికార్డయింది. ఆర్. పద్మరాజన్ కథ, స్క్రీన్‌ప్లే రాశారు. కృష్ణప్రియ, సుబ్బరాజు నూతన నాయికా నాయకులు. వేమూరి ప్రభాకర్ నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు.

సంగీత దర్శకుడు పార్థసారథి, గీత రచయితలు భావశ్రీ, గోవింద కృష్ణమూర్తి, గాయనీ గాయకులు రమణి, కౌసల్య, లతారాణి, ఎం. ఎం. ఆనందకుమార్, కృష్ణలను కూడా యు. వి. బాబు పరిచయం చేస్తున్నారు.

దాట్ల సూర్యనారాయణరాజు సమర్పించే "మరో రాముడు రావాలి" అనే హరిశరణ్ మూవీస్ చిత్రానికి శ్యామలా వెంకట్రావు నిర్మాత. సుబ్బరాజు, మహేంద్ర, వేమూరి కుమార్, కొత్త విలన్ గిరీష్ చౌదరి, కొత్త నర్తకి సీలిమానాయుడు పాల్గొంటారు. ఆర్.వి.కె. గాంధి కథ – మాటలు, చిత్రకథను యు. వి. బాబు రాశారు. ఈ రెండు చిత్రాలకూ పార్థసారథి సంగీతం, ఇందు ఛాయ, దిలీప్‌సింగ్ శిల్పం, అంకిరెడ్డి కూర్పు నిర్వహిస్తారు.

'మౌనగీతం'లో సుహాసిని, శరత్‌బాబు




దేవి ఫిలిం ప్రొడక్షన్స్
తిరుగులేని మనిషి
-ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత
కె.దేవివరప్రసాద్ B.E.,
దర్శకత్వం
కె.రాఘవేంద్రరావు B.A.,
నిర్వహణ: లీలాప్రసాద్ (బాబ్జి)
సంగీతం: కె.వి.మహదేవన్ కెమెరా: కె.యస్.ప్రకాష్
విజయా రిలీజ్



'రామదండు' లో
సరిత, మురళీమోహన్

సినిమా

'తిరుగులేని మనిషి' లో
చిరంజీవి, రామారావు



భలే కాపురంలో సినిమా లాంటి కథ

"హలో ! పేరు పొందిన సినిమా రచయితను రప్పించుకున్నావ్. అదృష్టవంతురాలివే ! నీ పేరు ఏమిటి, పాపా ?" అడిగాడు కవి (సాక్షి రంగారావు).

"ఏ పేరు చెప్పమంటారు ? పుట్టినప్పటి పేరా, పెట్టుకున్న పేరా ?" అంది కమల (జయసుధ).

"పుట్టినప్పుడు పెట్టుకున్న పేరు ?"

"కమల."

"అద్భుతం కుసుమ కోమల సాదృశమైన రూపలావణ్యానికి అనుగుణమైన నామధేయం."

"అంటే ?"

"అర్థాలు అడక్కు. రాసుకుపోవటమే మా పని. అర్థం చేసుకోవడం ప్రేక్షకుడి పని."

"ఏమండీ ..."

"నా పేరు మేక ... మేక అంటే, మేధస్సున్న కవి. అంతా. ప్రేమగా మేక అంటారు."

"మేకగారూ, సినిమాకి కథ రాయాలంటే ఏం కావాలి ?"

"ఇంకున్న పెన్ను. చిరిగిపోని కాగితం."

"ఓ చిరిగిపోయిన జీవితంమీద రాయగలరా?"

"జీవితంమీద రాయలేనుగాని, కాగితంమీద జీవితం గురించి రాస్తాను."

"అయితే, నేను కథ చెప్తాను సినిమాకి కథ తయారుచేసి అమ్మేయండి."

"చెప్పు. ప్లాట్ చెప్పి, రెండు ఇంగ్లీషు నవల్స్ కొనిచ్చి, ఊళ్ళో ఆడుతున్న సినిమాలు చూపించి - హోటల్లో రూమ్ తీసుకో. సినిమా కథ తయారు చేస్తాను."

"అవేమీ అక్కర్లేకుండానే నే చెప్పిన కథ విని రాసుకోగలరు మీరు. చెప్తా వినండి ... ఊరి పేరు —"

"రామాపురం. మా సినిమాల్లో ఊరేదైనా పేరదే."

"అదే ... ఆ ఊళ్ళో ఓ అమ్మాయి."


"అమ్మాయంటే కుదరదు. ఆర్టిస్టు పేరుతో సహా చెప్తేగాని అర్థంకాదు వాణిశ్రీలా ఉంటుందా ?"

"అలాగే అనుకోండి. ఆ వాణిశ్రీకి మంజుల్లాంటి ఓ చెల్లెలు. వాణిశ్రీని ఓ గిరిబాబు లాంటి వ్యక్తి బలాత్కరించబోయి చంపేశాడు. అది మంజుల చూసి పోలీసులతో చెప్పింది కొన్నేళ్ళ తర్వాత జైలునుంచి విడుదలైన గిరిబాబు, మంజులను వెతుక్కుంటూ వచ్చి, మోసపుచ్చి ఆమెను వ్యభిచారపు కొంపలో అమ్మి వెళ్ళిపోయాడు ..." అంటూ కమల తన కథ వినిపించేసరికి సినీకవి కలంలో సిరా అయిపోయి, అతగాడి కళ్ళు చెమ్మగిల్లాయి.

ఎన్. గోపాలకృష్ణ, బి. ఎస్ పి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పదిరీళ్ళకు పైగా తయారైన జాన్ పాక్ ఇంటర్నేషనల్ వారి "భలే కాపురం" చిత్రానికి జి. అప్పారావు, ఎస్. తాజుద్దీన్ నిర్మాతలు. జంధ్యాల రచయిత. మహదేవన్ సంగీత దర్శకుడు. ఆర్. మధుసూదన్ ఛాయాగ్రాహకుడు



ప్రకృతి కానుక ప్రతి ఒక్కరికి.
కోమల,యవ్వన ఛాయ
సర్వాంగాలకి
పోర్చుగీస్‌లో వేప పేరు మార్గోసా. వివిధ రూపాల్లో వేప దేహానికి, చర్మానికి చేసే విశేషమైన మేలుకు తిరుగులేదు. అందుకనే తరతరాలుగా వేప అన్న అంత ఆదరణ.
మార్గో సబ్బు ఒక్కటిలోనే అధిక భాగం వేపనూనె వుంది. శుద్ధమైన, సహజసిద్ధమైన మార్గో సబ్బు శరీరాన్ని పరిశుభ్రంగా నుంచి అంగాలన్నిటి చర్మాన్ని సంరక్షిస్తుంది.
ప్రకృతికి తరలండి. మార్గోతో స్నానం చెయ్యండి. మీరు ప్రతిసారి స్నానం చేసేక మీ శరీరమంతా పరిశుభ్రంగా, తాజాగా, మెరుస్తూ వుంటుంది.
శరీరమంతా పరిశుభ్రం
తల్లిలా చేసే సంరక్షణ
Margo
HERBAL TOILET SOAP
మార్గో—స్వచ్ఛమైన



'ఇల్లాలు'లో శోభన్‌బాబు, శ్రీదేవి

సినిమా

దర్శకత్వంలో సుజాత పిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో భూమిచిత్ర నిర్మించిన ఈ చిత్రంలో చిరంజీవి, సత్యేంద్రకుమార్, పి. ఎల్. నారాయణ, రాళ్ళపల్లి, వంకాయల, హరిబాబు, రజని, జానకి, రాజేశ్వరి, జయశ్రీ నటించారు. ఆత్రేయ గీతాలు, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, ఎస్. వెంకటరత్నం కూర్పు, రఘునాథరెడ్డి ఛాయ తెరవెనుక హంగులు

శ్రీ ఆంజనేయ చరిత్ర

ఆంజనేయస్వామిగా అర్జా జనార్ధనరావు, శ్రీరాముడుగా రవి, సీతగా రోజారమణి, లక్ష్మణుడుగా హరి, భీముడుగా భీమరాజు, మండోదరిగా వెన్నిరాడై నిర్మల, నర్తకీమణులుగా జ్యోతిలక్ష్మి, జయమాలిని, హలం, లీల పాల్గొన్న శబరి ఆర్ట్ పిక్చర్స్ "శ్రీ ఆంజనేయ చరిత్ర" చిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చేయదలచినట్లు చెప్పారు నిర్మాత సామ్రాజ్యలక్ష్మి. మాటలు, పాటలు వేటూరిరాశారు. జె. వి. రాఘవులు సంగీతం, రవికాంత్ నగాయిచ్ తాంత్రిక ఛాయాగ్రహణంతో రంగా శిల్ప దర్శకత్వం, చిత్ర దర్శకత్వం నిర్వహించారు

సత్య చిత్రవారి చిత్రంలో జె. వి. సోమయాజులు

"ఇన్ సాఫ్ క తరాజు" హిందీ హిట్ చిత్రం ఆధారంగా బాపు దర్శకత్వం, ముళ్ళపూడి వెంకటరమణ రచనలతో తయారయ్యే చిత్రంలో మాధవి, దేవి, భానుచందర్, రాజా ప్రత్యేక పాత్రలో సోమయాజులు గెస్ట్‌గా నటిస్తారు. క్లిష్టమైన రెండు పాత్రలను జగ్గయ్య, జానకి నిర్వహిస్తారు సంగీతం. కె. వి. మహదేవన్. ఛాయ · భాస్కరరావు శిల్పం : ఎస్. కృష్ణారావు కూర్పు. జగదీశ్ "మార్చి 10 నుంచి 15 వరకు మొదటి షెడ్యూల్ మార్చి 25 నుంచి ఏప్రిల్ నెలాఖరు వరకు జరిగే రెండవ షెడ్యూల్‌తో చిత్రం పూర్తవుతుంది మే లో విడుదల చేస్తాం," అని నిర్మాతలు సత్యనారాయణ, సూర్యనారాయణ తెలియజేశారు.


సీతాదేవి త్వరలో విడుదల

"వాల్మీకి సృష్టించిన సీత కేవలం ఒక పాత్ర కాదు; పరిపూర్ణత. ఆమె కేవలం ఒక కాలానికి, ఒక దేశానికి చెందిన స్త్రీ కాదు. విశ్వజనీనం అయిన పరిపూర్ణ స్త్రీత్వానికి స్వచ్ఛం అయిన అద్దం. మహిళాలోకానికి ఆ పాత్ర ఒక పవిత్ర అర్థం; సజీవ వికాసం... నాటి రాముడు ఒక చాకలాడు తాగుడు మైకంలో అన్న చిన్న మాట కోసం భార్యకు అగ్ని పరీక్ష పెడితే, అతని సంతతిలో పుట్టిన నేటిపురుష పుంగవులు భార్యలకు జీవితమంతా నరకం కలిగిస్తున్నారు. కాలం సంప్రదాయాలు ఎన్ని మారినా— భార్యల్ని చూడటంలో మగాళ్ళ దృక్పథం మారడం లేదు. అనాదిగా భార్యను సంఘంలోని అబద్ధపు హోదాకోసం, సోషల్ హిపోక్రసీ కోసం బలి చేస్తున్నాడు. సంఘంలో నలుగురూ ఏమనుకుంటున్నారనే వికృతపు కళ్ళద్దాలతో తప్ప ఆమెను చూడలేకపోతున్నాడు. దాన్ని అదేమని నాటి శ్రీరామచంద్రుడినుంచి నేటి ఇన్‌స్పెక్టర్ చక్రపాణి సీతాదేవి దాకా ఎవరూ అడగడం లేదు. అలాగని మా చిత్రం రామాయణానికి సోషలైజ్డ్ కాదు; ఇది కేవలం సీత పాత్రకు, ఆమె వ్యక్తిత్వానికి, ఆమె అనుభవించిన నాటి పరిస్థితులకు — సాంఘిక కాలంలో సీతల పరిస్థితులకు మధ్య బేరీజు వెయ్యడమే. స్త్రీలోకంలో చైతన్యం, విప్లవం కలిగిస్తూ స్త్రీలో ఆత్మ విశ్వాసం పెంపొందించే మా 'సీతాదేవి' పాత్ర ఆంధ్ర మహిళామణులకు ఉత్సాహం కలిగిస్తుంది. నిత్యజీవితంలో ప్రతి స్త్రీకి ఎదురయ్యే సమాజపు ఇబ్బందుల్ని ఎదుర్కొని ఎలాధైర్యంగా ఉండాలో చెప్పే 'సీతాదేవి' పాత్ర సుజాత నటజీవితంలో మరో మైలురాయి," అని వివరించారు ఈరంకిశర్మ. ఈయన స్క్రీన్‌ప్లే,




'ఇలే స్వర్గం'లో మమత, మాధవి


ఇల్లాలు
భర్తకు ప్రేమమూర్తి!
బిడ్డకు మాతృమూర్తి!!
సృష్టికే దేవతామూర్తి!!!
చూడండి!
ఎ. పూర్ణచంద్ర రావు
సమర్పించు
బాబు ఆర్ట్స్
ఇల్లాలు
కలర్
దర్శకత్వం
తాతినేని రామారావు
నిర్మాత
జి. బాబు B.Sc.
సంగీతం: చక్రవర్తి
SREE PUBS
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర



భారత దేశంలోని అత్యంత ఆదునికమైన టెక్స్‌టైల్ మిలు వారి ఉత్పాదన.


విమల్ సూటింగ్స్ తమ సృష్టికర్త–భారత దేశంలోని
అత్యంత ఆధునికమైన టెక్స్‌టైల్ మిల్లు–
రిలయన్స్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
వారిని మీకు సగర్వంగా పరిచయం చేస్తోంది.
నేతకు ఉపయోగించే దారం నుంచి, చిట్ట చివరి 'ఫినిష్'
వరకు, అత్యంత ఆధునికమైన మెషీనులు,
ఉన్నతమైన మానవ మేధస్సుల మేలి కలయిక.
అందుకే ఒక్క విమల్ సూటింగ్స్ మాత్రమే
'అద్వితీయ విమల్' సూటింగ్స్‌గా ప్రసిద్ధిగొన్నాయి.
VIMAL ®
A RELIANCE PRODUCT
సూటింగ్స్



'జీవిత రథం'లో రతి

సినిమా

మా పెళ్ళి కథలో మందులేని మనిషి

లింగమూర్తి (అల్లు రామలింగయ్య)సీరియస్‌గా అటు ఇటు తిరుగుతూంటే, అతని వెనుక నౌఖరు అప్పుడు కూడా తిరగసాగాడు. అది చూసి కాంతమ్మ (ఝాన్సి) ''ఒరేయ్! ఎందుకురా అలా ఆయన వెనకాల తోకలాగ తిరుగుతున్నావ్ ?'' అంది.

''ఏమోనండి...అయ్యగారు తిరుగుతూంటే నేనూ తిరుగుతున్నాను,'' అన్నాడు అప్పుడు.

దాంతో కాంతమ్మకు చిర్రెత్తింది ''మీరెందుకండీ అలా కాలు కాలిన పిల్లిలా తిరుగుతున్నారు?'' అని భర్తను అడిగింది.

''కాలు కాలిన పిల్లిలా కాదు; మందులేని మనిషిలాగ తిరుగుతున్నాను రోజూ నాకు ఎన్ని గంటలకి మందు ఇస్తానని చెప్పేదు ? తొమ్మిది గంటలయ్యేసరికి నా క్వార్టర్ నాకు రావాలిగా ? ఏదీ నా క్వార్టర్ ఏదీ ?'' ఏచార్లు చేస్తూనే మొత్తుకున్నాడు లింగమూర్తి.

''మీ మందు మండిపోనూ వేణూ ఇవ్వాళ ఆఫీసుకి కూడా వెళ్లకుండా మేడమీద గదిలో రాసుకుంటున్నాడండి! ఏమండీ, మన అమ్మాయికి ఆ వేణూ ఎంత అభిమాన రచయిత అయినా – రేపో మాపో పెళ్ళి కావల్సిన పిల్ల కదా ? ఇరవైనాల్గుగంటలూ అతని దగ్గరే కూర్చుంటే ఏం బావుంటుంది చెప్పండి. మీరోసారి వెళ్లి గట్టిగా మందలించండి.''

భార్య హెచ్చరికతో లింగమూర్తి రక్కున ఆగాడు. మందు సంగతి మరచి, ''నువ్వేం కంగారు పడకు ఆ సంగతేదో నేను వెళ్లి తేల్చిపారేస్తాను,'' అంటూ సీరియస్‌గా మేడమీదికి పరుగుతీశాడు

కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డాక్టర్ టి కె యం. ఛటర్జీ నిర్మించే రావ్స్ క్యాన్స్ ఆర్ట్స్ క్రియేషన్స్ ''మా పెళ్ళి కథ''లో మురళీమోహన్, శ్రీధర్, విజయశాంతి, శారద, మాతన్‌ప్రసాద్, రూపాచక్రవర్తి, పి. ఎల్ నారాయణ, సూర్యకాంతం, రామచంద్రరావు తక్కిన నటవర్గం.

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు



మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు

మీ బట్టలకు కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం—క్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది-సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.



దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి :

మరే ఇతర డిటర్జంట్ బార్‌తోనైనా ఉతికినది





సూపర్ రిన్‌తో ఉతికినది

సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్-RIN. 35-2316 TL

(గత సంచిక-తరువాయి)



[ఇంకా ఉంది]


వింతలు - విచిత్రాలు

★ "ఘరానా గంగులు" చిత్రంలో నటించే స్మిత అసలు పేరు విజయలక్ష్మి. ఎస్.ఎస్.ఎల్.సి వరకు చదువుకుంది. ఈ తెలుగు వనిత మొట్టమొదట మలయాళం చిత్రంలో నటించింది. ఆ తర్వాత "వండి చక్రం" అనే తమిళ చిత్రంలో నటించింది. దీని ఆధారంగా తయారయ్యే చిత్రమే "ఘరానా గంగులు".

★ యువరాజా ఛార్లెస్‌ను చుంబించిన తర్వాత తన సినీ జీవితంలో అదృష్టదేవత వరించిందంటూ 'వుమన్ అండ్ హోమ్' అనే ఆంగ్ల పత్రికలో పద్మినీ కొల్హాపురి తెలియజేసింది. కాని, ఆమె అలా పబ్లిగ్గా చుంబించడం భారత యువతీమణులనే అవమానించినట్లుందంటూ మీరట్‌కు చెందిన అన్వార్ అహ్మద్ అనే న్యాయవాది కేసు పెట్టాడు.

★ ఎన్నో చిత్రాల్లో అర్ధనగ్నంగా కనిపించిన జీనత్ అమన్ ఒక చిత్రంలో ఒంటినిండా బట్ట కట్టుకొని నటిస్తోంది తొలిసారిగా. ఆ చిత్రం "వ్యాస". అందులో ఆమె రోడ్లు ఊడ్చే వనితగా నటిస్తోంది.

★ స్మితాపాటిల్‌కు నగలమీద, ఖరీదైన బట్టలమీద మోజు లేదు. మేకప్ అసలు వేసుకోదట. కాని, ఇంటినిండా పుస్తకాలుంటాయట. ఇంటిచుట్టూ రకరకాల పూదోట పెంచుతోందట.



'ప్రణయ గీతం'లో చంద్రమోహన్, సుజాత

★ లతామంగేష్కర్ గురించి సంగీత దర్శకుడు శంకర్ "ఆమెకు రొంప పడితే, బొంబాయి చిత్రపరిశ్రమే దిబ్బడిపోయినట్లుంటుంది," అంటూంటాడట.

★ రచయిత విజయ్ టెండూల్కర్ ప్రతిరోజూ పేపర్ చదివి, అందులోని సంచలనాత్మకమైన వార్తలను కత్తిరించి, [illegible]టాడు. వాటి ఆధారంగా ఎన్నో కథలు అల్లాడు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఒక యువతి దీనగాథ ఆధారంగా "నిషాంత్" రాశాడు. "ఆక్రోష్" కూడా ఆ కోవకు చెందిందే.



ఇస్కూలు

కె. శ్రీవెన్నెల

"అయ్యో! ఇదేంటి పెద్దమ్మా, సూర్యుడేమో బారెడు పొద్దెక్కేసాడు. బాబును ఇంకా లేపలేదా? ఈ పొద్దు ఆన్ని స్కూల్లో జేర్పించా లంటిరి. ఇలాగైతే నేనిక స్కూలు కెళ్ళి నట్టే" అంటూ అరుగుపై చతికిల బడ్డాడు చినసామి.

"నేనేం జేత్రనా. ఆడికీ అదిగో ఆ బత్తె కన్నా గట్టిగా అరిచి కూతలెడుతున్నా. ఆడు గనక లేసాడంటే. ఇక నా వల్లగాదు. ఆడబ్బరాని. ఆయనే జూసుకొంటాడు." -

మాటల్లోనే వచ్చేసాడు రాయన్న.

"ఏటే ఏటీ తెల్లారేకాడికె నా మీద కాలు దువ్వుతున్నావ్?"

"నిన్నేమీ అన్లేదుగానీ, నీ కొడుకును లేపు. అదిగాదుయ్యా, నిన్నంతా ఆన్ని అది చదివిస్తా, ఇది చదివిస్తానని తెల్లారేకాడికి యాడికి బోయినావ్? ఆ!" అంది చిన్నక్క.

"అవునేవ్, మర్చేబోయినా. రామాయణమంతా యిని కడకు రామునికి సీతేమవుద్ది అన్నాట్ట వెనకటి కెవడో. ఆ డెవుడో న బోటోడే. ఆలాగా రాత్రంతా ఆన్ని స్కూల్లోవేసి చదిపించాలని మాట్లాడి తెల్లారేకాడికి నా పాటికి నే బోతాా. అయినా నేనేం జేతున్జెప్పు. తెల్లారురూముకాడ కునుకు దీస్తున్నానా, ఆ బాపయ్య లేడూ, ఎపుడు దిగవీధిలోని కడప టింటోడు, ఆడొచ్చి రాయన్నా నీ కర్రావు ముకుదాడు దెంచుకొని ఆ వాగులో పరుగెడుతుంది. నాకు జిక్కలేదు. అయిన గుర్రం రౌతుకు లొంగుతుంది గానీ అందరికీ లొంగుతుందా, అలా నీ కర్రావు నీకు దప్ప యింగెవురికీ లొంగదాయె. బేగి పో అన్నాడు. సరేని దాన్ని లాక్కొచ్చి కట్టేసరికి ప్రాణం పోయి నంత పనయింది. ఈ గలాటాలో అసలు విషయం కాస్తా మర్చేబోయా!" అని పొద్దువంక జూస్తూ కుక్కి మంచం దగ్గరకెళ్ళాడు రాయన్న.

"బాబూ, రేయ్ బాబూ! లే నాన్నా లే! పొద్దు జూడు యాడికెక్కిందో, ఈయాల స్కూలు కెళ్ళొద్దూ. లే" అని బాబు వీపుమీద తట్టాడు రాయన్న.

బాబు లేవలేదు.

"రేయ్, లేరా బాబూ లే" మళ్ళీ బుజ్జగించాడు రాయన్న.

"నేను రాను బోయా" అని అటు వత్తిగిలి పడుకున్నాడు బాబు.

"పెదనాన్నా, నాకు టైమవుతోంది. నేను బోతున్నానుగానీ, నువ్వాన్ని యింకాసేపు అలాగే బుజ్జగించి పిల్సుకురా" అంటూ పరిగెత్తాడు చినసామి.

"నానా బుజ్జీ అలా సూడు, ఆడుగూడ ఎల్లాడు. లే. ఇయ్యాల నిన్ను స్కూల్లో జేర్పించాలని జెప్పలేదూ? లే నానా." వినుక్కుంటూ మళ్ళీ పిలిచాడు రాయన్న.

"పోయ్యా తెల్లారేకాడికి" అని మళ్ళీ ఇటు తిరిగి బోర్లా పడుకున్నాడు బాబు.

కోపమొచ్చేసింది రాయన్నకు.

"ఒసేవ్ ఆ ములుగర్ర యిలా తే, ఆ కర్రావుమ హోలుకొచ్చేసరికి సగం ప్రాణం పోయింది. ఆ మిగులుండే ప్రాణం కాస్తా ఈడు దీసేస్తున్నాడు. బేగ్గా రాయే" పెళ్ళాన్ని కేకేసాడు రాయన్న.

చిన్నక్క అక్కడుంటేగా!

"వీ అందురూ దాపురించారు నా ప్రాణానికి. రేయ్ లేస్తావా పిర్రమీద నాలుగు చురకలెయ్యనా!" అంటూ అప్పటికీ లేవని కొడుకు పిర్రమీద ఒక్కటిచ్చాడు రాయన్న.

ఆ దెబ్బతో కంబళి తీసి పక్కన పారేసి చటుక్కున లేసి కూర్చున్నాడు బాబు.

"ఏంటయ్యా! నువ్వు నిద్రబోవు. నన్ను నిద్రబోనీవు. ఏం కొంప మునిగిందని తెల్లారేకాడికి" అంటూ మంచం దిగి వేపమాను దగ్గరకెళ్ళి పుల్ల ఖురుచుకొని నోట్లో బెట్టుకొని మాను మొదుట్లో గొమ్ముగనే కూర్చున్నాడు బాబు.

ఇక వానితో మర్యాదగా మాట్లాడితేగానీ లొంగడని గ్రహించిన రాయన్న, "నిత్రటా రాత్రంతా జెప్పింది అప్పుడే మర్చిపోయినావా! తెల్లారేసరికి లేచి పండ్లు తోముకొని నీళ్ళు బోసుకుని రెడీగారా, రేపు నిన్ను ఒకటో క్లాసులో చేర్పించాలి, అని చిలక్కి చెప్పినట్టు జెపితే బారెడు పొద్దెక్కినా లేవకుండా పడుకుంటావ్. సరేగానీ బేగి తోముకోరా టైమైంది" అన్నాడు రాయన్న.

"నేరాను పో" గొణుకున్నట్టు స్వగతంలా అనుకొని నాలుగుసార్లు అటూ ఇటూ బరికి పుల్ల నవతల పారేసి పుంతలో నీళ్ళు నోట్లో పోసుకొని పుక్కిలించి ఊంచేసి మొఖం కడుక్కొని ఇంట్లో కొచ్చాడు బాబు.

ఎక్కడికో వెళ్ళిన చిన్నక్కకూడ వచ్చేసింది.

రోజూ జరిగే రివాజు ప్రకారము తట్టబెట్టి, అన్నమేసి, పెరుగుబోసి, ఆవకాయ పెట్టింది భర్తకు, కొడుక్కు. తిని ఇద్దరూ లేచారు.

కిందటి రోజు ఉతికిన బట్టలు తీసి బాబుకు తొడిగింది చిన్నక్క.

"ఇదేంటే, నిన్నేసిన గుడ్డలు అట్లే వున్నాయి. మాయలేదు. మళ్ళీ యివేస్తున్నావ్?" అంటూ దూరంగా తొలిగాడు బాబు.


"చ అవేం బావున్నాయ్. మొదటి రోజు స్కూలు కెళ్ళేపుడు అలాంటి వేసుకెళ్ళొచ్చా!" చీత్కారంగా మొఖంపెట్టి పాతగుడ్డలు యిప్పేసి ఉతికిన గుడ్డలు వేసింది చిన్నక్క.

"డబ్బులియ్యవే. ఊ రారా టైమైంది" అంటూ బాబు చెయ్యి పట్టుకున్నాడు రాయన్న.

"యాడికి" ఏమీ తెలవనట్టడిగాడు బాబు.

"ఇదేంట్రా చెప్పిందంతా యిని, ఖుంత జేసినాక ఈ మాటంటావ్. స్కూల్లో చేర్పించాలని చెప్పలేదూ?" కోపంగా అడిగాడు రాయన్న.

"నేనానుపో!" దాదాపు ఏడుపుమూతితో అన్నాడు బాబు.



గతి శీఘ్రమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే, చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని అరుదైనమైన మాల్టీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ శక్తినిచ్చే 'మాల్ట్', 'డెక్స్ట్రో'ను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి. ఇవి పనికి, ఆటకీ కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.


వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే, అది మీకు సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న తేలికగా, తాజాగా మేలుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది!

వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్క బాటిల్ వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా పోల్చి చూస్తే. యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.



JIL జగత్‌జిత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP-JIL-3-70 TEL-4

మళ్ళీ కథ అడ్డం తిరిగేసరికి చెప్పరాని కోపమొచ్చింది రాయన్నకు.

"వోర్నియమ్మ, నా కమమానంగనే నీ పైన మంతా. వస్తావా రావా ?" చెయ్యిపట్టి లాగుతూ ఆపుకోలేని కోపంతో అన్నాడు రాయన్న.

ఇంకా బలంగా చెయ్యి విదిలించుకొని "నే(నానంటే రాను. పెద్దన్ననుగూడ ఐదో తరగతిలో నిలిపేస్తివి. అక్కోళ్ళను అసలు జేర్పించనే లేదు. నేంగూడ చదవనుబో" పరుగు లంగించు కుంటూ అన్నాడు బాబు.

వెనుకనే పరుగెత్తుకెళ్ళి బరబరా లాక్కొచ్చాడు రాయన్న.

"రావూ దొంగనాకొడకా, నీకిట్టాగదుగానీ కట్టేసి లాక్కెళుతా. ఒసేవ్ ఆ తాడు యిలా తే" అరిచాడు రాయన్న.

"చాలుగాని నోర్మూయ్యవయ్యా ! మహా చెప్పొచ్చావ్. పిల్లాన్ని అలా కోపగిస్తే ఆడొస్తాడటయ్యా ? మెల్లిగ జెప్పి తీసుకెళ్ళాలిగానీ. ఇదేంటి బలికి తీసకెళ్ళే పుంజుమాదిరి లాగుతావు. పిల్లల్ని ఆ మాదిరి జేస్తే రేపు మర్నాటికి నీదగ్గర కొస్తారా ? కట్టుకున్న దగ్గర్నుంచి నీతో ఇలానే ఏగుతున్నాగానీ, నువ్విలా రారా బాబూ" అంటూ మెల్లగా బాబును పిలిచింది చిన్నక్క.

అమ్మ తన పక్షమైనందుకు ఆనందంగా తల్లి దగ్గరకు పరుగెత్తాడు బాబు.

"ఏంటి నాన్నా అలా అల్లరి చెయ్యొచ్చా, బాగా చదువుకొంటే చూడాలనిలేదా మాకు. నువ్వు గూడ మీ అయ్యలాగానే సేద్యం జేస్తావా ? అయ్యయ్యో," అంటూ నాల్నాయన జేసే పనిని అసహ్యిస్తూ వాణ్ణి మెప్పించబోయింది చిన్నక్క.

తన పక్షము వచ్చినట్టే వచ్చి మళ్ళీ అమ్మ గూడ తనను స్కూలు కెళ్ళమనేసరికి ఏడుపొచ్చేసిన బాబు అమ్మకు దూరంగ జరుగుతూ, "పోమా నువ్వుగూడ అయ్యలాగే మాట్లాడుతావు. అన్న చదివి ఇపుడేమన్నా ఉద్యోగం జేస్తున్నాడా. రోజూ మేకలు మేపుకొని రాటంలేదూ ! నేమా అన్నతో గూడ ఎళుతాగానీ ఇస్కూలుకు బోను పో."

"తప్పురా అపుడయితే చేతికి ఆసరా ఎవురూ లేక అడ్డి బడి నిలిపేసాడు మీ అయ్య. ఇంక ఆక్కలా ఆళ్ళకు చదువు ఎందుకు జెప్పు. హాయిగా కోతులు కడుక్కునేవాళ్ళకు. ఇంక నువ్వు ఇంటికాడుండి చేసేపని ఏమీలేదు. నువ్వన్నా స్కూలు కెళ్ళి ఈ వూర్లో ఎవురూ చదవనంత చదువు చదివితే మంచి పేరొస్తది" అంది (బతిమిలాడే ధోరణిలో చిన్నక్క.

"ఊహూ ! ఏమయినాసరే నేను బోనుపో. పన్లేమీ లేకపోతే యింట్లోనే వుండి నీ పనులన్నీ జేసిపెడతా. తెల్లారేసరికి పేడ ఎత్తను ఎవరూ లేరంటావ్, అవుకు నీళ్ళు దాపను ఎవరూ లేరంటావ్, ఇయ్యన్నీ పన్లుగావా" ఉక్రోషంగా అన్నాడు బాబు.

"ఒసేవ్, ఈడు మాట్లు బాగా నేర్చాడు. ఇండ్లో మాట్లాల్లేముగానీ, బలవంతంగా ఎత్తుకెళ్ళి పోతా, జరుగు" అంటూ బాబు దగ్గరకు నడిచాడు రాయన్న.

ఇస్కూలు

బెరుగ్గా తల్లిచాటుకు చేరాడు బాబు.

ఇక తనవల్ల గూడా వాడి మనసు మార్చను కాదనుకొన్న చిన్నక్క "పర్లేయా రేపో మర్నాడో చేర్పిద్దాము. ఈ దినమంతా జెప్తే దారికొస్తాడు గానీ నువ్వెళ్ళి నీ పని జూసుకో బో. మధ్యాహ్న మయింది" అంది చిన్నక్క.

"ఏంటే తెలిసీ అన్నలాగే ఎనకేసుకొస్తావ్. పోయిన సమ్మత్సరమే వానికి ఆరునిండి. అపుడేమో అదునుదప్పి వానబడి, చెనిగ్గింజలు ఎసేదాన్లో మునిగి ఉన్నపుడు జేర్పిలే. అందులో ఈడు రానన్నాడు. ఆ మేష్టరు దానికితోడు యీనికింగా ఆరేండ్లు నిండనంటే నిండలేదన్నాడు. పెద్దోన్ని జేర్పించేపుడు ఎంత కష్టమయింది. అన్ని స్కూలు తెరిచిన రోజునే చేర్పించాము గదా ! ఆడికి అన్ని జేర్పించేదానికి ముందు ఆ మేష్టరేమన్నాడో తెలుసా ! ఇపుడే అరవైమంది జేరారు. ఇంగ సీట్లు లేవు. పోపో అన్నాడు. మళ్లెట్టో అయిందిలే. ఆదీ ఎప్పుడు మాట. ఐదైండ్లైపోయ. అట్టాంటపుడు ఇస్కూలు దెరిచి మూడు రోజులైంది. మొన్నేమో రోజు బాగోలేదంటివి. నిన్న మీ తమ్ముని పెండ్లికి బోతిమి. ఈ పొద్దన్నా బోకపోతే ఎలాగ జెప్పు. ఇపుడు సీట్లు గొడవ ఎట్లుందేమో. అనంతాగాదు గానీ ఈన్ని పొద్దు బలవంతంగా ఎత్తుకెళ్ళయినా ఆ మేష్టరు దగ్గర కూచోంబెట్టొస్తా" అని బాబు నెత్తుకున్నాడు రాయన్న.

> ### ఆడది!
>
> ఆడది
> గదిలోపల వున్నా
> గడపలోపల వున్నా
> మదిలో వున్నది
> మంచైతే చాలు !
> పొరబాటున
> ఏదైనా జరిగితే
> ఆమె కుండదు
> అందులో చోటు !
> జనం
> జగన్నాధుడు కూడా
> నేర్పి తీర్తారు
> ఆ లోపాలకు
> ఆ "పాపా"లకు
> అవసరమైన
> గుణపాఠాలు !
>
> — కోట పాల్‌దేవరాజు

వినవిన కొట్టుకున్నాడు బాబు.

"ఏంటియా, జెపితే యినిపించుకోవూ. ఇలా రా జెప్తా," అంటూ రాయన్నను తలుపుచాటుకు పిల్చుకుబోయి, "ఆడిప్పడే భయపడివున్నాడు. తొలి దినమే ఆ యిదంగా పిల్చుకుపోతే ఇంగాడు సమ్మత్సర మంతా ఎళ్ళినట్టే. నీ కెందుకు నే మెల్లగా జెప్పి సర్దుతాగా. నువ్వు బో," అని భర్తని మందలించి, "పోరా బాబూ రేపు చేరుదువుగానీ, చేనుకాడికెళ్ళి గోంతగురుగాకు కోసుకురా. కూరకేమీ లేదు," అంటూ మెత్తగ జెప్పి బాబు నంపించింది చిన్నక్క.

కోపంగానే పొలానికెళ్ళిపోయాడు రాయన్న.

వంటింట్లో కెళ్ళింది చిన్నక్క.

ఈ పొద్దిటికే బాధలేదు. రేపుకత రేపు చూసుకుందాము లెమ్మని చేనుకల్ల పరుగెత్తాడు బాబు.

రాయన్నకు ఇద్దరు కొడుకులు. ఇద్దరు కూతుళ్ళు. పెద్దకొడుకు చేతికి అంది తండ్రితో బాటు అన్నిపనులు చేస్తున్నాడు. కూతుర్లిద్దరికీ పెండ్లిండ్లయిపోయాయి. పదైదెకరాలు చేను, మడి, మడికింత బావి కలవాడే.

ఆ పల్లెలో ముప్పయి వూరిండ్లు కంటే ఎక్కువ లేవు. ఊరికి రెండుమైళ్ళలో చిన్నపేట వుంది. ఏదైనా సామాన్లు కావాలంటే ఆ పేటకే వెళ్తారు. రెండు టెంట్లు గూడ వున్నాయి. అడపాదడపా ఈ వూర్నించి, చుట్టుప్రక్కల వూర్లనుంచి గుంపులు గుంపులుగా పిన్నా, పెద్దా సినిమాలగ్గూడా పోతుంటారు.

పేటలో ఎలిమెంటరీ స్కూలు గూడా వుంది. ఈ పల్లెలోని పిల్లలు అందరూ ఆ పేటకెళ్ళి చదువుకుంటారు. అయితే ఎవరూ ఐదో తరగతి పైన చదివినవాళ్ళు లేరు. రాయన్న మాత్రము కొడుకును పెద్దచదువు చదివించే ఉద్దేశములో వున్నాడు. అందుకే వానిచదువు గురించే భార్యభర్తలిద్దరూ అంతకుముందు రోజు రాత్రంతా కలలు గన్నారు.

అనుకున్నారుగానీ బాబు మనసులో గూడా భయంగా వుంది. ఈ పొద్దెలానో తప్పించుకున్నాం గానీ రేపెలా. ఇదే ప్రస్తుతం వాని బాధ.

రేపు పోకుండా వుండాలంటే ఏం చెయ్యాలి ?

బయలుదేరేటపుడు కడుపునొప్పి అంటే...

ఊహూ తెలుసుకుంటాడు.

తెల్లవారొస్తే ఎక్కడన్నా పోయి మధ్యాహ్నంగా వస్తే...

ఎక్కడున్నా వెతికి పట్టుకొస్తాడు. దొరక్కుంటే వచ్చినాక సావగొట్తాడు.

రేపు కొట్టినా ఇంకా గట్టిగా మొండికేయాలని నిర్ణయించుకొన్న బాబు ఆలోచనల్లోనే చేను దగ్గరకు చేరుకున్నాడు.

చేనుకాడ ప్రక్కనే చిన్న గుట్ట వుంది.

గుట్టకింద మేకలు మేపుతూ కన్పించాడు వాడి అన్న రెడ్డప్ప.

"ఏరా, ఈ పొద్దునాయిన స్కూల్లో జేర్పించాలంటావున్నాడు. పోలేదూ ?"

"తూ యాడికొచ్చినా పెద్ద రామాయణమైపోయింది. నువ్వు మాత్రం జల్సాగా మేకలు మేపు. నేను ఇస్కూలుకు పోయి దెబ్బలుతింటా" మనసులోనే అనుకొన్నాడు బాబు.

"ఏరా మాట్లాడవు. ఇంట్లో గలాటా పెట్టుకొచ్చావా ఏం. నీ మూతి జూస్తే అట్టవుంది."

"నీకెందుకూ, నువ్వు నోర్మూసుకోరా" విసురుగా అని చేనులో గురుగాకు వెతుకసాగాడు బాబు.

వెతికి వెతికి రెండు కట్టలు గురుగాకు కోసుకొని ఇంటికి బయల్దేరాడు బాబు.

ప్రతియేటా మీకు రూ. 278 ఆదా–హాకిన్స్® ప్రెషర్ కుక్కర్‌తో ఇంధనం ఖర్చు తగ్గుతుంది



కొన్నాక ఒక్క సంవత్సరంలో హాకిన్స్ తన ధర తానే చెల్లిస్తుంది

మీకు కిరసనాయిలు సమస్య తీరిపోతుంది

కిరసనాయిలు దొరకడమూ కష్టం, దాని ధరా ఎక్కువే. అంచేత, సాధ్యమైనంత తక్కువ కిరసనాయిలుతో వంట చేయడానికి అన్ని విధాలుగానూ ప్రయత్నించాలి. ఆధునిక విజ్ఞానం దానికో మార్గం చూపిస్తోంది.

పరీక్ష కోసం, హాకిన్స్ ప్రెషర్ కుక్కర్‌తో శాస్త్రీయంగా వంటచేసి సరిపోల్చి చూడగా, దానివల్ల మామూలు పద్ధతిన వంట చేయడంలో కన్నా సగటున 53% కిరసనాయిలు తగ్గుతుందని ఋజువైంది. కారణం ఏమిటంటే, మామూలు పద్ధతిలో కన్నా హాకిన్స్‌తో అయితే వండటానికి పట్టే కాలం సగానికి పైగా తగ్గిపోతుంది. కిరసనాయిలనే కాదు–గ్యాస్, బొగ్గు, కర్ర, విద్యుచ్ఛక్తి లాంటి ఏ ఇతర ఇంధనమైనా సరే, ఇదే విధంగా ఆదా అవుతుంది.

అత్యుత్తమ పెట్టుబడి

హాకిన్స్ ఉపయోగించడం వల్ల, ఓ సగటు కుటుంబం రోజుకు అర్థ లీటరు కంటె ఎక్కువగా కిరసనాయిలు ఆదా చేసుకోవచ్చు. ఒక సంవత్సరంలో, కేవలం ఇంధనం ఖర్చులో ఆదా అయిన దానితోనే హాకిన్స్ తన ధర చెల్లించి వేస్తుంది.ఏళ్ల తరబడి మీకు ఉపయోగ పడేలా రూపొందించ బడింది హాకిన్స్. అంచేత ఇవాళ మీరు దానిమీద చేసే పెట్టుబడి అతి లాభ సాటిదన్నమాట. ఇంతకు ముందెప్పుడూ మీరు ప్రెషర్ కుక్కర్ ఉపయోగించక పోయినా జంక వలసిన పని లేదు. ప్రతీ హాకిన్స్ తోనూ, చేసిచూడబడిన 127 వంటలు గల సరళమైన సచిత్ర బోధనాత్మక పుస్తకం ఒకటి మీకు లభిస్తుంది. ఈ పుస్తకం 12 భారతీయ భాషల్లో లభిస్తోంది.

నిర్వహణ ఖర్చులో ఆదా

హాకిన్స్ ఏమాత్రం ఇబ్బంది కలిగించదు. హాకిన్స్ గాస్కెట్, సేఫ్టీ వాల్వ్ మామూలు రకం ప్రెషర్ కుక్కర్లలోని వాటి కంటె ఎక్కువ కాలం మన్నతాయి.

ప్రత్యేకమైన నమూనా కారణంగా హాకిన్స్ ప్రమాదం లేనిది.దీని మూతను తెరవాలంటే పక్కవైపు నుంచి కాక పాత్రలోపలికే దానిని దించాలి. అంచేత, లోపలి ఒత్తిడి పూర్తిగా సురక్షితమైన స్థాయికి తగ్గేవరకూ పొరపాటున కూడా మూత తెరవడానికి వీలవదు. సేఫ్టీ వాల్వ్ హేండిల్ బార్ కింద ఉండటం వల్ల అది పనిచేసినప్పుడు ప్రమాదం లేకుండా ఆవిరి కిందికి తిప్పి కొట్టబడుతుంది.


ఉచిత సర్వీసు

హాకిన్స్‌కు వ్రాత పూర్వకమైన ఐదేళ్ల హామీ ఉంది. హామీ ఉన్న విడి భాగాలన్నీ ఉచితంగా మార్చబడతాయి. హాకిన్స్ సర్వీసు ఎల్లప్పుడూ ఉచితమే. ఫ్యాక్టరీ శిక్షణ పొందిన మెకానిక్‌లు గల హాకిన్స్ అధీకృత సర్వీసు కేంద్రాలు భారత దేశంలోని 115 పట్టణాలలో ఉన్నాయి. వీటిలో సత్వరమైన, నిపుణమైన సర్వీసు లభిస్తుంది.

మీ కుటుంబ ఆరోగ్యానికి పెట్టుబడి చేయండి

మీరే తెలుసుకుంటారు, హాకిన్స్ మీ కుటుంబ ఆరోగ్యానికి కూడా పెట్టుబడే అని. ఎందుకంటే, మామూలు వంటకంటే దీని వంట మరింత ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమకూరుస్తుంది. ప్రెషర్ కుక్కర్‌తో వండితే ఆహారంలోని పోషక విలువలు–ముఖ్యంగా విటమినులు,ప్రోటీనులు–మరింత ఎక్కువగా నిలచి ఉంటాయని కేంద్ర ఆహార మరియు సాంకేతిక పరిశోధనా సంస్థ పరిశీలనల వల్ల తేలింది. అంతేకాదు, హాకిన్స్ మీకు మరింతగా పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తుంది కూడా. ఎందుకంటే, ఇది 122°C ఉష్ణోగ్రతలో వండటం వల్ల ఆహారంలో సూక్ష్మజీవులన్నీ నశిస్తాయి.

ఈ రోజుల్లో మీకు హాకిన్స్ ప్రెషర్ కుక్కర్ ఉండి తీరాలి. మీకు దగ్గరలోని తెలిసిన విక్రేత దగ్గరకు వెళ్లి హాకిన్స్‌ను కొనుక్కోండి. లేదా మా యీ చిరునామాకు వ్రాయండి: ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్, పి.ఒ. బాక్స్ 1542, బొంబాయి 400 001.



PCA product

హాకిన్స్®

ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా ఏళ్ల తరబడి పనిచేసేలా రూపొందించబడిన ప్రెషర్ కుక్కర్

® హాకిన్స్ మరియు హాకిన్స్ యూనివర్సల్ అనేవి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కులు.

ఉల్కా–PCA.167-2316 TL

వంటింట్లో చిన్నక్క కూర్చొని వంట చేస్తూంది.

''ఏరా నీకు ఆకు దెమ్మని జెప్పి ఎంతసేపయింది. నువ్వొచ్చిందెప్పుడు. యాడికన్నాబోతే బేగి వచ్చే పనేలేదు.''

''ఆడన్న గిన్పడినాడు. మాట్లాడతావుంటే'' బదులుపలికాడు బాబు.

''ముఖాన వుయ్ లే. ఐతే తెల్లారెందుకురా అంత మంకుపట్టు పట్టినావు. రాత్రంతా చెప్పిందానికి ఊకొట్టి తెల్లారేసరికి అట్టా జేస్తావా! ఎవరి ముఖాన ఎంత రాస్తే అంతేలే. మార్చేదానికి నావల్ల అవుతుందా, ఆ దేవుడివల్ల అవుతుందా? జరిగింది జరిగిపోయిందిలేగానీ. రేపొడన్నా మొండికేసేవ్. మీ నాయిన నిన్నూ యింట్లో బెట్టడు. నన్నూ ఇంట్లో బెట్టడు.''

ఆ రోజంతా తల్లి జెప్పే మాటలకు ఊకొడుతూనే వున్నాడుగానీ ఏమీ విన్లేదు బాబు.

బాగా పొద్దుపోయిన తర్వాత యింటికి చేరుకున్నాడు రాయన్న.

రేపు గురించి ఆలోచిస్తూనే పదకొండు గంటలప్పుడు నిద్రపోయాడు బాబు.

అంతవరకూ మాట్లాడుతూయున్న భార్యాభర్తలు గూడ నిద్రలోకి జారుకున్నారు.

తెల్లవారింది. కానీ తూర్పు దిక్కు సూర్యునికి ఇంకా స్వాగతం యివ్వలేదు. మంచులో అక్కడొక ఊరున్న పొలకప మాత్రం కనిపిస్తూంది. ఇండ్లు స్పష్టంగా కన్పించటంలేదు. మిడతలు గడ్డిమీద మంచుబిందువులతో సరాగాలాడుతున్నాయి. గుడిసె మీద ముడుచుకు పడుకొనుండే కోడి ఎవరో అపుడే సందేశము పంపినట్లుగా లేచుకొని, వొళ్ళు విరుచుకొని తపతపమనే రెక్కలతో తల పైకి సారించి 'కొక్కొరకో' అని బిగ్గరగా అరచింది.

ఆ అరుపు విన్న బాబు దిగ్గున లేచి కూర్చున్నాడు. అప్పటికప్పుడే ఈ దినం స్కూలు కెళ్ళాలని తలుచుకొంటేనే వాడి కడుపులో అపుడే ఏదో ఆరాటంగా అనిపించసాగింది.

లేచి నిలుచున్నాడు బాబు.

దూరంగా ఎవరో చలిమంట వేసుకుంటున్నారు. దానిచుట్టూ దగ్గర దగ్గరగా మనుషులున్నారుగానీ ఎవరు అని తెలియడంలేదు బాబుకు. ఆ ప్రదేశమంతటా ఎర్రటి కాంతితో నిండియుంది.

ఒక్కసారిగా చలిగాలి రివ్వున బాబుకేసి వీచి వెళ్ళిపోయింది. పళ్ళ గెత్తుకొని చలిమంట దగ్గరకు చేరుకున్నాడు బాబు. చినసామి, ఇంకా తన ఈడువాళ్ళంతా వున్నారక్కడ. వాళ్ళ సందులోనే ఇరుక్కొని కూచున్నాడు బాబు.

''రేయ్'' ఏదో అనబోయాడు చినసామి.

చుట్టూ వున్నవాళ్ళంతా ఆశ్చర్యంగా బాబుకేసి చూసారు. అంటే చెత్త తేలేదని నాన్నము.

''రేయ్, లెగరా పైకి, మేమంతా తలా కొంచెం చెత్తదెచ్చి చలి కాచుకొంటున్నాము. ఈడ నువ్వొస్తావని మంటెయ్యట్లేదు. ఎల్లెల్లి కొనంత చెనిగాకుతే పో. అయిపోదులే'' కసిరాడు దొరస్వామి.

''తూ నోర్ముయ్యరా, చెనిగాకులేక్కాదు, అయిపోతుందని గాదు. మంట చూసేకాడికి చలిక్

ఇస్కూలు

దానికి సరుగెత్తుకొచ్చి నానుగానీ'' దీర్ఘం తీస్తూ యింటిదగ్గర కొచ్చి చెనిగాకు చేతులనిండా అదిమి పట్టుకొని వచ్చి మంటపక్కన బెట్టి, తాను దాని ప్రక్కన కూర్చున్నాడు బాబు.

కొద్దికొద్దిగా ఎత్తి మంట్లోకేస్తున్నాడు బాబు. సెగ ఎక్కువైంది.

''రేయ్, అంతెయ్యకురా, సెగ కడుపులోనుండి యీపులోకి కొట్టుంది.'' వెనక్కు జరుగుతూ అన్నాడు చినసామి.

మళ్ళీ బాబుకేసి చూస్తూ, ''ఆద్సరేగానీరా నువ్వేంటి నిన్న ఇస్కూలుకు రానంటావు. ఆ, ఆడేమన్నా భూతాలుండాయా ఏమి? ఇలాపోయి అలా వచ్చేయడమే గదా! అందులో హాయి నీకేం దెల్సురా. ఎంత బాగుంటుందో! అయిగోర్లు రావడమూ, పాఠాలు జెప్పటమూ. నిన్నటిరోజు మాకేం జెప్పాడో దెలుసా, మాకే పాఠం లేదుగానీ, అదేదో నీతి కథట. ఒక అబ్బా కొడుకు పోతున్నార్ట. కొడుకు కున్నట్టుండి నాయనా పులి అన్నాట్ట. నిజంగా గాదు. పూరికినేలే'' అంటూ నవ్వి అందరి వంక జూచి మళ్ళీ మొదలెట్టాడు చినసామి. ''తిరిగి చూచిన నాయనకు పులికి బదులు నవ్వుతూ కని

త్వరలో

నర్సింగ్ హోం

పెంచాడట కొడుకు. ఓహో అబద్ధమాని మళ్ళీ నడవసాగాడట తండ్రి. మళ్ళీ ఇంగోసారి పులి అని అరిచాడట కొడుకు. అపుడు గూడ వెనక్కు జూచిన నాయనకు ఏమీ కన్పించలేదట. కొడుకును రెండు దిట్లు దిట్టి మళ్ళీ నడవసాగాడట తండ్రి. రేయ్ దానాలిస్మా మూడోసారి అది నిజంగానే వచ్చిందట్రా. మళ్ళీ అరిచాడట కొడుకు. అబద్ధమని అబ్బ గొమ్మునే పోయాడట. అంతే అది చక్కా యిద్దర్నీ దిని ఎల్లిందట. బాగోలేదూ కథ. ఈ పొద్దింగోటి జెప్తానన్నాడు'' దీర్ఘ శ్వాస వదలి ''నువ్వు రారా'' అంటూ మళ్ళీ మంటకేసి జరిగాడు చినసామి.

ఈ పొద్దెలా తలిదండ్రులని ఏమార్చాలా అని ఆలోచిస్తున్న బాబుకు చినసామి చివర చెప్పిన మాట వినేసరికి కోపము ఎక్కువైపోయి ''రేయ్ మర్యాదగా జెప్పన్నా. ఈ పొద్దు మా యింటికొచ్చి నన్ను ఇస్కూలుకు రమ్మని పిలిచావంటే మక్కెలిరగ దంతా. అసలు నువ్వు రాకుండా వుంటే మా అమ్మ మరిచున్ను. మా అయ్యకసలే మతిమరుపు. గొమ్మునే వుండుండు. నువ్వొచ్చి ఏదో పాడిసేవాడిలా పిలిస్తివి. ఈ పొద్దు వచ్చి పిలిస్తివంటే నీతో పచ్చే. ఆ'' అని ఈసడింపుగా మూతిబెట్టి ఇక అక్కడ వుండను సహించక లేచి వచ్చేసాడు.

బయటకొచ్చి నుంచుకేసి చూసి నడవసాగాడు బాబు. ఇంటికేసి నడవకుండా వూరి బయటికేసి నడిచాడు బాబు.

రెండు మూడు అడుగులేసే సరికి అక్కడేవున్న గజ్జికుక్క వకటి బాబును జూచి మొరగ వారంభించింది. అది విని ఆ వూరి చివరనున్న కుక్క వొకటి మొరుక్కుంటూ వచ్చి దానితో జత కలిపింది. అంతే దండులా ఐదారు కుక్కలొచ్చేసాయి.

''ఎళ్ళెండెహె! ముర్దార్ కుక్కలు. ఒకటి మొరిగితే అన్నీ వచ్చిపడ్తాయి. అయినా నేనేం కొత్తా ఏమిటి'' అని వంగి రాయి ఎత్తుకొన్నాడు బాబు. బాబు వంగడం జూచి పరుగు లంగించుకున్నాయి కుక్కలన్నీ.

ఊరి బయటకొచ్చి వంతెనమీద కూర్చున్నాడు బాబు. కడుపులో చెప్పరాని ఆరాటంగా వుంది. దానికితోడు చలిమంట వేడికూడా కలిసేసరికి కడుపులో మంటకూడ బయలుదేరింది. ఏదో బాధ. చెప్పుకోలేనిది. మనసులో గుబులుగా వుంది. ఇంకొద్దిసేపటికి తాను ఇస్కూలుకు బోయి మేష్టారు దగ్గర కూచోవాలని జ్ఞాపకము వచ్చినవుడల్లా ఒళ్ళు వణికిపోతూంది.

వంతెన కిందకు జూసాడు బాబు. నీళ్ళు సుళ్ళు దిరుగుతూ బోతున్నాయి.

ఇందులో దూకేస్తే, ఆలోచన వచ్చింది బాబుకు.

ఊహూ లాభంలేదు. ఊపిరాడదు.

వెళ్ళిపోతే!

ఎక్కడికెళ్ళేది?

మొండికేస్తే!

కొట్టాడు. లేదా బలవంతంగా లాక్కెళతాడు. ఇక ఈ దినము ఊరుకోడు తండ్రి.

మంచు కోస్తున్నట్టుంది. మళ్ళీ లేచాడు బాబు. నెమ్మదిగా వచ్చి తల్లి పక్కనే వొదిగి పడుకున్నాడు. నిద్ర రావటంలేదు.

తండ్రి లేచి నాగలి భుజాన వేసుకొని, ఆవులు పట్టుకొని వెళ్ళడం జూచి, ఈ పొద్దు తండ్రి మర్చిపోతే బావున్ను స్వగతంగా అనుకొని కళ్ళు మూసుకున్నాడు. భయంతో కళ్ళుగూడ మూతపడలేదు.

దూరంగా గుళ్ళో గంటలు మ్రోగాయి.

తల్లి లేచింది జూచి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు బాబు.

తూర్పుదిక్కు సూర్యున్ని ఆహ్వానించి వీడ్కోలు కూడ యిచ్చేసింది.

పొలం దగ్గర చేయవలసిన పనులన్నీ కూలోళ్ళకు జెప్పి ఇంటికి జేరుకున్నాడు రాయన్న.

''బాబూ లే'' దగ్గరకొచ్చి లేపాడు రాయన్న.

దొంగనిద్ర నటిస్తూ అటు తిరిగాడు బాబు.

''లెయ్‌రా లెయ్, కనురెప్పలు బాగా కదులుతున్నాయ్. లెయ్ పైకి'' గదిమాడు.

గబుక్కున లేచాడు బాబు.

''వ ఈ మనిషికెంత జెప్పినా బుద్ధిరాదు మెల్లిగా జెప్పి వొప్పించయా అంటే తెల్లారేకాడికి అన్నీ తిడుతున్నాడు. ఇంకా దొస్తాడ్లే'' ఈసడింపుగా అంది చిన్నక్క.

''లేకుంటే ఏందే, నిన్నదా తానుబట్టిన కుందేలుకు మూడే కాళ్ళన్నాడు. ఈ పొద్దుగూడ దొంగెత్తు వేస్తే ఎలా జెప్పు.''

''అందుకని అడ్డి అలా గదమాలా. అదు జూడు మూతి ఎలాబెట్టాడో, మెల్లిగా జెప్పే



విజయస్ప్రే. మాంసకృత్తులు, విటమిన్లు మరియు ఖనిజ పదార్థాలతో సమ్మిశ్రితమైన శిశు ఆహారం. తేలికగా జీర్ణంకాగలదు, సులభంగా నీటిలో కరుగగలదు. ఆరోగ్యమాత్రాలకు అనుగుణంగా తయారుచేయబడింది. విజయస్ప్రేను చాలా సులభంగా కలుపుకోవచ్చు. అంతర్జాతీయప్రమాణాలకు అనుగుణంగా తయారుచేయబడిన విజయస్ప్రే భారతదేశపు పసి పాపలకు చాలా అనువైన శిశు ఆహారం. విజయస్ప్రే తల్లి పాలవలె తియ్యగా ఉండేట్లు తయారు చేయబడింది.

అవును, మీ పాప ఆరోగ్యానికి డాక్టర్లు సిఫారసుచేసే శిశు ఆహారం... విజయస్ప్రే!

ఆంధ్రప్రదేశ్ పాడి
పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్
లిమిటెడ్ వారి
ఒక శ్రేష్ఠమైన ఉత్పన్నం
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

అమ్మకందార్లు:
స్పెన్సర్ & కం. లిడ్.,
(దక్షిణ ప్రాంతం).

విజయస్ప్రే

కన్నతల్లి కలలపంట
కమ్మనయిన విజయస్ప్రే

FDS APDDC 3068 A TEL

లెయ్యడ్డూ'' అని రాయన్నను మందలించి, "సర్లే గానీ నువ్వుబోయి ఈ పుల్లతో పండ్లు దోముకొని రా నాయనా'' అంటూ బాబుదగ్గర వేపపుల్ల నిచ్చింది చిన్నక్క.

"ఇంక ఈ పొద్దు తనవల్ల అయ్యేట్టుగాలేదు. తండ్రి మరచిపోలేదు. గట్టి పట్టుగానే వున్నాడు.'' మెల్లిగా అనుకున్నాడు బాబు.

తనవల్ల అయినంత ఆలస్యము జేస్తూ మెల్లిగా పళ్ళు తోముకొని, పుంతలోని నీళ్ళతో మొఖం కడుక్కొని, మిగిలిన నీళ్ళనన్నింటిని కాళ్ళమీద బోసుకొని బయటకొచ్చాడు బాబు.

బాబుకు తలకుపోసింది చిన్నక్క. తల దువ్వి ఉతికిన గుడ్డలు గట్టింది. రాయన్నను గూడ బిలిచి ఇద్దరికీ సద్ది బోసింది. ఇద్దరూ తిని లేచారు. మళ్ళీ బాబుకు తల దువ్వింది చిన్నక్క.

వంటింట్లోకి పోయి దొంతిలో నున్న వడలు రెండు దెచ్చి బాబుకు ఇచ్చింది. రొంటిలోని మూట విప్పి, "ఊ, ఇందయ్యా, ఈ రెండురూపాయలకు పలక, పుస్తకము కొని ఆడి కివ్వు. ఈ రూపాయికి చాక్‌లేట్లుకొని ఆడి క్లాసులో పిల్లల కియ్యి. ఈ ఐదు రూపాయలు అయిగోరికి పెట్టి అన్ని చేర్పించి, మాస్టారు పక్కన కూచోబెట్టి, చెప్పేసిరా, లేకుంటే ఆడు జడుసుకొంటాడు'' అని సాగనంపింది చిన్నక్క.

అది తీసుకొని బయటపడ్డాడు రాయన్న.

కానీ వెనకాల బాబులేడు. కోపమొచ్చింది రాయన్నకు.

"రేయ్ రారా, నా కవతల పనుంది'' కేకేసాడు బాబును.

"ఎళ్ళు నానా. చెప్పినట్టు వినాలి. నువ్వు మంచోడు గదూ! అయితే ఎళ్ళు. ఆడేమీ అనర్లే. మళ్ళీ సాయంత్రం వాయనొస్తాడుగా. నాయన నిన్ను కొట్టద్దని మేస్టారుకు చెపుతాడులే. నీకు భయమయితే చినసామి లేడూ ఆడి పక్కన కూచో. నీడ జూడు. అపుడే రోటిదగ్గర కొచ్చేసింది. టైము పదయినట్టుంది. నడవద్దూ. ఎళ్ళు నాన్నా. వడలు దింటూ ఎళ్ళిపో.'' వొప్పిస్తూంది చిన్నక్క.

బాబు కంట్లో నీరు పారుతోంది. వధ్య స్థలములోకి కొనిపోయే బలిపశువులాగా తండ్రి వెంట నడిచాడు మెల్లగా.

భయంలో వడ విషయం మర్చిపోయాడు బాబు.

ఊర్లోనుంచి పొలిమేర్లలో పడ్డారు.

ఆడి పాడిన సొంతూర్లోని చెట్టూ చేమలూ చూస్తుంటే బాబుకు ఏడుపు ఎక్కువ అయిపోయింది. వంతెనను ఆప్యాయంగా తడిమాడు. దీని మీదినుంచి ఇసుకలోకి ఎన్నిసార్లు దూకాడు.

గుబురుగావుండే చెట్ల దగ్గరొచ్చారు. అది మామూలుగా కోతికొమ్మచ్చి ఆడే ప్రదేశము. దానిలో మామూలుగా ఉపయోగపడే కొమ్మను, దాని భాగాలను అభిమానంగా జూచాడు బాబు. ఇక ఈ ఆటన్నీ తను లేకుండా ఆళ్ళే ఆడుకుంటారేమో! స్నేహితుల అదృష్టముపై అసూయ పుట్టుకొచ్చింది బాబుకు.

బారెడు దూరమెళ్ళి వెనక్కు జూచి బాబు

ఇస్కూలు

చెట్టు దగ్గరుండడము జూచి "రేయ్ రారా, అక్కడేముంది?'' అంటూ పిలిచాడు రాయన్న.

మళ్ళీ తండ్రివెంట నడవసాగాడు బాబు.

కొద్ది దూరం వెళ్ళేసరికి చెరువు వచ్చింది.

చెరువుకట్టమీద నడుస్తూ "ఈ చెరువులో ఎన్నిసార్లు గాలమేసి చేపలు పట్టలేదు'' అనుకున్నాడు బాబు.

పొంతదార్లో నడిచి స్కూలుండే పేటకు చేరుకున్నారు తండ్రీ కొడుకులు. అంతవరకూ ఏమీ మాట్లాడుకోలేదు ఇద్దరూ.

కోమటికొట్టు కెళ్ళి పలక, పుస్తకము, బలపము, చాక్‌లేట్లు కొన్నాడు రాయన్న.

ఒక చాక్‌లేటు బాబుకిచ్చాడు. సాకలతో కూడుకొన్న స్కూలు దగ్గరకు చేరుకున్నారు. మేకలదొడ్డి మాదిరున్న స్కూలును జూచేసరికి ఆశ్చర్యంతోబాటు ఏడుపొచ్చింది బాబుకు.

హెడ్‌మాస్టారు దగ్గరకెళ్ళేడు రాయన్న.

మొదట ఒప్పుకోలేదు హెడ్‌మాస్టరు. కానీ వీళ్ళను పోయిన సంవత్సరము కూడా తిప్పి పంపి నందువల్ల రాయన్న ఇచ్చిన ఐదు రూపాయలు తీసుకొని పేరు నమోదు చేసుకొని, బాబును

ఒకటో తరగతిలో చేర్చమని ప్యూనుతో జెప్పి ఇక మీరెళ్ళండన్నట్టు రాయన్నవంక జూసాడు.

ఆ క్లాసులో పిల్లలందరికీ చాక్‌లేట్లు పంచి బాబు దగ్గరకొచ్చి "బాబూ! ఏడవగూడదు నానా, నేను మధ్యాహ్నం అన్నం దెస్తాగా'' అని మరికొన్ని ధైర్యవచనాలు పలికి మేస్టారు దగ్గరకొచ్చి "మేస్టారూ ఈన్ని కాస్త తిట్టకుండా కొట్టకుండా రెండు రోజులు బాగా చూడండి. ఆ తర్వాత అలవాటయిపోతుంది'' అన్నాడు రాయన్న.

రెండు మూడు రోజులుగా వింటున్న ఆ మాటను ఆ చెవు ద్వారా వదిలేసి సరే అన్నాడు ఆ మాస్టారు.

పోతూ పోతూ మళ్ళీ బాబువంక జూచి ఏమీ పర్వాలేదన్నట్లు కళ్ళతోనే సైగజేసి ఇవతలకొచ్చాడు రాయన్న.

వెళ్ళిపోతున్న తండ్రిని జూచి నిశ్శబ్దంగా ఏడ్చాడు బాబు.

"ఏడవకురా. నేనేం పెరక్క తింటున్నానా. గొమ్మునే వుండు'' గదిమాడు మాస్టారు.

మేస్టారు గొంతులో కోపాన్ని చూసి, చుట్టూ కొత్త మొఖాలు చూసేసరికి మళ్ళీ ఏడుపొచ్చింది బాబుకు.

చుట్టూ చూసి చినసామిని చూచి వాడిపక్కన పోయి కూచున్నాడు బాబు.

అంతటితో తృప్తిపడి అ ఆ లు రాయించి దిద్దమనిజెప్పి మిగతావాళ్ళకు కూడా ఏదో రాసివ్వ సాగాడు మాస్టారు.

కొద్దిసేపటి తర్వాత 'ఠంగ్' అని శబ్దము వినిపించి అటు చూసాడు బాబు. అక్కడేమీ కన్పించలేదుగానీ ఆ శబ్దముతోపాటు అందరూ లేవడము గమనించి, చినసామితోబాటు తనూ లేచాడు.

"ఒంటికి కూచోనొద్దాము రారా'' అన్నాడు చినసామి.

ఇంతమందికి ఒకటేసారి వొంటికెట్లొస్తుం దబ్బా, ఆశ్చర్యంగా అనుకొన్నాడు బాబు.

మళ్ళీ లోపలికి బెల్లు కొట్టారు.

బాబు దగ్గర అ ఆ లే రుద్దవిచ్చాడు మాస్టారు.

కొద్దిసేపటికి ఇంటికి అని బెల్లు కొట్టేసరికి ఇంకా ఆశ్చర్యమైంది బాబుకు.

అప్పటికే చిన్న సత్తుగిన్నెతో బడిముందరి చెట్టుకింద కూచోనున్నాడు రాయన్న.

బాబుకు అన్నం దినిపించి మళ్ళీ ధైర్యం జెప్పి సాయంత్రం చినసామితో వచ్చేయమని చెప్పి వెళ్ళిపోయాడు రాయన్న.

కొద్దిసేపు అక్కడే ఆడుకున్నారు బాబు, చినసామి మిగతా దూరంనుంచి వచ్చిన పిల్లలతో. కొద్దిసేపటికి బెల్లు కొట్టారు. మాయాద్వీపంలోకి అడుగుపెట్టే రాజకుమారుడులా లోపలికి అడుగు పెట్టాడు బాబు.

వెళ్ళిన కొద్దిసేపటికి మాస్టారు ఏదో పొడుగాటి పుస్తకం జూచి అందర్నీ పిలిచి ఏదో రాసుకోవడం. తనను గూడ పిలిచి ఏదో రాసుకోవడం జూచి అందరి వంక విజయగర్వంతో జూసాడు బాబు.

ఒక గంట అ ఆలు రుద్దనిచ్చి అందరినీ గుంపుగా కూచోబెట్టాడు మాస్టారు.

"కథ జెప్తాడు కథ'' గుసగుస గొణిగాడు చినసామి.

నాలుగు ఆవులని, ఒక సింహమనీ, అందరూ కలిసి మెలిసి వుండాలని, కొట్లాడుకోకూడదని మేస్టారు జెప్పే కథ విని బయటి ప్రపంచం మరచి ఆ కథలో లీనమైపోయాడు బాబు. తర్వాత కొద్దిసేపు ఆడుకున్నారు. చివరగా బెల్లు శబ్దము విని చినసామితోపాటు బయటపడ్డాడు బాబు.

బాబు కిపుడేదో ఆనందంగా యుంది.

బాబును ఇంటిదగ్గర చేర్చి వెళ్ళిపోయాడు చినసామి.

"ఏరా ఎలావుంది స్కూలు. ఏం జెప్పాడు మాస్టారు'' రాగం తీస్తూ అడిగింది చిన్నక్క.


మౌనంగా వుండిపోయాడు బాబు. కానీ మొఖంలో ఏదో కళ గమనించింది చిన్నక్క.

తెల్లవారింది.

బాబు లేచాడు. పళ్ళు తోముకొని, మొఖం కడుక్కొని, నీళ్ళుబోసుకొని, సద్దితాగాడు. నిన్న వేసిన గుడ్డలు వేసుకున్నాడు.


అన్నీ చేసుకొంటున్న బాబువంక గుడ్లప్పగించి చూస్తూ కూచుంది చిన్నక్క.

"మా, నేను స్కూలుకు బోతున్నా'' అంటూ చినసామి యింటికేసి దౌడుతీసాడు బాబు. ★


వైజయంతి కంబైన్స్
గురు శిష్యులు
కలర్
LAKSHMI PUBS.
దర్శకత్వం కె.బాపయ్య నిర్మాత సి. అశ్వనీదత్ B.Sc. సంగీతం.కె.వి.మహాదేవన్ లక్ష్మీ ఫిలింస్



CAS/OPPL/3/80/TEL



KIRON/APCO/817

డాక్టర్ సలహాలు

కె. బి. ఆర్. — నడిపూడి

నా వయస్సు 17 సం॥లు. 4 సం॥లుగా నెల కొకమారు తలనొప్పి వచ్చి మూడు గంటలసేపు వుంటుంది. తగ్గేటప్పుడు పసరుగా డోకు వస్తుంది. ఇలా ఎందుకు జరుగుతుంది? ఏ మందులు వాడాలి?

★ ఇలా ఒక క్రమపద్ధతిలో తలనొప్పి, డోకులు రావటం అనేది ఒక రోగ లక్షణాలు మాత్రమే. ఆ రోగాన్ని 'మైగ్రైన్' అని ఆంగ్ల వైద్యశాస్త్రంలో పేర్కొంటారు. తల ఒకవైపున మాత్రమేగాని, ఇరువైపులాగాని ఎక్కువగా తల ముందు-మధ్యభాగాలలో విడవకుండా గంటల తరబడి తలనొప్పి రావటం, దానితోబాటుగానో లేక అంతిమ దశలోనో వాంతులు రావటం ఈ రోగులలో కనబడే సహజ లక్షణాలు. మెదడుమీద పయనించే రక్తనాళాల గోడలు వ్యాకోచించటం వల్ల, ఆ చోట (రక్తనాళాల గోడలలో) వుండే నరాల చిగుళ్ళతో ప్రేరేపింపబడి ఆ వ్యాకోచ స్థితిని భరించలేక నెప్పి అనే సందేశాన్ని పంపే నరాలద్వారా మెదడుకి తెలియ చేయుట లేక ఈ నెప్పికి (మైగ్రైన్) కారణం అని అంచనా. యుక్తవయస్సులో ప్రారంభం అయి మధ్య వయస్సు వరకూ ఈ రోగ లక్షణాలు కనుపించవచ్చు.

మానసికాందోళన కలిగించే విషయాల జోలికి పోకపోవటం, విశ్రాంతి, చీకటి గదిలో పడుకోవటం, మందులు వైద్య సలహాపై వాడటం ఈ రోగానికి వాడతగిన చికిత్సా విధానం.

జి. ఆర్. — చాగంటిపాడు

మా అమ్మగారి వయస్సు 56 సం॥లు. మా అమ్మకు కుష్ఠువ్యాధి వున్నది. మా వంశములో ఈ వ్యాధి రావటం ఇదే మొదలు. ఇది వంశ పారంపర్య వ్యాధా ? ఈ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రతలేమిటి ? ఈ వ్యాధి నాకు, పిల్లలకు వచ్చే అవకాశం వున్నదా ? ఈ వ్యాధి రావటానికి సూచనలేమిటి ?

★ కుష్ఠురోగం వంశపారంపర్యం కానేకాదు అని నిర్ధారణగా ప్రపంచ మంతటా అంగీకరింపబడిన నిజం.

ఈ వ్యాధి రాకుండా చూసుకోవాలంటే కుష్ఠురోగ చికిత్సలో నిపుణులైన వారితో సంప్రదించి బి. సి. జి. వాక్సిన్‌గాని, డి. డి. ఎస్. మాత్రలుగాని వాడటం మంచిది.

వంశపారంపర్యంగాని రోగం మీకు, మీ పిల్లలకు వస్తుందని అదుర్దా ఎందుకు ?

ఈ రోగం మొదటి లక్షణం చర్మంలో స్పర్శ జ్ఞానం లేని తెల్లని మచ్చలేర్పడటమే.

వి. జి. ఆర్. — పాములపాడు

మాబాబు పుట్టిన వారంరోజులు ఆరోగ్యంగానే వుండి ఎనిమిదవ రోజు శరీరం పసుపుగా మారి చనిపోయాడు. చివరి మూడు దినములు విరోచనం అవలేదు. ఇలా జరుగుటకు కారణమేమిటి ?

★ ఈ జబ్బు హిమాలిటిక్ జాండీస్ అని నా అంచనా. రక్తంలో ఎర్రకణాలు కొన్ని కారణాల వల్ల కరగిపోయి వాటి ముఖ్యపని అయిన ప్రాణవాయువుని శరీర భాగాలకు అందజేసే క్రియను చేయలేకపోతాయి. ఒకేసారి ఎక్కువ ఎర్రకణాలు ఇలా నాశనమవటంవల్ల హిమోగ్లోబిన్ పిగ్‌మెంట్ శరీరంలో ఎక్కువగా చేరి కాలేయానికి శక్తికిమించిన పని అప్పచెప్పటం జరిగి, లివర్ ఫెయిల్యూర్ కామెర్ల తర్వాత ఏర్పడుతుంది.

ఒక్కోసారి కన్‌జెనిటల్ బిలియరీ సిర్రోసిస్ అంటే పుట్టుకతోనే కాలేయ నిర్మాణంలో ఏర్పడే లోపాలవల్ల గూడా ఇలా జరుగుతుంది. విరోచనం కాకపోవటానికి కాలేయం నుంచి ఉత్పత్తి అయ్యే పిత్తరసం లోపించటమే.

జి. బి — దొడ్డిపట్ల

మా బాబు వయస్సు 2 సం॥లు. బాబుకి ఒక సం॥ నుండి జ్వరము వచ్చినపుడు ఫిట్స్ వస్తున్నాయి. డాక్టరు సలహాపై మందులు వాడుతున్నాము. ఫిట్స్‌వల్ల ఏమైనా ప్రమాదమా ? ఫిట్సు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, రాకుండా వుండటానికి ఏమిచెయ్యాలి ? వీటికి కారణమేమిటి?

★ జ్వరం వచ్చినప్పుడల్లా ఫిట్స్ రావటాన్ని ఫెబ్రైల్ ఫిట్స్ అంటారు. మెదడులోని సెల్స్ ఒక పరిమితికి మించిన ఉష్ణోగ్రతను భరించలేక వాటికి సంబంధించిన కండరాలను ప్రేరేపించటం వలననే ఈ ఫిట్సు ఏర్పడతాయి.

దీనికి నివారణ, జ్వరం ఎక్కువ రాకుండా మందులు (మెజోరాల్ మాత్రలు) వాడటం, తర్వాత వైద్యుల సలహాపై మూల కారణానికి మందులు వాడాలి. క్రమేణా వయస్సు మీరినకొద్దీ ఈ లక్షణం కాలగతిలో సమసిపోతుంది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

రచయితలకు మనవి

కథలు పంపేవారుకూడా విడిగా తపాలా బిళ్ళలు పంపటం, లేదా కథ పంపిన కొంత కాలానికి తపాలా బిళ్ళలు పంపటం చేయవద్దని మనవి కథల పరిశీలనకు ఆరు నుంచి పది వారాలు పట్టవచ్చును కథ ప్రచురణామోదం పొందిన వెంటనే రచయితకు కార్డు ద్వారా తెలియజేస్తాము. నవలల విషయంలో ఏ విషయం తెలియటానికి నాలుగు మాసాలు పట్టవచ్చును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదని మరోసారి మనవిచేస్తూ – మాతో రచయితలంతా పై నిబంధనల విషయంలో సహకరించాలని కోరుతున్నాము. కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు పంపేవారు గూడా తిరుగు టపా కవరు పెట్టడం అవసరం. సం॥

హైదరాబాద్ నోట్‌బుక్

శ్రీ రావూరి దొరస్వామి శర్మ :

కనవుదిని పాలొసంగును
పసులుపకపురంబు గాగ ప్రాణులకెల్లన్
పిసినారు ఎట్లొసంగరు
పసగల యన్నంబు దిన్న ఫలమా మిత్రా!

అని మిత్రులు శ్రీ రావూరి దొరస్వామి శర్మ తమ పదమూడవ ఏటనే మిత్ర శతకమనే శతకం చెప్పారు. దానితో పాటే ఘటికాచల నరసింహ శతకం, ఘటికాచలాంజనేయ శతకం, గోపాల, కోదండరామాది నక్షత్ర మాలికలు చెప్పారు.

ఘటికాచలాంజనేయ శతకం

దేవా, ఇప్పటి వేధ సాధువుల
వేధించున్, ఖల శ్రేణులన్
గానంజూచును వారిభీతి వలనం
గాబోలు నింకేనియున్,
భావి బ్రహ్మ పదంబునన్ సుజనులన్
బాలింపుమా స్థిర
క్షావీరా, ఘటికాచలోత్తమ నివాసా,
అంజనా నందనా!

అని శార్దూల మత్తేభాలతో ప్రౌఢంగాసాగింది. అప్పటి రావూరి వారి కవితను పలువురుపండితులు

పదమూడేడుల బాలుడు
చదువుచు మన్నాడు బాఠశాల జతురతన్
కుదురును కవిత్వ మతనికి
కుదురుట యబ్బుర మటంచు...

కొనియాడారు. మిత్రా అని సంబోధించిన శతకం పేరు మిత్రమణి భూషణం. కవుమార వయస్సులో అవధానాలు కూడా చేశారు. కాని దానికంత ప్రోత్సాహం లేనందున మానివేశారు. రావూరి వారి పూర్వులు తెనాలితాలూకా రావూరు నుంచి చిత్తూరు జిల్లా చోళలింగపురానికి (వైదికు లైనా) దళవాయిగా వలస వచ్చారు. దళవాయి పదవి జ్ఞాపకార్థం దళవాయి మడి ఇంకా అనుభవములో వుంది. రావూరి వారి తాతగారు సన్యసించారు. తండ్రి శ్రీ ఆదినారాయణ శాస్త్రి.అమనస్కయోగి. వేదాంతి. జ్యోతిష వాస్తు సంస్కృత తమిళాంధ్రాలలో పండితులు. ఆస్ట్రేలియన్ పెసిపిటేరియన్ మిడిల్ స్కూలులో తెలుగు పండితులు. సంస్కృతాంధ్ర వ్యాకరణాలలో దిట్ట. విచిత్ర హరిశ్చంద్రచరిత్ర అనే వేదాంతగ్రంథం రచించారు. 1959 లో కంచిలో సన్యాసిగా సిద్ధి పొందారు. రావూరి వారు చిన్ననాడే ఆంధ్ర శబ్ద చింతామణి, అధర్వణ కారికావళి, అహోబల పండితీయం మున్నగు వ్యాకరణ గ్రంథాలను తండ్రిగారి వద్ద అధ్యయనం చేశారు. వారి అనుగ్రహం వల్లనే కవిత చెప్పడం ప్రారంభించారు. 1919 సెప్టెంబర్ 19 న ఘటికాచల క్షేత్రమని ప్రసిద్ధి పొందిన చోళలింగపురం (నేటి షోలింగర్)లో జన్మించిన రావూరివారు ఆస్ట్రేలియన్ ప్రెసిపిటేరియన్ మిడిల్ స్కూలులోను, చిత్తూరు హైస్కూలులోను, వూర్హీస్ కాలేజీలోను ఇంటర్ చదివి ఉపాధ్యాయ శిక్షణ పొంది, ఆ కళాశాలలోనే కొంత కాలం తెలుగు లెక్చరరుగా పని చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సుప్రసిద్ధ విద్యావేత్త మాల్కం ఆదిశేషయ్య తండ్రి వారణాసి పాత ఆదిశేషయ్య గారు. ఆయన ప్రోత్సాహం కూడ రావూరి వారికి లభించింది. పిదప పదమూడేళ్ళు ఆస్ట్రేలియన్ ప్రెసిపిటేరియన్ మిడిల్ స్కూలులోను, మరి పదమూడేళ్ళు మద్రాసులోని హిందూ హైస్కూలులోను తెలుగు పండితులుగా పని చేశారు. విద్వాన్ బి. ఒ. ఎల్. ఎం ఎ. పట్టాలు పొందారు. 1966 నుంచి 1978 దాక మద్రాసులోని ద్వారకాదాస్ గోవర్ధన దాస్ వైష్ణవ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసి పదవీవిరమణ చేశారు. 1980 లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విజిటింగ్ ప్రొఫెసర్‌గా చందోవ్యాకరణాల పై ఐదారు ప్రసంగాలు చేశారు. రావూరి వారు ప్రధానంగా కవి, వైయాకరణులు. బ్రహ్మవైవర్తపురాణం అనుసరించి ఘటికాచల మహాత్మ్యం, అచ్చ తెనుగు సీతాకల్యాణం, భారత సంగ్రహం, వ్యాస చరిత్ర, శూత సింహరాజ సింహచరిత్ర(షొరాబ్‌రుస్తుమ్)కామాక్షి విలాసం, సుకన్యా విలాసం, ఆంధ్ర చంద్రాలోకం, ఆంధ్ర మేఘ సందేశం,ఆంధ్రసౌందర్యలహరి, ఆంధ్రభోజ చరిత్ర, ఆంధ్ర రాఘవ పాండవీయం (కవిరాజ సూరి సంస్కృత కావ్యానికి తెలుగు. రాఘవనైషధీయం (హరదత్త సూరి సంస్కృతానికి తెలుగు) కవిరాక్షసీయం అనే కావ్యాలు వివిధ ఛందస్సులలో చెప్పారు. పిల్లలకోసం, దేవవ్రతుడు, బొమ్మల భారతం, బొమ్మల భాగవతం, దక్షిణ దేశ కథలు వచనంలో వ్రాశారు. ఎం. ఎస్. కో. వారికి పంచ కావ్యాలు సంస్కరించి పెట్టారు. వావిళ్ళవారికి సులక్షణసారం, ఛందోదర్పణం, అప్పకవీయం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ వారికి, తాతంభట్టు కవి చింతామణిని ఆంధ్ర ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం వారికి సంస్కరించి పెట్టారు. రావూరి వారు వ్రాసిన ఆంధ్రలక్షణ సంగ్రహం 14 సార్లు ముద్రితమైంది. అలాగే అప్పకవీయ భావప్రకాశిక చాల జనాదరం పొందింది. తెలుగు భాషలో ఛందోరీతులు, తెలుగులో తిట్టు కవిత్వం అనే గ్రంథాలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమతులు లభించాయి. తెలుగు సాహిత్యంలో రామకథ అనే గ్రంథం అకాడెమీ సహాయంతో ముద్రితమైంది. ప్రస్తుతం రావూరి వారు నాలుగు గొప్ప వ్యాకరణ ఛందః ప్రణాళికలు తలపెట్టి కృషి చేస్తున్నారు. 1. ప్రయోగ ప్రదర్శన పూర్వకంగా ఆంధ్రవ్యాకరణ సర్వస్వ రచన. 2. ఆంధ్ర వ్యాకరణ ప్రయోగ రత్నాకరం 3. తెలుగు ఛందస్సంహిత 4. చిత్ర కవితా వాఙ్మయం. రావూరివారి ప్రయోగ వైశద్యం గొప్పది. 1979 లో తిరుపతిలో జరిగిన తెలుగు వైయ్యాకరణ, భాషా శాస్త్రజ్ఞుల సంవాద సదస్సులో ప్రసంగిస్తూ వ్యాకరించడమనేది వ్యాకర్త ఇష్టాన్ని బట్టి వుంటుందని, 'ఇంద్రజినని లో జంపె' అనే తిక్కన నిర్వచనోత్తర రామాయణంలోని ఇంద్రజి ప్రయోగాలని చిన్నయసూరి 'జగదింద్రజిత్తుల తకారంబులోకి సంబు విభాషనగు' అని సూత్రీకరించాడని, ఇంద్రజిత్తుడు అని భాస్కర రంగనాథాదులు ప్రయోగించగా సూత్రీకరించలేదని అన్నారు. విద్యలలోపలనుత్తమవిద్య కవిత్వంబు తత్కవిత్వము ఛందోవేదము-అని రావూరివారి ఎన్నిక. పద్యంలోని హృద్యత గద్యంలో లేదనీ ఆయన విశ్వాసం. వ్యావహారికభాష వ్యవహారానికేగాని, రచనకు తగదని ఆయన సిద్ధాంతం. సోదర ద్రవిడభాషలలో బండిరాలు ఉన్నవి. వాటివల్ల, అరసున్నలవల్ల అర్థభేదం ఉంది గనుక, అవి ఉండాలన్నది ఆయన వాదం. ఒక్కచిన్నయసూరివేగాక అన్నివ్యాకరణాలను ఆయన ప్రమాణంగాస్వీకరిస్తారు. ప్రయోగం ప్రధానమంటారు. రావూరివారిని రాయలసీమ కళాపరిషత్తువారు రెండుసార్లు, 1979లో మద్రాసు కళాభారతివారు సన్మానించారు. ఆయన ఛందోవ్యాకరణ వ్యాసాలు, రేడియో ప్రసంగాలు శతాధికాలు. ఆయన చెప్పిన చాటువులు దాదాపు 500.



శ్రీ రావూరి దొరస్వామి శర్మ

లోకవర్తనంబు లోని బాగోగుల
అరసి మంచి నీతులాట వెలది
వ్రాసినాడ వెల్లరకు నర్థమగు రీతి
విశ్వదాభిరామ వినురవేమ—

అని వేమనను సంబోధించినవి కూడా చాల ఉన్నాయి. రావూరి వారికింకా 62వ సంవత్సరమే. ఆయన వేదోక్తాయుస్సుతో విరాజిల్లితమ ప్రణాళికలను పూర్తి చేస్తారనే విశ్వాసం నాకు ఉంది.

హైదరాబాద్ నోట్‌బుక్

ముఖ్యమంత్రి సలహా :

మన సంస్కృతికి అనుగుణంగా మన విద్యా విధానాన్ని సంస్కరించుకోవడం అవసరమని, పాశ్చాత్య విద్యా విధానంపై వ్యామోహం తగదని ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య మార్చి 2వ తేదీన జరిగిన ఆంధ్ర యువతి మండలి హైస్కూలు రజతోత్సవానికి అధ్యక్షత వహించిన సమయంలో సలహా ఇచ్చారు. ఉపాధి కల్పన విద్యావిధానం అమలు పరచడం కూడా అవసరమని ఆయన అన్నారు. ప్రస్తుతం విద్యకు ఏటా 260 కోట్లు ఖర్చవుతున్నది. విద్య, సంఘ సంక్షేమ రంగాలలో ఎంత ఖర్చయినా వెనుకాడము. డబ్బు లేకపోవడం వల్ల చదువుకొనే వీలు లేకపోయిందని ఎవరూ బాధపడరాదని ఆయన అన్నారు. రజతోత్సవాలను గవర్నరు శ్రీ అబ్రహాం ప్రారంభిస్తూ, సమాజంలో స్త్రీలు నిర్వహించవలసిన పాత్రను వివరించారు. విద్యామంత్రి శ్రీ భవనం వెంకటరామారెడ్డి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ పేదల పిల్లలకు సైతం విద్య అందుబాటులో ఉండేటట్లు చూడడమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమన్నారు. యువతి మండలికి ఎనలేని సేవ చేసిన శ్రీయుతులు బూర్గుల అనంతలక్ష్మీదేవికి నాగరత్నమ్మ సంజీవ రెడ్డికి, బాగావన్ లక్ష్మికి మండలి పక్షాన గవర్నరు మెమెంటోలు అందజేశారు. ఉత్సవ ప్రారంభంలో మండలి అధ్యక్షురాలు రాణి సరళాదేవి స్వాగతం చెప్పారు. పాఠశాల పిల్లలు రజతోత్సవ నాట్యం, కుమారి హిమబిందు భరతనాట్యం చేశారు. ప్రధానోపాధ్యాయిని కుమారి జయలక్ష్మి వందన సమర్పణ చేశారు.

ఉపాధ్యాయుల నిర్ణయం :

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మార్పు బాలకృష్ణయ్య ఫిబ్రవరి 18న చేసిన ప్రకటనలో రాష్ట్ర ఉపాధ్యాయుల ఆపాదిత సమస్యలపై జరిగిన ఒప్పందాలు మార్చి 25 లోగా పరిష్కారం కాకపోతే విధాన సభ ముందు ప్రత్యక్ష చర్య జరపాలని సమాఖ్య కార్యవర్గం నిర్ణయించిందన్నారు.

ఉపశ్రుతి :

ఏమిటి ఇంకా మీరు ఉపన్యాసాలు ఇస్తున్నారా? అనడిగారు ఒకరు వన్మొకసనావేశంలో. విద్యార్థులకు సత్యం కావలసింది భగవద్గీతలో కృష్ణుడు చెప్పినట్లు. కనుక ఉపన్యాసంలో సమస్త విషయం ఇంకా అపక్వమే... అన్నారు ఆ సంభాషణ వింటున్న శ్రీ మండలి వెంకటకృష్ణారావు.

— తిరుమల రామచంద్ర



సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది.

ఆఫీసునుంచి అలసటగా రూమ్‌కి వచ్చాడు రమేష్.

తలుపు తాళం తీసి లోపలికి అడుగు పెట్టబోయిన రమేష్ గడపలో పడిఉన్న ఉత్తరాన్ని ఆశ్చర్యంగా చేతిలోకి తీసుకున్నాడు.

'కొత్తగా ఆ రూమ్‌లోకి అద్దెకిదిగి నిండా పట్టుమని పదిరోజులు కూడా కాలేదు! ఆఫీసు పని ఒత్తిడిలో పడి ఎవ్వరికి కొత్త అడ్రస్ ఇవ్వలేదు! అప్పుడే ఈ ఉత్తరం ఎక్కడ్నుంచి?'' అనుకుంటూ కవరు పై పేరు చూశాడు.

"టు, మనోహర్...

ఫ్రమ్ రోజా, బి.ఎ." అనివుంది.

అందమైన దస్తూరి, మరెంతో అందమైన పేరుగల అమ్మాయి దగ్గర్నుంచి ఉత్తరం అనుకోగానే రమేష్ గుండె చిత్రంగా స్పందించింది. ఆ 'మనోహర్'పై కొద్దిగా ఈర్ష్య కూడా అనిపించింది.

'బహుశా అంతకు ముందు గదిలో వుండే వ్యక్తి కావచ్చు' అనుకున్నాడు!

"రోజా!"

ఎంత చక్కటిపేరు?

'లవ్ లెటరేమో! ఏంరాసి వుంటుంది?'' రమేష్ గుండె గొంతు పెట్టింది.

రమేష్ బ్రహ్మచారి. చదువు, హోదా, మంచి అందం వున్న నవయువకుడు. కాని ఇంతవరకు అతనికి అటువంటి అనుభూతులు లేవు! పరాయివాళ్ళదే అయినా చేతిలో లవ్ లెటర్ చూడగానే మబ్బునిచూసినమయూరిలా అయ్యింది అతని హృదయం.

ఇతరుల ఉత్తరం చదవటం సభ్యతకాదని తెల్సినా, కుతూహలం చంపుకోలేక చేతిలోని కవరు విప్పి ఉత్తరం బయటకి తీశాడు. అందమైన లెటర్ పాడ్ మీద పచ్చటి ఇంకుతో ముత్యాలు పేర్చినట్లు అక్షరాలు.

"మై డియర్ స్వీట్ మనూ!

ఈ రోజు సాయంత్రం నాలుగు గంటల ట్రైనుకి బయలుదేరి వస్తున్నాను. అక్కడికి వచ్చేసరికి రాత్రి రెండు గంటలు అవుతుంది. అంత అర్ధరాత్రి ఒంటరిగా నీ యింటికి రాలేను. కాబట్టి శ్రమ అనుకోక స్టేషన్‌కి వస్తావు కదూ? నీకు నాపై కోపం పోయిందనే అనుకుంటున్నాను. నువ్వు రాకపోతే (ఏ కారణంచేత అయినా గాని...) రాత్రంతా వెయిటింగ్ రూమ్‌లో గడిపి తెల్లారి నేనే నీ గదికి వస్తాను. నువ్వు కోరిన ప్రకారం మనం ఇద్దరం రిజిష్టర్ మ్యారేజి చేసుకుందాము. నాకేం అభ్యంతరం లేదు. నువ్వు నా వైపు నుంచి ఆలోచించకుండా అనవసరంగా నామీద అలిగావు. కాని... ఈ రోజా ఎప్పటికీ నీదే!

డియర్ మనూ! శ్రమఅనుకోక స్టేషన్‌కి తప్పక వస్తావు కదూ! నువ్వు అప్పట్లో ఒకసారి గది సౌకర్యంగా లేదని మార్చాలని అనుకుంటున్నట్లు వ్రాశావుకదూ? ఇక ఆ నిర్ణయం మార్చుకుని ఏకంగా ఫ్యామిలీ పోర్షన్ చూడు. తొందరలోనే నాకు కూడా అక్కడికే ట్రాన్స్‌ఫర్ కాబోతోంది. అన్ని సమక్షంలో...

నీ

రోజా

విత్ స్వీట్ కిసెస్..."

అంతే!

రమేష్ గుండె 'లయ' తప్పింది.

చప్పున ఉత్తరాన్ని మలిచాడు.

"లవ్ లెటర్ అంటే ఇదా? ఇలాగే వుంటుందా? విత్ స్వీట్ కిసెస్... అబ్బో?"

అతడి పెదవులమీద చిరునవ్వు విరిసింది.

"ఈ అమ్మాయి ఎవరోగాని గొప్ప గ్లామర్ గరల్! బహుశా మనోహర్ అంటే ఇంతకు ముందు ఈ గది ఖాళీచేసిన వ్యక్తి అయివుంటాడు. పాపం! అడ్రస్ మారిన విషయం ప్రియురాలికి వెంటనే తెలుపలేక పోయి వుంటాడు. ప్చ్! ఆ అమ్మాయి ఎంత ఆశతో వస్తోందో! రాత్రికి రిసీవ్ చేసుకుందుకుమనోహర్ రాకపోయే సరికితెల్లారి సరాసరి వచ్చి తన గది తలుపు కొడుతుంది. వాటె లక్కీ!...

... కాని పాపం పూర్ గరల్! ఈ రాత్రంతా ఒంటరిగా ఆ వెయిటింగ్ రూమ్‌లో గడపాలి కదా? ఆడపిల్ల! తన ఉత్తరం

ధర్మపథం

పేర్ల ప్రత్యేకత

బులుసు వెంకటరమణయ్య

పేరులో విశిష్టత లేదు. "సంజ్ఞామాత్రం నామ కేవలం" అని అది సంజ్ఞకోసమే ఉపయోగపడుతుంది. ఇతర వ్యక్తుల నుండి ఒక వ్యక్తిని గుర్తించడమే పేరుకు ప్రయోజనం. ఠన్ ఠన్ దాసు మొదలైన పేర్లకు అర్థమే ఉండదు. పెంటన్న, పిచ్చయ్య, సన్నయ్య— మొదలైన పేర్లలో కొంత అర్థం కానవస్తున్నా— ఆ అర్థానికీ, పేరుకూ ఏమీ సంబంధం ఉండదు పెంటన్నకూ— పెంటకూ సంబంధం లేదు పిచ్చికీ – పిచ్చయ్యకూ సంబంధంలేదు సన్నయ్య అనే పేరున్నవాడు లావుగానే ఉండవచ్చు.

కొందరి పేర్లు చక్కని, మేలైన అర్థాలు కలిగి ఉంటాయి. కాని, ఆ పేర్లకూ, ఆ పేరు గలవారికీ సంబంధమే ఉండదు నోరు విప్పితే అబద్ధాలు కుప్పలు కురిసే స్త్రీకి సత్యవతి అనే పేరు ఎంత ఉచితంగా ఉంటుందో ఆలోచించండి. సుందరం ఎంతో వికార రూపం కలిగి ఉంటాడు. ఈ విధంగా పేరకూ, పేర్లు పెట్టుకున్న వారికీ ఎట్టి సంబంధమూ లేకపోయినా, మంచి పేరు పెట్టాలనే సంకల్పంతో ఇలా నామకరణం జరిగిందని అనుకోవాలి సంజ్ఞకే ప్రాధాన్యం గాని, నామంలోని అర్థానికి ప్రాధాన్యం లేదని తెలుసుకోవాలి.

ఈ రీతిని నామంలో సంజ్ఞకే ప్రాధాన్యమున్నా ఒక ప్రత్యేకత కూడా కొన్నిచోట్ల గోచరిస్తుంది. మనలో కొందరికి దేవతల పేర్లు ఉంటాయి వారి తలిదండ్రులు తమ సంతానానికి తమ యిష్టదేవతల పేరు పెట్టుకుంటారు పురుష సంతానానికి త్రిమూర్తుల పేర్లూ, స్త్రీ సంతానానికి వారి భార్యల పేర్లూ, ఇతర దేవతల పేరూ ఉంటాయి ఉదాహరణగా బ్రహ్మాజీరావు, మహేశ్వర్ మాధవవర్మ, లక్ష్మి, పార్వతి, సరస్వతి మొదలైన వాటిని తీసుకోవచ్చును దేవతల పేరు పెట్టుకోడంలో ఒక ప్రత్యేకత ఉన్నది. మనలో దైవభక్తులు చాలామంది ఉన్నారు. అయినా దైవాన్ని ధ్యానించడానికీ, నామాలను ఉచ్చరించడానికీ అవకాశం తక్కువ. నామాన్ని స్మరించాలని తోచడం కూడా ఒకప్పుడు తోచదు. అట్టి సందర్భాల్లో ఆయా వ్యక్తులను ఆయా పేర్లతో పిలిచినట్లయితే భగవన్నామాన్ని ఉచ్చరించినట్లవుతుంది భగవంతుణ్ణి ద్వేషించేవారయినా, దైవ నామంతో తమ సంతానాన్ని పిలిచినట్లయితే నామోచ్చారణ ఫలం లభించి, వారు పాప విముక్తులయినారని మన పురాణాలను బట్టి తెలుస్తున్నది. అందువల్ల అర్థంలేని పేరు కాక దేవుళ్ల పేరులు పెట్టుకుంటే— అవకాశమున్నా లేకున్నా, ఇష్టమున్నా లేకున్నా ఆ పేరును ఏ విధంగా ఉచ్చరించినా నామోచ్చారణ ఫలం లభిస్తుంది ఇలా పేర్లు పెట్టడంలో ఇదో ప్రయోజనమని పెద్దల అభిప్రాయం

ప్రియుడికి అందలేదని తెలియక ఏం అశాంతి పడుతుందో!"

ఆలోచించిన కొద్దీ రమేష్ మనసంతా ఆ అమ్మాయే నిండిపోయింది! హడావుడిలో పొరపాటు పడి ఉత్తరం తనదనుకుని చదివానని ఎలాగో కన్విన్స్ చెయ్యాలి. రాత్రికి మనోహర్ కి బదులు తనే వెళ్ళి రిసీవ్ చేసుకుని గదికి తీసుకురావాలి. తెల్లవారేదాకా తామిద్దరే ... ఈ గదిలో ఏకాంతంగా ... ఎంత థ్రిల్? రేపు ఉదయం అతని ఆఫీసు టైమ్ కి రోజా వెళ్ళిపోతుంది. రాత్రికి తను వెళ్ళకపోతే ఈపాటి అదృష్టం కూడా దక్కదు అనిపించింది రమేష్ కి

ఆ ఆలోచన రావటంతోనే ఆఫీసులో పడిన అలసటంతా ఎగిరిపోయింది హుషారుగా లేచి స్నానం చేసి మళ్ళీ రూమ్ కి తాళం పెట్టి బయటికి వెళ్ళాడు.

హోటల్ భోజనం పూర్తిచేసి కాసిన్ని పళ్ళు, బ్రెడ్ తెచ్చి టేబిల్ మీద పెట్టాడు.

అతిథి అర్ధరాత్రి "ఆకలంటే" ఆమెకి ఇవ్వాలని అతని ఆలోచన! టేప్ రికార్డర్ ఆన్ చేసి "హమ్ తుమ్ ఏక్ కమరే మె బంద్ హో!" "బాబీ"లో పాట పెట్టి మంచం

ప్రేమ లేఖ

మీద వాలాడు!

రోజూ తొమ్మిదయ్యేసరికి నిద ముంచుకుని వచ్చేది. కాని ఈ రోజు పదకొండు గంటలవుతున్నా కన్ను మూత పడటం లేదు. రమేష్ కి కళ్ళముందు "రోజా" రూపమే మెదలసాగింది!

నెమ్మదిగా పన్నెండు దాటుతుంటే ముస్తాబయి ఆటోలో స్టేషన్ కి బయలుదేరాడు!

అర్ధరాత్రి కావటంచేత ప్లాట్ ఫాం సందడిగా లేదు జనం పల్చగా వున్నారు. రెండు గంటలకి పది నిమిషాల ముందే రైలు ప్లాట్ ఫాం మీదికి వచ్చింది.

ధన్ ధన్ మంటూ వచ్చిన రైలు శబ్దంతో రమేష్ గుండె వేగం హెచ్చింది.

ఒళ్ళంతా కళ్ళు చేసుకుని పెట్టెలన్నీ కలయ వెదికాడు. ఒంటరిగా దిగిన అందమయిన అమ్మాయి కోసం అతని మనసు ఎదురు చూసింది. అట్లా కలయ వెదుకుతున్న రమేష్ కళ్ళలో మెరుపు మెరిసింది! అతని కోరిక ఫలించి పాతికేళ్ళ వయసు లోపల్లో వున్న నాజూకైన యువతి సెకండ్ క్లాస్ లేడీస్ కంపార్ట్ మెంటులోనుంచి దిగింది!

పల్చటి అమెరికన్ జార్జెట్ చీర...అద్దాలు కుట్టిన చోళీ...లూజుగా అల్లిన పెద్దజడ! బుజాన పెద్ద హ్యాండుబ్యాగు, వేరొకచేత చిన్న సూట్ కేస్ తో క్రిందికి దిగి ఒక్కసారి స్టేషన్ చుట్టూ కలయచూసింది.

రమేష్ గుండె ఒక్కక్షణం ఆగి తిరిగి కొట్టుకోవటం మొదలుపెట్టింది

"అవును ... ఆమే ... రోజానే అయి వుంటుంది..." అనుకుంటూ వడివడిగా ఆమె వైపు అడుగు వెయ్యబోయి హఠాత్తుగా ఆగిపోయ్యాడు.

అప్పటికే వెయిటింగ్ రూమ్ లోంచి నిద్ర కళ్ళతో పరిగెత్తుకొచ్చిన హీరోలాంటి యువకుడు ఆమెకి బాగా దగ్గరగా వచ్చి చప్పున ఆమె చేతిలోంచి సూట్ కేస్ అందుకొని, ఆప్యాయంగా భుజంమీద చెయ్యిచుట్టి దగ్గరికి తీసుకొన్నాడు.

రమేష్ కి గుండె ఆగినంత పనిఅయింది.

"అరె! ఇదెలా సంభవం? ఆమె రోజా అయితే అతను మనోహర్ అయి వుండాలి.

ఆంధ్రప్రదేశ్‌లో

కరువు నివారణ సహాయ చర్యలు

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికభాగం తీవ్రమైన కరువుకు గురి అయింది. దుర్భిక్ష ప్రాంతాల్లో మంచినీరు, ఆహారం, పశుగ్రాసం, ఉపాధి సౌకర్యాలు కల్పించే బృహత్తరమైన సవాలును రాష్ట్రప్రభుత్వం విజయవంతంగా ఎదుర్కొంటున్నది.

సహాయ కార్యక్రమాలలోని కొన్ని ముఖ్యాంశాలు :

★ సహాయ కార్యక్రమాల నిమిత్తం రూ 28.95 కోట్లు విడుదల చేశారు. ఈ మొత్తంలో రాయలసీమ జిల్లాలకు రూ. 15 కోట్లు, తెలంగాణా జిల్లాలకు రూ. 10.80 కోట్లు, కోస్తా ఆంధ్ర జిల్లాలకు రూ. 3 15 కోట్లు విడుదల చేశారు.

★ బోరింగ్ బావులు, కొత్తగా మామూలు బావుల త్రవ్వకం, మామూలు బావుల లోతు త్రవ్వకం, రక్షిత మంచినీటి సరఫరా పథకాల అమలులోని చెరువుల ద్వారా నీటి రవాణా సౌకర్యాల కల్పన నిమిత్తం 1981 మార్చి ఆఖరు నాటికి రూ. 56.50 కోట్లు ఖర్చు చేస్తారు.

★ బోరింగ్ బావుల త్రవ్వకానికి 200 లకు పైగా రిగ్గులు ఉపయోగిస్తారు.

★ మిగులు ప్రాంతాల నుంచి పశుగ్రాసం రవాణా చేయడం ద్వారా సమగ్ర పశుగ్రాసం సరఫరా పథకం అమలు, అటవీప్రాంత పశుగ్రాసం నిల్వల నిర్వహణ, డిపోలద్వారా పశుగ్రాసం విక్రయం జరుపుతున్నారు రైతులు పశుగ్రాసం పెంపకాన్ని చేపట్టే విధంగా ప్రోత్సాహం కల్పిస్తున్నారు. అనుబంధ ఆహారం సరఫరా వగైరా కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు.

★ బాధిత ప్రాంతాల్లో ఉపాధి కల్పనా పథకాలు అమలు జరుపుతున్నారు.

★ వ్యవసాయ రుణాలు, ఇతర స్వల్పకాలిక రుణాల గడువు పునర్నిర్ణయించారు. కొత్తగా పంట రుణాలు మంజూరు చేస్తున్నారు.

★ కరువు బాధిత జిల్లాలకు జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం క్రింద 42,000 టన్నుల ఆహారధాన్యాలు కేటాయించారు.

పరిస్థితిని గురించి రాష్ట్రప్రభుత్వానికి క్షుణ్ణంగా తెలుసు. కరువు బాధిత ప్రాంతాల్లో ప్రజలకు సహాయం అందజేస్తూ కరువు తీవ్రతను తట్టుకోవడానికి, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

సమాచార, పౌర సంబంధ శాఖ డైరెక్టరుచే ప్రకటితము.

DIPR NO. 10255/Advt/C1-3/81



వంటలు

పాల పూరీలు

మైదాపిండి – రెండు కప్పులు, గోధుమ పిండి – రెండు కప్పులు, పంచదార – ఒకటిన్నర కప్పులు, పాలు – రెండు కప్పులు, ఏలకులు – ఆరు, నూనె – తగినంత.

ముందుగా గోధుమపిండి, మైదాపిండిని శుభ్రంగా జల్లించి, ఒక పాత్రలో పోయాలి. కొద్ది కొద్దిగా నీరు చల్లి, పిండిని కాస్త గట్టిగా, ముద్దగా కలుపుకోవాలి. తరువాత పిండిని చిన్న చిన్న వుండలుగా చేసుకుని, పూరీలవలె వత్తి వుంచుకోవాలి.

పాలను ఒక గిన్నెలో పోసి, స్టౌ మీద పెట్టి వేడి చేయాలి పాలు పొంగుతున్నప్పుడు పంచదార వేయాలి. పంచదార కరిగిన తర్వాత క్రిందికి దించి, ఏలకులపొడి వేయాలి.

స్టౌ మీద బాణలి వుంచి నూనె పోయాలి. నూనె కాగిన తర్వాత వత్తివుంచిన పూరీలను ఒక్కొక్కటిగా వేసి దోరగా వేయించాలి. తర్వాత పూరీలను పాలగిన్నెలోవేసి ముంచాలి. సుమారు 10 నిమిషాలపాటు ఉంచి, తీసి వెడల్పాటి పాత్రలో వరసగా పేర్చాలి.

— కె. జి. హేమలత

బంగాళదుంప వడ

కావలసినవి :— బంగాళదుంపలు – పావు కేజి, సగ్గుబియ్యం – 100 గ్రా., ఇంగువ – ¼ స్పూను, జీలకర్ర – 1 స్పూను, ఉప్పు, కారం, పచ్చిమిర్చి, అల్లం – తగినంత, నూనె – ¼ కేజి.

విధానం :— బంగాళదుంపలు శుభ్రంగా కడిగి, ఉడకబెట్టి, పైపొర తీసి వుంచుకోవాలి. సగ్గుబియ్యం కొంతసేపు నీళ్ళలో నాననిచ్చి, నీళ్ళు ఒడబెట్టి, పిమ్మట బంగాళదుంపలతో పాటు రుబ్బుకోవాలి. పైన చెప్పిన మసాలా ఈ ముద్దలో కలపాలి. కళాయిలో నూనె కాగిన తర్వాత, ఈముద్దను చిన్న చిన్న వడలుగా చేసి వేయించుకోవాలి.

- ప్రభా మల్లిబాబు

అరటిపళ్ళ వడలు

మినప్పప్పు 1 పావు, అరటిపళ్ళు పెద్దవి 4 లేక చిన్నవి 6, పంచదార అర్ధ పావు, యాలకులు 6, డాల్డా అరకిలో. జీడిపప్పులు.

ఎప్పుడూ ఒకేరకం వంటలు కాకుండా ఈ రకం తీపి వంట కూడా చేసుకుంటే రుచిలో మార్పు, తేలికగానుకూడా ఉంటుంది. యిది బెంగాలీ వాళ పిండివంట.

మొదట మినప్పప్పు నానబెట్టి, బాగా కడిగి, మెత్తగా గారెలపిండిలా రుబ్బుకోవాలి. తరువాత – ఉన్నవాళ్ళు గ్రైండర్‌లోను లేనివాళ్ళు రుబ్బురోట్లోను అరటిపళ్ళను ముద్దగా మెత్తగా చేసుకోవాలి. చేసుకున్నాక మినప్పిండిలో అరటిపళ్ళ గుజ్జునూ, యాలకుపొడినీ, జీడిపప్పు పలుకులను, పంచదార వేసి బాగా కలపాలి. కరకర లాడేట్టు రావాలంటే యిష్టమున్నవాళ్ళు కొద్దిగా బియ్యప్పిండిని కూడా అందులో కలుపుకోవచ్చు. తరువాత డాల్డా బాగా మరిగించి అందులో ఈ పిండిని పల్చగా వడలులా వత్తుకుని ఎర్రగా కాల్చుకోవాలి.

— జి. రామలక్ష్మి

కానీ ఉత్తరం అతనికి అందలేదు కదా? వేరే ఆఫీసు ద్వారా ఇన్‌ఫర్మేషన్ తెల్సిందా? లేక ఆమె రోజా కాదా? ఏ కారణాల చేత అయినా ప్రయాణం విరమించుకుందా?''

ఒక్కుమ్మడిగా ఆలోచనలు రమేష్‌మనసు పైనాడిచేశాయి. పరిపరివిధాల పోతున్న ఆలోచనతో అశాంతిగా ప్లాట్‌ఫాం అంతా కలియ తిరిగాడు. వెయిటింగ్ రూమ్స్‌లో ఒంటరిగా వున్న అమ్మాయి కోసం చూశాడు. ఫలితం లేకపోయ్యేసరికి అర్ధగంట తరువాత అన్యమనస్కంగా, ఆటో మాట్లాడుకుని ఇంటిముఖం పట్టాడు. ''అతడు'' ఆ అమ్మాయి భుజం చుట్టి దగ్గరకు తీసుకున్న దృశ్యమే కళ్ళ ముందు మెదులుతోంది.

''బంగారం లాంటి నిద్ర + రాను పోను ఆటో చార్జీలు దండుగ'' అని విసుక్కున్నాడు ఇంటి ముందు ఆటో దిగుతూ.

జేబులోంచి ''కీ'' చెయిన్ తీసిన రమేష్ షాక్ కొట్టినట్టు ఆగిపొయ్యాడు.

ప్రేమ లేఖ

తలుపుకి వేసిన తాళం లేదు. పూరికే గొళ్ళెం పెట్టివుంది!

''అరే! ఇదేమిటి? తాళం వెయ్యటం మర్చిపోయ్యానా?'' విస్తుబోతూ బోల్టు తీసి తలుపు నెట్టాడు. చెయ్యి తడిమి లైట్ వేశాడు.

అంతే! అతని గుండె ఆగినంత పని అయ్యింది!

నిరాడంబర సుందరిలా గదంతా ఖాళీగా వుంది. అల్మారాలోని టేబిల్ వాచ్, ట్రాన్సిస్టర్, టేపు రికార్డర్, స్టాండ్‌మీద ఖరీదయిన బట్టలు... టేబిల్ కింద పెద్ద సూట్‌కేస్, దాని ప్రక్కనే పెట్టిన స్టీల్ క్యారేజి ... ఏమి లేవు!

నోట మాట రాక దిగ్భ్రాంతిగా నిలబడి పోయిన రమేష్ కాళ్ళదగ్గర మళ్ళా ఏదో ఉత్తరం తగిలినట్లు గమనించి చప్పున ఒంగి చేతిలోకి తీసుకున్నాడు!

''మై డియర్ బ్రదర్!

డోంట్ వర్రీ! అర్ధరాత్రి ఆడపిల్ల అంత తేరగా వస్తుందనుకుంటే ... ఇదిగో ఇలాగే ప్రమాదంలో పడతావు. పోయిన సామాను గురించి అంతగా దిగులు పడి మనసు పాడుచేసుకోకు. పోయింది పాల్లు నాది కాదు అనుకో! నువ్వు ఉద్యోగస్థుడివి. మళ్ళీ సమకూర్చుకోగల స్థోమత్తు వున్నవాడివి. కాని ... మేం నిరుద్యోగులం బ్రదర్! ప్రస్తుతం మా సంపాదన ఇదే! నీ తోటి గ్రాడ్యుయేట్ తమ్ముళ్ళకి కాస్త సహాయం చేశాననుకో! మరోమాట ... ఇక్కడంతా రాజాలే గాని రోజా లెవరూ లేరు! సహృదయంతో అర్థం చేసుకో బ్రదర్.

గుడ్ బై ...''

జరిగిన మోసాన్ని గ్రహించిన రమేష్ స్థాణువులా నిల్చుండిపోయాడు.

అతనికి కాళ్ళకింద భూమి కదులుతున్నట్లు అనిపించింది! ★

ప్రశ్నావళి

ఆర్ ఎస్, ఆర్. ఆర్ గుడివాడ

ఇప్పుడీ లోకంలో మంచితో దేనినైనా సాధించ కలమా? చెడుతోనా?

సాధించడానికి మార్గాలు చాలాఉంటాయి. కాని సాధించడానికి ముఖ్యం మనో నిబ్బరం, పట్టుదల.

ఎఫ్ పి ఆర్. అమలాపురం

ప్రతి పెళ్ళి చట్టబద్ధంగా జరగాలని ఎందుకు మీ మహిళలు విలదీయరు?

ఆ రోజు వస్తుంది—మా దొంగ పెళ్ళిళ్ళు ఎక్కువ అవుతుంటే! నాకు మటుకు నేను ప్రథమ భార్యల సంఘం ఏర్పాటు చేస్తే ఎలాఉంటుందని గట్టిగా ఆలోచిస్తున్నా !!

జి ఆర్ ఎస్. విజయపురి సౌత్

ఈ మధ్య ఒక కాంపిటీషన్‌లో శ్రీ ఆరుద్ర పూర్తి పేరు అడిగారు. పుట్టిన నక్షత్రంకనుక కలం పేరది పెట్టుకున్నారనుకుంటా! తెల్పకలరా?

అది వారి నక్షత్రం కాదు, ఉట్టినే పెట్టుకున్నదే. అసలు పేరు అబ్బో చాలా పెద్దది !

వి జేం ద; ఆదోని

సాధారణంగా ఆడవాళ్లే కథలు, నవలలు రాయడానికి, ఆడ పేర్లతో రచనలు రాయడానికి కారణం ఏమై ఉంటుంది?

సినిమాలో జైమాలిని ఎందుకుంటుంది ?! అలాగే రచనలో ఆడపేరు ...

జి. ఎల్. ఎమ్మిగనూరు

మనిషి జీవించడం నూరేళ్ళు. అయితే ఇరవై తరువాత కదా వివాహం చేసుకుంటాడు ? మరి పెళ్ళి నూరేళ్ళ పంట అంటారెందుకు?

అది సాగినన్నాళ్ళూ అలా అనిపిస్తుంది! ఏడాదైనా ఎనభయి ఏళ్ళయినా !!

విక్టర్; సిద్దవటం

మూరు చేతులు తెంపలేని తాడుని వో చిన్నకత్తి ంచ కలదు. ఇది నా జవాబు.

బాగుంది, బాగుంది. కాని కాలే కడుపు కళ్ళ నిప్పు నిండిన బలహీనుని చేతుల రాపిడిలోనే పుట్టిందా చిన్న కత్తి. అది తెల్సుకోవడం చాలా అవసరం.

వెయ్యి బూతు పుస్తకాలు చూపలేనిప్రభావాన్ని ఒక్క బూతు సినిమా చూప కల్గుతోంది. ఏమం టారు ?

ఇది నగ్న సత్యం, విక్టర్!

బి పి. ఎస్. ఆదోని

21.11.80 సంచికలో ప్రభాకర్ జనగామ గారికి [మీరిచ్చిన కవిత] సమాధానం బాగుంది.

ధ్యాంక్యూ. అప్పుడప్పుడ నేను కవిత్వం రాసే స్తాను—అనుకుంటాను. కాని సిగ్గేస్తుంది మీవారి పరువు తీస్తానేమోనని!

ఆర్ జి పి. ఆర్. పెదతిప్పసముద్రం

కొందరు జీవితాలు శాపమా అన్నట్టు ఎప్పుడూ కష్టాలతో వ్యథలతో ఆవేదనతో సాగిపోతూంటాయి.

అందరి జీవితాల్లోనూ ఉంటాయి కష్టాలు సుఖాలు. కాని కొందరు కష్టాలని భూతద్దాలోంచి సుఖాలని గుడ్డి కంటితోటీ చూస్తారు. అదే వచ్చిన చిక్కు. నాలా చిరు నవ్వుతో అన్ని భరించే వాళ్ళని—వీళ్ళకేం సుఖంగా చీకూ చింతా లేకుండా ఎలా బలిసిందో అంటారు ?

పి. ఎస్. అనంతపురం

మీ కలంనుంచి వెలువడిన విజయలో సీరియల్ కడుపు తీపి చలన చిత్రంగా రూపొందించితే చూడాలని ఉంది.

కోరికలే గుర్రాలైతే ముష్టివాడు కూడా దవుడు తీయిస్తాడన్నట్టుంది సోదరీ నీ కోరిక. కడుపు తీపి చాలా ఖర్చుతో కూడిన దవుతుంది.

ఆర్. ఎస్. ఆర్. రామవరప్పాడు

వంచనకు అలవడిన ఈ లోకం మంచివాడిని పిచ్చిగా నిందలు వేస్తుంది. మంచివానికి స్థానం లేదంటారా ?

ఎందుకు లేదు? వంచనకు తల ఒగ్గకపోవడమే కాదు— నిందకు భయపడకుండాకూడా ఉండడం అలవాటు చేసుకోవాలి.

వై. హెచ్. ఎస్. ఆర్. డోర్నకల్

అన్ని పత్రికలో కొత్త శీర్షికలు పెట్టాంటారు కాని ప్రశ్నావళి మార్పు చెందకుండా ఉండడానికి కారణం.

ఆ ఏముంది తమ్ముడూ నా అంతు చూడాలన్న సంపాదకుని కోర్కె! లేకపోతే ఇంత మంది తీసి పారేయండోయ్ అని గొడవ చేసేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టుటూరుకొంటారా!చీపో నువ్వింక రాయకు అని నాకూ, మానేశాంలేండి అని మీకూ తెలియ చెయ్యరా?

వై. సి. వి. పెండేకల్

మడి తడి అంటూ ఉంటారే ఎక్కడి వుం వచ్చింది మడి ? దీన్లో ఏమైనా సైన్సు ఉంద

ఇది బామ్మగారి పేజీ ప్రశ్న! తడిలో శుభ్ర లేదుగాని అలా చెప్పి చంపకపోతే–ఆరేసిన బట్టకూ కట్టుకుని వంట ప్రారంభించరని పెద్దల భయ పూరు తిరిగొచ్చి లోపలికి వచ్చే ముందు కాళ్ళ కడుక్కోమన్నా, తినే ముందు చేతులు కడుక్ మన్నాకూడా వినుకోంటారు కొందరు. కా వాళ్ళెన్నికోట్ల సూక్ష్మ జీవులని మోసుకు వస్తార ఒక్క శాస్త్రజ్ఞుని మైక్రోస్కోపు చెప్పకలద చాదస్తం తీసేస్తే ఆచారంలో, మడిలో శు శుభ్రాలే ఉంటాయి. అవేం మారని అలవాట్లు కావే

వి. ఎస్. ఎస్. ఆదోని

నీతి, అవినీతి అన్న పదాలకు అర్థం ఏమిటి

ఎదుటివాడి నీతి మనపట్ల అవినీతి. మన అవినీ అందరికీ నీతి అని ప్రతివాడూ అనుకుంటాడు

జి. వి. ఎస్ ఖమ్మం

మీ ప్రశ్నావళిలో ఒక్కొక్కటి ఒక జోక్. అది మీద పడిన వారికి ఒక షాక్.

అందుకే ఆంధ్రవారపత్రిక ఏ కుర్ర కుర్చీలోనో కూర్చుని చదవండయ్యా బాబు అంటున్నాను. జోక్‌కి నవ్వినా షాక్ తగిలినా ప్రమాదం ఉండదు.

జి. ఎమ్. ఎస్. వెనుమండ

స్త్రీకి అలకే అందం అంటారు. పురుషుడు అలిగితే ఏమంటారు ?

ఏమంటారు సత్యవతీ, 'మరీ ఆడంగిలాఏమిటా అలకా?' అంటారు!

జి. ఎల్. పి. మంగాపురం

ప్రేమకు నిర్వచనం తెలపండి?

ప్రేమ అనిర్వచనీయమని కదా వినికిడి సోదరా!

—కె. రామలక్ష్మి



నల్లగొండ జిల్లా కోదాడలో ఫిబ్రవరి 22 న జరిగిన 'నాగార్జున కళాభారతి' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శ్రీ గుమ్మడి. చిత్రంలో వరుసగా ఎడమనుండి కుడికి శ్రీ వేరెళ్ళ వేణుమాధవ్, శ్రీ గుమ్మడి, శ్రీ టి. సుబ్బరామిరెడ్డి, శ్రీమతి శారద, శ్రీ వంశీ రామరాజు, శ్రీ యస్. జె. నరసింహారావు, శ్రీ యస్. యల్. యన్. చారి.

అవీ-ఇవీ-అన్నీ

ముక్త సస్య

గేయ కావ్య సంపుటి. రచన : డా. ధారా రామనాథ శాస్త్రి. 86 పేజీలు. వెల రు. 10 లు. ప్రచురణ : మధుమతి పబ్లికేషన్స్, లాయరు పేట, ఒంగోలు — 523002.

బాలగీతాలు

బడి పిల్లల నటన, నాట్య పాటలు. రచన శ్రీ కె. విశ్వం. 16 పేజీలు, వెల : 80 పైసలు. ప్రతులకు రేఖా పబ్లికేషన్స్, 10, మున్సిపల్ కాలనీ, కాట్పాడిరోడ్డు, గుడియాత్తం (ఎన్. ఎ.) —632602.

రామమోహనోక్తి

పద్యకావ్యం. రచన: శ్రీ చెరుకూరి కిశోర్ రామమోహనరావు. 40 పేజీలు. వెల : మూడు రూపాయలు. ప్రతులకు : శ్రీనివాస ప్రచురణలు, పత్రంపాడు, ఏలూరు— 534006.

మళ్లీ సూర్యోదయం

వచనకవితా సంపుటి. రచన: శ్రీ ఏ.సూర్యప్రకాశ్ 50 పేజీలు, వెల : రు. 3.00 లు ప్రతులకు : రచన పబ్లిషర్స్, ఆర్మూర్ పంత్ రోడ్, —503224.

నది కదిలొస్తే...

పద్య కావ్యం. రచన: శ్రీ అన్నపురెడ్డి విజయ భాస్కరరెడ్డి, 84 పేజీలు. వెల రు. 6.00 లు ప్రతులకు : నవోదయ పబ్లిషర్స్, విజయవాడ —2. లేదా రచయిత పేర అనుపాలెం (పోస్టు) వయా పిడుగు రాళ్ళ, గుంటూరు జిల్లా.

మంజీర స్వనాలు

కవితా సంకలనం. సంపాదకవర్గం. శ్రీయుతులు చంద్రదామోదర నాయుడు, విద్వాన్ వెంకటకృష్ణప్ప, కొనిదల మంగయ్య నాయుడు, బండారు పురుషోత్తం. ప్రతులకు: ఉదయ భారతి.నవకవితాసమితి. 83, సరోజినీదేవి రోడ్డు, తిరుపతి.

శ్రీ శివలీలాతరంగిణి

తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థిక సహాయముతో ప్రచురింపబడిన ఈ గ్రంథ రచయిత శ్రీ వెన్నెలగంటి లక్ష్మీనరసింహారావు. 160 పేజీలు. వెల—శ్రద్ధాభక్తులు. ప్రచురణ: శ్రీ శివ గ్రంథమాల, శారదా నగర్, హైదరాబాద్—500267.

గీతాయుధం

గేయ సంపుటి. రచన : శ్రీ కె. అంజయ్య. 64 పేజీలు. వెల. రు. 4.00 లు. ప్రతులకు : చైతన్య సాహితి, 5—2—85, పారిపల్లివీధి, సిద్ధిపేట— 502103.



మద్రాసు త్యాగరాయనగర్ కృష్ణగాన సభలో కుమారి జయలక్ష్మి నాట్య ప్రదర్శన జరిగింది. కృష్ణ శబ్దం, తరంగం, దశావతారం మొదలయినవి ప్రేక్షకుల ప్రశంసకు పాత్రమైనాయి. సినీతార శారద ఆమెను ఆశీర్వదించారు.

కవి శాస్త్రి కవితా వైభవం

సాంస్కృతీ సమాఖ్య అమలాపురంవారు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రథమవర్ధంతిసందర్భంగా వెలువరించిన సంస్మరణ సంచిక. 46 పేజీలు. వెల మూడు రూపాయలు. ప్రతులకు ఎక్సురే పబ్లికేషన్స్, కొల్హారి హవుస్, అమలాపురం—533202.

శ్రీ తరిగొండ వేంకమాంబ జీవిత చరిత్రము

తిరుమల తిరుపతి దేవస్థానము వారి ద్రవ్య సహాయంతో ప్రచురించబడిన ఈ గ్రంథానికి రచయిత డా. పి. టి. జగన్నాథరావు. 138 పేజీలు, వెల 5 రూపాయలు. ప్రతులకు రచయిత నేగ 390, జగన్నాథపురము, తిరుపతి.

స్వేచ్ఛాభారతి

సంగీత రూపకం. రచన : శ్రీ ఆచార్య తిరుమల 36 పేజీలు. వెల 5 రూపాయలు. ప్రతులకు : 1. దేశీ బుక్ హవుస్, నారాయణగూడా, హైదరాబాద్—29, 2. మాధురి పబ్లికేషన్స్, 1-1-385/21, నాగార్జున, గాంధినగర్, హైదరాబాదు—500380.

నిప్పురవ్వలు

కవితాసంపుటి. రచన : శ్రీ నల్లా నరసింహమూర్తి. 32 పేజీలు. వెల : రు. 2—50. ప్రతులకు రచయిత పేర, జర్నలిస్ట్, సన్ ఆఫ్ శ్రీ అమ్మిరాజు, ఎస్. కె. బి. ఆర్ కాలేజి ఎదురుగా, అమలాపురం — 533 203

అల్లం వీరయ్య పాటలు

ప్రజల కవిత్వం ప్రజల కర్తమవాలనే దోరణి ఈ నాడు తీవ్రంగా ఉంది. ఆ దోరణిలో సాగిన పాటల సంకలనం ఈ కావ్యం. వెల: రు. 1.50లు. ప్రతులకు—సృజన, వరంగల్ (లేక) పీస్ బుక్ సెంటర్—హైదరాబాదు.

ఢిల్లీలో సంక్రాంతి వేడుకలు

కేంద్ర ఆంతరంగిక శాఖా మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య గారి నివాస గృహంలో ఆంధ్రులు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఢిల్లీలోని ఆంధ్ర ప్రముఖులందరూ పాల్గొన్నారు.

విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని మెమెంటోలు బహూకరించారు. "స్వర తరంగిణి" డైరెక్టరు శ్రీ పి.ఎస్. గోపాల్ కేంద్ర మంత్రిని మెమెంటోతో సత్కరించారు.

శ్రీమతి కనకమ్మా వెంకటసుబ్బయ్య గారిచ్చిన అల్పాహార విందు అనంతరం సాయంత్రం 6 గం. ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమంలో లలిత సంగీత కచేరి, భామాకలాపం జరిగాయి.

లలితసంగీత కచేరిలో ఢిల్లీ శ్రీ వేంకటేశ్వర కళాశాల చీఫ్ లైబ్రేరియన్ శ్రీ పి. ఎస్. ప్రభాకరరావు దర్శకత్వం చేయగా, పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ గారి సతీమణి శ్రీమతి వేదవతి ప్రభాకరరావు, దూరదర్శన్ కేంద్రాల ఇంజనీరు శ్రీ జి. వి. సోమయాజులుగారి సతీమణి శ్రీమతి జి. వైదేహి, శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థి బృందం కుమారి రమ, గాయత్రి, కృష్ణకుమారి, మాస్టర్ ప్రసన్న, శ్రీనివాస్, రామకృష్ణలు పాల్గొన్నారు. ఆకాశవాణి కళాకారులు శ్రీ కంభంపాటి లక్ష్మీనారాయణ వయొలిన్, శ్రీ నానక్‌చంద్ తబ్లా, శ్రీ శంకరన్ వేణువు, శ్రీ సుబ్రహ్మణ్యం మృదంగం వాయించారు. కుమారి జి. జయశ్రీ ప్రదర్శించిన భామాకలాపానికి శ్రీమతి జి. వైదేహి గాత్రం అందించారు.


ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

"నా అభిప్రాయం"

అందాల నా అభిమాన నటుడు శోభన్‌బాబు ముఖచిత్రంలో ఉన్న పత్రికలో 'వెతుక్కోవాలి' అన్న కథ చదివి బాగా ఆలోచించేను. మనదేశంలోని నిరుద్యోగ సమస్యకు ప్రతిబింబంగా—మలచిన ఆ కథలో సునంద, చక్రీ, మణిపాత్రలు. మనదేశంలోని పై సమస్యకు ముంచేతి కంకణానికి అద్దం ఎందుకు అన్న సూక్తిలాగా ఉంది. రచయిత్రి శాంతికి నా ధన్యవాదాలు. 'రాగలహరి' సీరియల్ పక్కా తెలుగు నవలలాగానే సాగిపోతూంది. ముగింపు కూడా చెప్పేయొచ్చు! అపర దేవదాసులా మారిన [బాటిల్ కుక్కలేదు కాబోలు] చరణ్‌ని, కృతిని, శృతిని కంటికి రెప్పలా ప్రేమిస్తున్న [?] గీతిక పెళ్లాడటం నా అభిప్రాయం. మరికరక్టేనా?

డి. వి. రమణ్‌కుమార్ [మధిర]



తెలుగు సాంస్కృతిక సమితి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు వారి సభలో మాట్లాడుతున్న శ్రీ ఎల్. వి. ప్రసాద్ వేదికపై నటరాజ శ్రీ పాతూరి రామకృష్ణమూర్తి, డాక్టరు లేళ్లపల్లి వెంకటలక్ష్మీనారాయణశర్మ (సమితి అధ్యక్షులు), "శంకరాభరణం" శ్రీ కాశీనాథుని విశ్వనాథ్, కుమారి రోజారమణి గార్లను చూడవచ్చును.

ఉత్తరాలు

స్పందన

గత మూడు సంవత్సరాల నుండి మే
పవిత్ర వారపత్రికకు రెగ్యులర్ పాఠక
మూడు సంవత్సరాల కాలంలో ఈ ప నికల
పడిన సీరియల్స్‌లో [నే చదివినవి] స్ప
ఎంతో బాగా వచ్చిందనుటలో అతిశయోక్తి లేదు
ముఖ్యంగా రచయిత మధ్యతరగతి కుటు
ఇతివృత్తాన్ని ఎన్నుకున్నందుకు ఎంతయినా
అభినందనీయుడు. నేటి సమాజంలో మధ్యతరగ
కుటుంబీకులు ఎదుర్కొంటున్న సమస్యలు, కుల
మతాలపైన సమాజ దృక్పథం ఇవన్నీ వారిని అభ్యు
దయ బాటను చేరకుండా అటంకాలు అ
తున్నాయి. ముఖ్యంగా కథలో మనకు మధ్య
తరగతి కుటుంబీకుల జీవన విధానం అన్ని కోణా
నుంచి స్పష్టంగా కనపడుతుంది. రచయిత ఎక్క
అసభ్యంగా, అశ్లీలంగా, అసహజంగా
నడిపించకుండా ఎంతో సహజంగా మలిచారు.

యం. సత్యనారాయణరెడ్డి [ఎస్. కొంతాలప

* * *

మీరు సీరియల్‌గా ప్రచురించిన స్పందన
బాగున్నది. ముగింపు చాల చక్కగా ఉంది. ముం
రమణారావుగారి కథలు, నవలలు అన్నింటిలో
ఈ స్పందన చాల గొప్పగా ఉంది. ఆయన వ్రాసి
ప్రతి మాట, వాక్యములో తల్లిదండ్రులు పిల్ల
గురించి ఎంత బాధపడుతూ వాళ్ళను పెం
పెద్దవాళ్ళను చేస్తారో చాల చక్కగా వ్రాశారు

అరుంధతీ రాజశేఖర్‌శాస్త్రి [రూర్కెలా

* *

స్పందన ఎంతో ఇంటరెస్టింగ్‌తో
సంతృప్తికరంగా ముగిసింది. ఎంతో ఆసక్తికర
సీరియల్‌ను రాసిన మంథా వెంకటరమణారావుగ
ప్రచురించిన మీకూ మా ధన్యవాదాలు!

విజేంద్రనాథ్‌ప్రసాద్, సు రే

* *

మా [మీ] పత్రికలో ప్రచురించిన సీరియ
నవల స్పందన ముగింపు చాల ఆహ్లాదకరం
సమంజసముగా ఉంది. రెండు స్పందించే హృ
యాలకు ప్రేమబంధమే సరంగస ముగింపు
రామం మరణం చాల హృదయ విదారకంగా ఉ
ఒక్కొక్కసారి సహృదయులే ఈ జీవిత చక్ర
నుండి ముందుగా తెరమరుగవుతారు.

డా. కె. ఎస్. శివాజి [ఖమ్మం

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika P... Mallikarjuna Rao S... Gandhinagar, Vijayawa...
Editor : S. Radhakrishna.